www.jagritiweekly.com

సంపుటి : 75 సంచిక : 32 పుటలు : 52

# జాగృతి

కలి 5125 - శ్రీ శోభకృత్ జ్యేష్ఠ శుద్ధ నవమి

29 మే - 04 జూన్ 2023

వెల : ₹15/-

# గాయాలు చెప్పిన సాక్ష్యాలు






ఇలాంటి వంచితులను కూడా
అవహేళన చేసే దుస్థితికి
చేరుకుంది దేశ మేధావి వర్గం

జాగృతి చందాను చెల్లించడానికి పక్కనున్న క్యు.ఆర్.కోడ్‌ను మీ మొబైల్‌తో స్కాన్ చేయండి. లేదా http://payit.cc/S18970 అని బ్రౌజర్‌లో టైప్ చేయండి.

75 ఏళ్లుగా వెలువడుతున్న జాతీయ తెలుగు వారపత్రిక


వైష్ణోదేవి


# అటు వైష్ణోదేవి, ఇటు వెంకన్న

భారతీయ సంస్కృతికి మకుటాయమానమైనది కశ్మీరం. అలాంటి కశ్మీరంలో ఇప్పుడు శ్రీవేంకటేశ్వరస్వామి కొలువు తీరుతున్నాడు. భారతదేశమంతటా బాలాజీ అని పిలుచుకుని ఏడుకొండలవాడి ఆలయం జమ్ములో సర్వాంగ సుందరంగా సిద్ధమవుతున్నది. శివాలిక్ అడవులలోని మాజీన్ దగ్గర తిరుమల తిరుపతి దేవస్థానాలు నిర్మిస్తున్న ఆ భవ్య ఆలయ నిర్మాణం పనులు తుది దశకు చేరుకున్నాయి. పైగా వైష్ణోదేవి కొలువైన కట్రా మార్గంలోనే 62 ఎకరాల విస్తీర్ణంలో బాలాజీ ఆలయం కడుతున్నారు. జూన్ 8వ తేదీనే ఈ ఆలయం భక్తుల సందర్శనకు ముస్తాబవుతున్నది కూడా. రూ. 30 కోట్ల వ్యయంతో, అనేక సదుపాయాలతో దీనిని నిర్మిస్తున్నారు. ఇక్కడే ఒక వేద పాఠశాలను కూడా నిర్మిస్తారు. కట్రా వెళ్లే యాత్రికుల కోసం కూడా ప్రత్యేక ఏర్పాటు చేయబోతున్నారు. ఇప్పుడు బాలాజీ ఆలయం జమ్ముకశ్మీర్‌లో ఉన్న ప్రముఖ దేవాలయాలలో ఒకటి కాబోతున్నది. దీనితో ఆధ్యాత్మిక కేంద్రంగా, పర్యాటక కేంద్రంగా ఈ ప్రాంతానికి ఉన్న ప్రాధాన్యం ఇంకా పెరుగుతుందని ఆశిస్తున్నారు. ఈ ఆలయం పనులన్నీ తెలుగు ప్రాంతాల కార్మికులు, శిల్పులే చేస్తున్నారు. 2021లోనే జమ్ముకశ్మీర్ ప్రభుత్వం ఈ భూమి కేటాయించింది.





ఆసక్తి కలిగించే విశ్లేషణలు.. జాగృతపరిచే కథనాలు..
చైతన్యం నింపే వాస్తవాలు.. స్ఫూర్తిని నింపే రచనలతో
ఇపుడు జాగృతి వారపత్రిక మరింత కొత్తగా మీ ముందుకు వస్తున్నది.




రండి..
జాతీయభావాల వేదిక
జాగృతి చందాదారులుగా
చేరుదాం.. చేర్పిద్దాం!

ఒక సంవత్సర చందా
రూ.850/-

విడి ప్రతి
రూ.20/-

ఐదు సంవత్సరాల చందా
రూ.4000/-

జాగృతి చందాను ఆన్‌లైన్‌లో మీ మొబైల్ నుంచి చెల్లించడానికి
ఇక్కడ ఉన్న క్యు.ఆర్. కోడ్‌లను
గూగుల్ సెర్చ్‌బార్‌లో ఉండే గూగుల్ లెన్స్‌తో స్కాన్ చేయండి.
లేదా క్రిందనున్న లింక్‌లను ఉపయోగించండి.

ఒక సంవత్సర చందా రూ.850/-
http://payit.cc/S18970

Jagriti Bank A/c details :
Jagriti Prakashan Trust,
A/c No.920010061405325,
Axis Bank, Kothapet Branch, Hyderabad.
IFSC : UTIB0002157, PAN : AAATJ3829L

ఐదు సంవత్సరాల చందా రూ.4000/-
http://payit.cc/S18973

3-4-228/4/1, Kachiguda, Hyderabad-500027.
Ph : 040-27561453, 9959997013. email : jagritiweeklysub@gmail.com

Printed & Published by **Nagol Sreenivas Reddy** on behalf of **Jagriti Prakashan Trust** and printed at Kala Jyothi Process Ltd, CFC 1&2, Raviryala, Maheswaram, Rangareddy - 501 359. And published at Jagriti Bhavan, 3-4-228/4/1, Lingampalli, Kachiguda, Hyderabad - 500 027.

**Editor : Dr. Goparaju Narayana Rao.**

**సర్క్యులేషన్ వివరాలు, ఫిర్యాదులు, వ్యాపార ప్రకటనల వివరాల కోసం (ఉ॥11 నుండి సా॥ 6 గంటల మధ్య) సంప్రదించండి.**

జి. తుకారాం సర్క్యులేషన్ మేనేజర్ 040-27561453/9959997013

## జాగృతి చందా - సూచనలు

**5 సం॥ల చందా రూ.3000, సంవత్సర చందా రూ.650, విడి ప్రతి రూ.15**

- ✦ అడ్రసులో పేరు, ఇంటి నెం., గ్రామం, మండలం, జిల్లా, పిన్‌కోడ్, మొబైల్ నెం. సమగ్రంగా ఉండాలి. లేకుంటే కంప్యూటర్ ఆమోదించదు.
- ✦ తాత్కాలిక రసీదు చేరిన 15 రోజుల తర్వాత చందా నెం., ప్రారంభ తేది వివరాలు మీకు ఎస్.ఎం.ఎస్. చేస్తాం. ఆ వెంటనే సంచిక కూడా అందుతుంది. మీరు చందా నెం. నోట్ చేసుకోవాలి.
- ✦ పత్రిక అందకపోతే వెంటనే సంప్రదించగలరు. చిరునామా మారితే కార్యాలయానికి విధిగా తెలపండి.

**చందా కట్టించే వారికి సూచనలు :**

- ✦ చందాలు వసూలు చేసి పంపేవారు తమ పూర్తిపేరు, సెల్ నెం. రాయాలి.
- ✦ రశీదుపై చందాదారుని పూర్తి చిరునామా, పిన్‌కోడ్, సెల్ నెం., ఈమెయిల్ ఉండాలి. వివరాలు jagritiweeklysub@gmail.comకు మెయిల్ చేయాలి.
- ✦ ఆన్‌లైన్/చెక్ ద్వారా కూడా చెల్లించవచ్చు. డబ్బు పంపాక 040-27561453/ 9959997013 నంబర్లకు తెలియజేయాలి.
- ✦ మరిన్ని వివరాలకు చందాపుస్తకంలో మొదటి రసీదు వెనుక చూడగలరు.

**చందా పంపవలసిన చిరునామా :**

- ✦ 3-4-228/4/1, కాచిగూడ, హైదరాబాద్-500 027.

**జాగృతి బ్యాంకు ఖాతా వివరాలు :**

- ✦ **A/c Name & No. Jagriti Prakashan Trust, 92001006140 5325, Axis Bank, Kothapet Branch. IFSC : UTIB0002157, PAN : AAATJ3829L**
- ✦ చెక్కు, డిడిపై **Jagriti Prakashan Trust** అని ఆంగ్లంలో రాయాలి.

**సంపాదక మండలితో సంప్రదింపుల కోసం (ఉ॥11 నుండి సా॥ 6 గంటల మధ్య)**

కె. దుర్గారెడ్డి సబ్ ఎడిటర్

అసోసియేట్ ఎడిటర్ 9959991304

డిజైనర్ : సిహెచ్. కుమార్

ప్రభుత్వ నిర్ణయాలనూ, విధానాలనూ విపక్షాలు విమర్శించవచ్చు. అది వాటి కర్తవ్యం. కానీ విమర్శలో విజ్ఞత లోపిస్తే, ప్రభుత్వ నిర్ణయాల మీద కాకుండా, ఎవరి మీదనో వ్యక్తిగత కక్షతో నిందలు మాత్రమే కురిపిస్తే అవి నేరుగా చెత్తబుట్టలోకే పోతాయి. మే 28వ తేదీన ప్రధాని నరేంద్ర మోదీ కొత్త పార్లమెంట్ భవనాన్ని ప్రారంభిస్తున్నారు. అంటే జాతికి అంకితం చేస్తున్నారు. ఈ కార్యక్రమం మీద విపక్షాలు, ప్రధానంగా కాంగ్రెస్ పార్టీ చేస్తున్న విమర్శలు చెత్తబుట్టలో చేరడానికి మాత్రమే అర్హమైనవి. ఏ విధంగా చూసినా కొత్త భవనం అవసరం కనిపిస్తూనే ఉంది. పాత పార్లమెంట్ భవనం తొమ్మిదిన్నర దశాబ్దాల నాటిది. పైగా బ్రిటిష్ కట్టడం. స్వాతంత్ర్యం సిద్ధించిన తరువాత భారత్ సాధించిన స్వయం సమృద్ధికి ప్రతీకగా కొత్త పార్లమెంట్ భవంతిని చూడాలని ప్రధాని చాలాకాలం క్రితమే చెప్పారు. అలాగే ఆ పాత భవనం నేటి అవసరాలను తీర్చలేకపోతున్నది కూడా. 1921లో ప్రారంభమైన దాని నిర్మాణం 1927కు పూర్తి కాగా, నాటి గవర్నర్ జనరల్ ఇర్విన్ ప్రారంభించాడు. ఇప్పుడు పాత భవనం ఒక వస్తు ప్రదర్శనశాలగా ఉండిపోతుంది.

కొత్త పార్లమెంట్ భవనాన్ని ప్రధాని మోదీ ప్రారంభించడం గురించి కాంగ్రెస్ పార్టీ, దాని నేత రాహుల్ గాంధీ విమర్శలు లంఘించుకున్నారు. వారికి రెండు అభ్యంతరాలు. మొదటిది పార్లమెంట్ భవంతిని ప్రారంభించవలసినది రాష్ట్రపతి తప్ప, ప్రధాని కాదు అంటున్నారు. రెండో విమర్శ వినాయక్ దామోదర్ సావర్కర్ జయంతి రోజున ప్రారంభోత్సవానికి ముహూర్తం నిర్ణయించడం. రాష్ట్రీయ జనతాదళ్, మజ్లిస్ పార్టీ కూడా ప్రధాని పార్లమెంట్ భవనాన్ని ప్రారంభించడం గురించి అభ్యంతరం వ్యక్తం చేస్తున్నాయి.

ఇవన్నీ నరేంద్ర మోదీ మీద వ్యక్తిగత ద్వేషంతో చేస్తున్న విమర్శల వలెనే ఉన్నాయని ఇప్పటికే చాలామంది విశ్లేషకులు అభిప్రాయానికి వచ్చారు. అయినా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము మీద విపక్షాలకి హఠాత్తుగా ఇంత గౌరవం

**శాలివాహన 1945 శ్రీ శోభకృత్ జ్యేష్ఠ శుద్ధ నవమి**

**లోపలి పేజీలలో...**



ముఖపత్ర కథనం

**గాయాలు చెప్పిన సాక్ష్యాలు**

6లో



లోలకం

**రజాకార్లను గుర్తుకు తెచ్చిన 'ది కేరళ స్టోరీ'**

12లో



ధారావాహిక నవల

**మహా సంకల్పం**

- చంద్రశేఖర ఆజాద్

20లో

# జాగృతి

## సంపాదకీయం

ఎలా వచ్చిందన్నది ప్రశ్న. ఆమె గిరిజన మహిళ అయినప్పటికీ పోటీ పెట్టి, దేశమంతా తిరిగి ఆమెకు వ్యతిరేకంగా ప్రచారం చేశారు. ముర్మ పదవీ స్వీకారం చేసిన తరువాత ఇంతవరకు రాష్ట్రపతి భవన్‌కు వెళ్లి మర్యాద పూర్వకంగా కలవని నాయకులే ప్రతిపక్షాలలో ఎక్కువ. ఇప్పుడు మాత్రం రాజ్యాంగంలో 79వ ఆర్టికల్ గుర్తుకు వచ్చింది. పార్లమెంట్‌కు రాష్ట్రపతి అధినేత అని ఆ ఆర్టికల్ చెబుతున్న సంగతి వాస్తవమే కావచ్చు. కానీ ప్రధాని ప్రజలు ఎన్నుకున్న వ్యక్తి. పూర్తి ప్రజాప్రాతినిధ్యంతో ఆవిర్భవించే లోక్‌సభకు నాయకుడు. వాస్తవంగా అధికార బాధ్యతను నిర్వర్తించే వ్యక్తి ప్రధాని మాత్రమే. ఇవన్నీ ఉండగా రాష్ట్రపతిని

# ఎందుకీ విమర్శలు?

తక్కువ చేస్తున్నారంటూ కాంగ్రెస్ పార్టీ విమర్శించడం అర్థరహితం. అసలు కొత్త పార్లమెంట్ భవనం ఆలోచనే మోదీ సరదాలలో ఒకటి మాత్రమేనని కూడా ఆ పార్టీ అత్యంత బాధ్యతారహితంగా విమర్శకు దిగింది. కానీ నిజం ఏమిటి? దేశ రాజధానిలో ఆ చరిత్రాత్మక ప్రాంతాన్ని సెంట్రల్ విస్టా అభివృద్ధి పథకం పేరుతో తీర్చిదిద్దాలనీ, అందులో భాగంగా చేపట్టే కట్టడాలన్నీ భారత్ సాధించిన ఘనతను ప్రతిబింబించేవిగా ఉండాలనీ ప్రధాని ఆశించారు. అందులో భాగమే పార్లమెంట్ కొత్త భవనం. అందుకు తగ్గట్టే నిర్మాణం పూర్తి చేసుకున్నది.

ప్రజాస్వామ్యానికి దేవాలయం వంటిది పార్లమెంట్ భవనం. భారతదేశం పురోగమన దిశగా వేసిన అడుగులను చూపుతూనే, సంస్కృతీ సంప్రదాయాల పునాది మీద నిర్మితమైనదే ఆ కొత్త భవనం. ఇక్కడే బీజేపీ, నరేంద్ర మోదీ ఘనత కనిపిస్తుంది. పాత భవనానికి పక్కనే నిర్మించిన ఈ భవనంలో దానికంటే సౌకర్యాలు ఎన్నో రెట్లు ఎక్కువ. ఎంతో విస్తృతమైనవి. వాస్తుశిల్పి బిమల్ పటేల్ నాయకత్వంలో టాటా ప్రాజెక్ట్ లిమిటెడ్ దీనిని రెండున్నర సంవత్సరాలలో పూర్తి చేసింది. సెంట్రల్ విస్టా ప్రాజెక్టును రూ. 20,000 కోట్లతో ప్రారంభించగా, అందులో రూ. 970 కోట్లు పార్లమెంట్ భవంతికి వెచ్చించారు. లోక్‌సభ ప్రాంగణంలో 888 మంది ఆసీనులు కావచ్చు. పార్లమెంట్ ఉభయ సభల సమావేశానికి కూడా ఇది సరిపోతుంది. రాజ్యసభలో 384 మంది కూర్చోవచ్చు. అంటే భవిష్యత్తు అవసరాలను కూడా దృష్టిలో పెట్టుకుని నిర్మించారు. ప్రత్యక్షంగా రెండువేల మంది, పరోక్షంగా తొమ్మిదివేల మంది కార్మికులు నిర్మాణంలో పాలు పంచుకున్నారు. భారతీయ కళా సాంస్కృతిక వైభవాన్ని ప్రతిబింబిస్తూ వివిధ రాష్ట్రాలకు చెందిన 200 మంది కళాకారులు కూడా సేవలు అందించారు.

ఇంతటి ఉత్కృష్టమైన, ప్రత్యేకతలు కలిగిన భవంతిని, అందునా పార్లమెంట్ భవంతిని ఏదో ఒక ప్రత్యేక సందర్భంలోనే ప్రారంభిస్తారు. ఇదేమీ అనూహ్యం కాదు. అది సావర్కర్ జయంతి కావడం ముదావహమే. పైగా అంతటి త్యాగమూర్తికి స్వతంత్ర భారతదేశంలో దక్కిన గౌరవం అంతంత మాత్రమే. ఆ లోటును ప్రధాని మోదీ తీరుస్తున్నారు. ఇది ఆయనకు సరైన నివాళి కూడా. స్వాతంత్ర్య సమరయోధులను ఏనాడూ సరిగ్గా గౌరవించని కుటుంబం నుంచి వచ్చిన రాహుల్ గాంధీకి ఈ నిర్ణయం నచ్చనిది అందుకే.

పాత పార్లమెంట్ భవంతి ఎన్నో ముఖ్య ఘట్టాలకు సాక్షిగా నిలిచింది. బాబూభాయ్ పటేల్, నెహ్రూ, పటేల్, అంబేడ్కర్, శ్యామాప్రసాద్ ముఖర్జీ, ఓపీ త్యాగీ, రామ్‌మనోహర్ లోహియా, లాల్ బహదూర్ శాస్త్రి, నందా, ఇందిర, మొరార్జీ, అటల్ బిహారీ వాజపేయి, ఎల్‌కే అద్వాణి, చంద్రశేఖర్, వైబీ చవాన్, హిరేన్ ముఖర్జీ, ఎంసీ చాగ్లా వంటి ఎందరో పార్లమెంటేరియన్లను చూసింది. కొత్త భవనం కూడా అలాంటి పెద్దలను తయారు చేయగలదని, అందుకు స్ఫూర్తి శిఖరంగా ఆవిర్భవిస్తుందని ఆశిద్దాం. ★

29 మే 2023, సోమవారం | అసతో మా సద్గమయ తమసో మా జ్యోతిర్గమయ మృత్యోర్మా అమృతంగమయ – బృహదారణ్యకోపనిషత్




40లో

కథ

**జ్వాలాతోరణం**

– వదలి రాధాకృష్ణ






'కరణం' శక్తి విశ్వవ్యాప్త ఖ్యాతి (మహిళ) – 10
జీవో 111 ఎత్తివేతతో లాభమా? నష్టమా? (తెలంగాణ) – 14
జగన్ అవినీతి పాలనపై బీజేపీ ఛార్జిషీట్ (వేదిక) – 16
పతనం అంచులలో (అంతర్జాతీయం) – 24
హైందవీ స్వరాజ్యం ఏమిటి? ఎందుకు? (ప్రత్యేక వ్యాసం) – 26
రూ. 2000 నోటు ఉపసంహరణ... (చర్చ) – 36
భారత క్రికెట్‌కు వారసులొచ్చారు! (క్రీడ) – 43
అన్నీ మంచి శకునములే! అనుకోడానికి లేదు!! (సినిమా) – 50

'ఔను! మేం లవ్ జిహాద్ బాధితులం! మతోన్మాదుల చేతులలో వంచితులం! మమ్మల్ని మతం మార్చారు! మా శరీరాలను వాడుకున్నారు! హింసోన్మాదులను చేశారు!' అని బాధిత యువతులు దేశం ముందుకు వచ్చి ఆక్రోశించిన దుర్ఘటన మే 17వ తేదీన ముంబైలో జరిగింది. వారంతా మతోన్మాదం కోరలకు చిక్కినవారు. మతోన్మాదంలోని కాముక బానిసత్వ వలలో పడిపోయినవారు భారతీయ అంధ మేధావులారా! బుజ్జగింపు బురదలో పొర్లుతున్న రాజకీయ నేతలారా! మేం చిత్రించిన 'ది కేరళ స్టోరీ' అబద్ధం కాదు, కల్పన కాదు, అందులో కనిపించేది ఒక మతం మీద ద్వేషం అసలే కాదు, వాస్తవం అని చెప్పడానికి ఆ చిత్ర నిర్మాత విపుల్ షా, దర్శకుడు సుదీప్తో సేన్ నిర్వహించిన అసాధారణమైన పంచాయతీ అది. 26 మంది బాధితులను కొచ్చిన్ నుంచి బాంద్రా (ముంబై) రంగశారద సభా మందిరానికి తీసుకువచ్చి ఇస్లాం మతోన్మాదం వారి మనసులకు చేసిన గాయాల గురించి వారితోనే వినిపించారు. ఇలాంటి వంచితులను కూడా అవహేళన చేసే దుస్థితికి చేరుకుంది దేశ మేధావి వర్గం. ఇక్కడ ఒక సంగతి గుర్తు చేసుకోవడం అనివార్యం. జూలై 15, 2004న మణిపూర్ రాజధాని ఇంఫాల్‌లో అస్సాం రైఫిల్స్ ప్రధాన కార్యాలయం ఎదుట ఆ రాష్ట్ర ప్రౌఢ మహిళలు 12 మంది పూర్తి నగ్నంగా ప్రదర్శన నిర్వహించారు. మనోరమా తంగజం అనే ఒక యువతిని భద్రతాదళాలు అరెస్టు పేరుతో తీసుకుపోయి లైంగిక అత్యాచారం చేసి చంపినందుకు నిరసనగానే ఆ మహిళలు ఇంత తీవ్ర నిరసన చర్యకు దిగారు. అలాగే భద్రతా బలగాలలో కొందరు పాల్పడుతున్న లైంగిక అత్యాచారాలకు నిరసన ప్రకటించడం కూడా ఆ ప్రదర్శన

# గాయాలు చె




న్యాయస్థానాలు చెప్పినా మన రాజకీయ నేతలకు తలకెక్కడం లేదు. ది కేరళ స్టోరీలో ముస్లిం వర్గాన్ని ద్వేషించినట్టు, దూషించినట్టు ఎక్కడో ఉందో చెప్పమని సాక్షాత్తు సుప్రీంకోర్టు ప్రశ్నించింది. అయినా కేరళ ముఖ్యమంత్రి పినరయ్ విజయన్, పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ హద్దులు లేని మూర్ఖత్వాన్ని ప్రదర్శించారు. ఆ చిత్రం విడుదలను అడ్డుకున్నారు. కోర్టు ఆదేశం తరువాత కూడా చిత్రం ప్రదర్శించకుండా థియేటర్ల యాజమాన్యాలను బెదిరించారని వార్తలు వచ్చాయి. అలాగే తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ కూడా ఈ చిత్రాన్ని నిలిపివేయించారు. ఈ దేశంలో భావ ప్రకటనా స్వేచ్ఛ ఎంత పాక్షికంగా ఉన్నదో తెలియ చేసే మరొక ఘటన ఇది. నిజమే, ఒక ఘటన ఒక కళారూపంలోకి వచ్చిన తరువాత కొంత కల్పన ఉంటుంది. దీనికే క్రియేటివ్ లిబర్టీ అని పేరు. దీనిని అతి దారుణంగా వక్రీకరించినవారు కూడా ఈ మేధావులే. ది కేరళ స్టోరీ చిత్రంలో కూడా కొంత కల్పన చేసినట్టు దర్శక నిర్మాతలే చెప్పుకున్నారు. అయితే ఈ చిత్రంలో కీలకాంశం లవ్ జిహాద్ అసలు లేనే లేదని చెప్పడం ఎంతవరకు సబబు! 2010 జూన్ మొదటివారంలో కమ్యూనిస్టు ముఖ్యమంత్రి వీఎస్ అచ్యుతానందన్ తమ రాష్ట్రంలో ముస్లిం, క్రైస్తవ మతోన్మాదం పెరిగిపోతోందని ప్రకటించి కేరళ, దేశ రాజకీయవేత్తలను, మేధావులను, ఉదార వాదులను బెంబేలెత్తించారు. పైగా దేశ రాజధానిలో విలేకరుల సమావేశంలో ఇలాంటి సత్యం ఆయన నోటి నుంచి వచ్చేసింది. మతోన్మాదులు మతాంతరీకరణల ద్వారా తమ జనాభాను పెంచుకోవాలని చూస్తున్నారని మరొక దారుణ సత్యం కూడా బయటపెట్టేశారు. ఈ లక్ష్య సాధన కోసం యువతకు

ఉద్దేశం. భద్రతాదళాల చర్య ఒక ఘోరమైతే, ఆ మహిళల నగ్నప్రదర్శన సభ్య సమాజం చెంప చెళ్లు మనిపించేదే. భారత ప్రభుత్వానికి ప్రాతినిధ్యం వహించే భద్రతాదళాలు చేసిన దుశ్చర్యలకు ఆ మహిళలు చేసిన ప్రదర్శన గురించి దేశంలో మేధావులు ఆనాడు పెద్ద ఎత్తున నిరసనలు చేపట్టారు. మీడియా ఆ వార్తతో నిండిపోయింది. ఏళ్ల తరబడి దాని ప్రస్తావన వస్తూనే ఉంది. మరి ఇప్పుడో! మభ్యపెట్టి మా శరీరాలను ఉపయోగించు కున్నారంటూ 26 మంది మహిళలు దేశం నడిబొడ్డున నిలబడి ఆక్రోశిస్తుంటే ఆ మేధావి బిరుదాంకితులు అవహేళన చేస్తున్నారేమిటి? టీవీ చానళ్లలో చులకన చేసి మాట్లాడు తున్నారేమి? కొందరు అసలు నోరే ఎత్తరేమి? ఎందుకంటే ఇది చేసింది ముస్లిం మతోన్మాదులు. ఆ 12 మంది మహిళల నగ్న ప్రదర్శన మీద అంత రచ్చ ఎందుకంటే అది భద్రతాదళాల మీద నిరసన కాబట్టి. పరోక్షంగా భారత ప్రభుత్వాన్ని బోనులో నిలబెట్టడం కాబట్టి. వీరంతా నిజంగా మేధావులైతే ఆ 12 మంది మహిళల నగ్న ప్రదర్శన పట్ల చూపిన జాలి,దయ, ఆగ్రహం, ఆక్రోశం, నిరసన ఈ 26 మంది యువతుల పట్ల కూడా చూపించి ఉండేవారు. కనీసం సానుభూతితో వారి కన్నీటి గాథ వినేవారు. మైనారిటీల తరఫున హక్కుల గురించి మాట్లాడడం వేరు. వారిని  సమర్ధించడం వేరు. వారు చేసిన ఘోర నేరాలను కప్పిపుచ్చడం వేరు. సరిగ్గా ఇక్కడే మన మేధోవర్గం కళ్లుండి కబోదుల్లా ప్రవర్తిస్తున్నారు. ఈ దేశ మేధావులు, ఉదారవాదులు ఈ స్థాయికి దిగజారిపోయారు. అయినా దేశ ప్రజలు స్పందించారు. ది కేరళ స్టోరీని ఆదరించి మేధావుల చెంప చెళ్లుమనిపించారు. పినరయ్ విజయన్, మమతా బెనర్జీ వంటి నేతలకు కర్రు కాల్చి వాత పెట్టారు.




డబ్బు, ఆయుధాలు కూడా ఇస్తున్నారని చెప్పారు. ఈ లక్ష్యం కోసమే  వారు (జనాభా పెంచుకోవాలని చూస్తున్నవారు) హిందూ బాలికలను పెళ్లి చేసుకొన వలసిందని కూడా చెబుతున్నారని అచ్యుతా నందన్ వెల్లడించారు (జూలై 27, 2010, ఎకనమిక్ టైమ్స్ ఆఫ్ ఇండియా). అచ్యుతానందన్ ప్రకటనను బట్టి కేరళలో పెళ్లిళ్ల ద్వారా డబ్బు వెదజల్లడం ద్వారా పీఎఫ్ఐ వంటి సంస్థలు ఇస్లాం విస్తరణకు పని చేస్తున్నాయని అనుకోవలసి వస్తున్నదని కాంగ్రెస్ ఆనాడు ధ్వజమెత్తింది కూడా. దీనితో సొంత పార్టీ (సీపీఎం) కూడా అచ్యుతానందన్ మీద మాటల బెత్తం ఝుళిపించింది. ఇక్కడితో అయిపోలేదు. జూన్ 25,2014న నాటి కేరళ ముఖ్యమంత్రి ఊమన్ చాందీ సాక్షాత్తు రాష్ట్ర శాసనసభలో చేసిన ప్రకటన మాటేమిటి? 2006-2014 సంవత్సరాల మధ్య రాష్ట్రంలో 2,667 మంది యువతులను ఇస్లాంలోకి మతాంతరీకరణ చేశారని ఆయన చెప్పారు. అయితే వీరంతా కూడా బలవంతంగా మతం మారినవారు కాదని ముక్తాయించారు. లవ్ జిహాద్‌కు ఆధారాలు లేవని ఈయన కూడా అన్నారు. అంటే ఒక వాస్తవం. వెంటనే దానికి బుజ్జగింపుగా ఒక అబద్ధం. కేరళలో హిందూ యువతులే కాదు, క్రైస్తవ యువతులను కూడా మతం మారుస్తున్నారు. సైరో మలబార్ చర్చ్‌కు చెందిన బిషప్ జోసెఫ్ కల్లారంగట్ట ఏం చెప్పారు (సెప్టెంబర్ 9, 2021,ఇండియన్ ఎక్స్‌ప్రెస్)? రాష్ట్రంలో లవ్ జిహాద్ లేదనేవాళ్లు వాస్తవాలను గుర్తించలేకపోతున్నారు అని ఆయన ఆరోపించారు. మా యువతులను ప్రేమ వివాహాల పేరుతో తీసుకుపోతున్నారు. అంతేకాదు, వారి జీవితాలను ధ్వంసం చేస్తున్నారు అని ఆయన చెప్పారు. నాటి రాష్ట్ర పోలీస్ డైరెక్టర్ జనరల్ లోక్‌నాథ్ బెహరా



'నేను గర్భవతిగా ఉండగా రెండేళ్ల క్రితం ఇది జరిగింది. శాలిని నాడు ఎదుర్కొన్న పరిస్థితి లోనే నేను కూడా ఉన్నాను (శాలిని.. చిత్రంలో ప్రధాన పాత్ర. అదాశర్మ నటించారు). సినిమాలో చూపించినట్టే అసిఫా, నేను ఇంకా చాలామంది యువతులు ఆ విద్యార్థి వసతిగృహంలో ఉండే వాళ్లం. అక్కడ కొందరు మామూలు విషయమే అన్నట్టు మతం గురించి చర్చ తీసుకువచ్చేవారు. ఆధ్యాత్మిక అంశాలలో వాళ్లు మమ్మల్ని గందర గోళంలోకి నెట్టేసేవారు. జరిగిందేమిటీ అంటే, మా మతం విషయంలో మాకు సరైన పరిజ్ఞానం లేనందువల్ల మేం పటిష్టంగా మాట్లాడలేక పోయేవాళ్లం. అక్కడ మాతో ఉన్న ముస్లిం యువతులు మాత్రం దేవుడు ఒక్కడే, ఆయన అల్లా అని వాదించేవారు. ఆ సమయంలోనే వాళ్లు నాకు ఖురాన్ హిందీ అనువాదం ఇచ్చారు. అదేమిటో, అది చదవగానే వాళ్ల రాక్షస కుట్రలో నేను పడిపోయాను. హిందూ ద్వేషిగా మారి పోయాను. నా కుటుంబాన్ని వదిలిపెట్టేశాను. ఇస్లాం తీసుకున్నాను. మా ఇంట్లో హిందూ భగవంతుడిని ఆరాధించేవారు. మేడ మీద నా గదిలో నేను నమాజ్ చేసేదాన్ని. ఆ సమయంలో నా సమీప బంధువు కూతురి మీద నాకు చాలా కోపం కూడా వచ్చేది. ఎందుకంటే నేను నమాజ్ చేయకుండా ఆమె అడ్డుకుంటూ ఉండేది. చివరికి ఎంతవరకు వచ్చిందంటే, నన్ను కన్నవాళ్లనే నేను కాఫిర్లు అని పిలవడం మొదలెట్టాను. ఇలాంటి పనులు వద్దని వాళ్లు అక్షరాలా నా కాళ్ల మీద పడి బతిమాలేవారు. దానికి నేను, మీరంతా కూడా ఇస్లాం తీసుకోండి. ఎవరు ఇస్లాం తీసుకోరో, వారంతా నరకానికి (జన్నుమ్) పోతారని చెప్పేదాన్ని. ది కేరళ స్టోరీ చూశాక, అచ్చంగా నా కథలాగే అనిపించింది. ఆ క్షణంలో నాకు గుండె నిండా తనివితీరా ఏడవాలని అనిపించింది'

– అనఘా జైగోపాల్

అయితే కేరళ ఉగ్రవాద నియామకాల కేంద్రంగా మారిపోయిందని బాహటంగానే చెప్పారు. ఇలాంటి కార్యకలాపాల కోసం 'స్లీపర్ సెల్స్' పనిచేస్తున్నాయని కూడా ఆ పోలీసు ఉన్నతాధికారి వెల్లడించారు. ఇవి చాలవా, ఈ దేశ మేధావి వర్గానికి! ఇవి చాలవా, వాస్తవాలను కనీసం అంగీకరించడానికి!

32,000 మంది యువతులను మతం మార్చి పంపేశారని చెప్పడం అతిశయోక్తి కాదా, అసలు దేశంలో ఉన్న ఐసిస్ కార్యకర్తలు ఎందరు? ఇంత మందిని ఎలా తీసుకువెళతారు అంటూ చెత్త లెక్కలు చెబుతున్న కొందరు స్వయం ప్రకటిత విశ్లేషకుల మాటలు వింటుంటే వాంతి రావడం లేదా? వీరందరినీ ఒకేసారి మందలా తీసుకుని వెళ్లారని ఆ మాజీ నక్సల్, వ్యాఖ్యాత ఉద్దేశంలా ఉంది. ఇదంతా రహస్యంగానే జరిగింది. మూడో కంటికి తెలియకుండా సాగింది. ఈ చిత్ర నిర్మాణం కోసం ఆ బృందం ఏడేళ్లు పరిశోధన సాగించింది.

కూడా లవ్ జిహాద్ బాధితులను తీసుకువచ్చారు. ఆర్ష విద్యా సమాజం (కేరళ) సంస్థ నుంచి ఈ సమావేశంలో పాల్గొనడానికి వచ్చిన యువతి శ్రుతి. తమ ఒక్క సంస్థే మతం మారిన 7000 మందిని (కేరళలో) తిరిగి హిందూ జీవన విధానంలోకి తెచ్చిందని ఆమె తెలియచేసింది. ఈమె కూడా లవ్ జిహాద్ బాధితురాలే. ఆ ఏడువేల మంది 1999, 2023 మధ్య స్వధర్మంలోకి తిరిగి వచ్చిన వారు. 'మన ఆడపడుచులను రక్షించుకుందాం' పేరుతో ఆర్ష విద్యా సమాజానికి నిర్మాత రూ. 51 లక్షలు విరాళంగా ఇచ్చారు. ఇప్పుడు ఈ సమాజంలో ఉన్న యువతులు ఇంకొందరు అభాగ్య యువతులను ఆ సాలెగూడు నుంచి రక్షించేందుకు శ్రమిస్తున్నారు. తమను ఆదుకొమ్మని కోరుతూ ప్రపంచం నలుమూలల నుంచి రోజుకు ఐదు నుంచి పది ఫోన్ కాల్స్ వస్తాయని సమాజ నిర్వాహకులు చెబుతున్నారు. అబ్బాయిలు, అమ్మాయిలు 15 ఏళ్ల



మే 17న మీడియా ముందుకు వచ్చిన కేరళ లవ్ జిహాద్ బాధితుల మాటలు కొన్ని తెలుసు కుందాం. 32,000 మందిని మతం మార్చారు అన్న మాట గురించి నిర్మాత షా మాట్లాడుతూ, దీనిని ప్రచార చిత్రమని అంటున్నారని, కానీ ప్రజానీకం తమ చుట్టూ ఏం జరుగుతున్నదో ఈ సినిమాలో చూశారని అన్నారు. అసలు 32,000 మందిని ఎలా చూపించగలరు ఎవరైనా? వీరికి ప్రతినిధులుగా మూడు పాత్రలను సృష్టించి వాటి ఆధారంగా కథ నడిపారు. ఇందులో అబద్ధాలు చూపించారు అన్న ఆరోపణ దరిమిలా తాము బాధితుల పట్ల నిజమైన సానుభూతి కలిగిన వారిగా వారితోనే ఆ గాథలు తెలియచేయాలని ఈ సమావేశం ఏర్పాటు చేసినట్టు చెప్పారు. నిజానికి ఈ సమావేశం ద్వారా చిత్ర నిర్మాత మరొక చక్కని పని చేశారు. కేరళ నుంచే కాకుండా దేశంలోని ఇంకొన్ని ప్రాంతాల నుంచి

వయసులో ఉండగానే మత మార్పిడికి సంబంధించిన ప్రయత్నాలు మొదలవుతున్నాయని కూడా వారు చెప్పారు. ఇక్కడే చిత్ర నిర్మాత షా చెప్పిన ఒక విషయం గుర్తు చేసుకోవాలి. పీఎఫ్ఐ రద్దు కాక ముందు కేరళలో ఒక ప్రదర్శన నిర్వహించారు. అందులో హిందువులను, క్రైస్తవులను సామూహికంగా వధిస్తాం అంటూ ఒక నినాదం వినపడింది. అది ఇచ్చినవాడు కేవలం పదేళ్ల బాలుడు. నూరు శాతం అక్షరాస్యత సాధించిన కేరళలో ఇస్లామిస్టుల గ్రామాలు, అక్కడ షరియత్ నడుస్తున్న సంగతి గుర్తుంచుకోవాలని కూడా నిర్మాత ఒక విలేకరికి సమాధానం ఇచ్చారు. ఇవన్నీ ఎందుకు చెప్పవలసి వచ్చిందంటే, కేరళలో ఇస్లాం జనాభా పెంచుకోవ డానికీ, ఆధిపత్యం చూపడానికీ, అలనాటి పోలీసు ఉన్నతాధికారి చెప్పినట్టు అదొక ఉగ్రవాదులను చేర్చుకునే కేంద్రంగా మారిందని చెప్పడానికే. లవ్

జిహాద్ అందులో భాగమే. అక్కడి విద్యార్థి వసతి గృహాలలో ముస్లిమేతరుల మీద మతాంతరీకరణ వల పడడం నిరంతర ప్రక్రియ. మీకు అంతమంది దేవుళ్లు ఎందుకు? ఎక్కడి నుంచి వచ్చారు? రాళ్లు రప్పలని ఎందుకు పూజిస్తారు? వంటి ప్రశ్నలతో వేధిస్తారు. అంతిమంగా అది వారిని ఒక గందరగోళ స్థితిలోకి పంపుతున్నది. ఇదంతా మతాంతరీకరణ కోసం వ్యవస్థీకృతంగా జరిగిన ఏర్పాటు. ఇక్కడ పెద్ద బలహీనత– హిందువులకు తమ మతం పట్ల, అది నమ్మే విశ్వాసాల పట్ల అవగాహన లేకపోవడం. ఇంకొందరి పరిస్థితి ఏమిటి! వాళ్ల ఇంట్లో మార్క్సిస్టులు ఉంటారు. లేదా నాస్తికులమని పేరు ఉంటుంది. ఆ కీర్తిని వదులుకోలేక చాలామంది హిందూ యువతీయువకులు ఆ ప్రశ్నలకు మౌనంగా ఉండిపోతున్నారు. ఈ మధ్య కమ్యూనిస్టులలో కూడా కొంత మార్పు వచ్చినా, గడచిన మూడు తరాలలో ఆ సిద్ధాంతం పాతుకు పోవడం వల్ల జరగవలసిన నష్టం జరిగిపోయింది. ఈ మౌనం ఆధారంగానే మతాంతరీకరణ మాఫియా ఖురాన్‌ను ఇస్తుంది. అది దేవుడు ఒక్కడే అని చెబుతుంది. ఇతరులను కాఫిర్లు అంటుంది. వారికి జీవించే హక్కు లేదని ప్రకటిస్తుంది. ఆ తరువాత జకీర్ నాయక్, ఎంఎం అక్బర్ వంటివారి మతోన్మాద ప్రవచనాలు వినపడతాయి. ఆపై నమాజ్, ఖురాన్ పఠనం, రంజాన్ ఉపవాసాలు మొదలవుతాయి. మీ అమ్మానాన్నా కాఫిర్లు కాబట్టి మీరు వారి మాట లెక్కచేయనవసరం లేదని యువతులకు హితబోధ మొదలవుతుంది.

యువతులను మాత్రమే కాదు, హిందూ యువకులను కూడా మతం మార్చారని చిత్ర అనే యువతి చెప్పింది. ఎవరైనా ఒకసారి మతాంతరీకరణకు గురైతే ఇక కుటుంబాలతో సంబంధం తెగిపోతుంది. ఇలాంటి వాళ్ల గురించి గణాంకాలు ఏమీ లేవు. ఎందుకంటే వీళ్ల గురించి మాట్లాడడానికి ఏ కుటుంబమూ అంగీకరించదని కూడా ఆమె చెప్పారు. నిజానికి ఆ జీవితం నుంచి బయట పడిన తరువాత దాని గురించి తలుచుకోవడానికి కూడా ఇష్టం ఉండదని ఆమె వెల్లడించారు. అందుకే బయటపడ్డాక సాధ్యమైనంతవరకు రహస్య జీవితం గడుపుతారు. ఆర్ష విద్యా సమాజం నుంచి వచ్చిన అనఘ, అథిరా, చిత్ర, వైశాలి కూడా తమ గాథలు వెల్లడించారు. నిజానికి ఈ విలేకరుల సమావేశం బయటకు వెల్లడించలేదు కాని, లేకుంటే ఉగ్రవాద సానుభూతి పరులు, ఉదారవాదులు దీనిని తప్పక అడ్డుకునే వారన్న అభిప్రాయం ఇప్పుడు వినిపిస్తున్నది. ఆర్ష విద్యా ఆశ్రమానికి రాకముందు వీరు ఒక ఇంటిలో ఉండేవారు. ఆ ఇంటికి విద్యుత్ ఆపివేయడం, ఆశ్రమానికి వెళ్లినప్పుడు ఆహార పదార్థాలన్నీ దొంగిలించడం వంటివి జరిగాయి. ఈ యువతులంతా ఒకసారి రాత్రంతా ఏమీ తినకుండా ఉండి పోవలసి వచ్చింది.

ఈ 26 మందిలో ఎవరైనా ఐసిస్ సంస్థలో చేరి బయటకు వచ్చినవారు ఉన్నారా అని విలేకరులు ప్రశ్నించగా, లేరని శ్రుతి నిజాయితీగా చెప్పారు. కానీ ఒకటి వాస్తవం. హిందూ యువతుల మీద వల విసిరిన వారంతా కూడా ఐసిస్ కనుసన్నలలో ఉన్నవారే. రంగశారద భవంతికి వచ్చిన ఒక బాధితురాలు చెప్పిన మాటలు వింటూ ఉంటే ఇవాళ హిందూ సమాజం ఎంత ప్రమాదకర పరిస్థితులలో ఉందో అర్థమవుతుంది. 'హిందూ ధర్మాన్ని రక్షించుకోవడం పూర్వకాలంలోనే చాలా సులభంగా ఉండేది. కృష్ణభగవానుడు, శ్రీరామచంద్రుడు ప్రత్యక్షమై రాక్షసపాత్రలను సంహరించగలిగేవారు. దుష్టశక్తులను తుదముట్టించేవారు. కానీ ఈ ఆధునిక యుగంలో ఇద్దరో ముగ్గురో కాదు, వేలాది దుష్ట శక్తులను సంహరించవలసి ఉంది. అది వాస్తవంగా అంత సులభం కాదు' అన్నారామె

కానీ హిందూ సమాజం మేల్కొంటున్న మాట నిజం. మమతా బెనర్జీ పశ్చిమ బెంగాల్‌లో కేరళ స్టోరీని నిషేధించారు. అక్కడి హిందూ యువతీ యువకులు పక్కనే ఉన్న అస్సాం వెళ్లి ఆ చిత్రాన్ని చూసి వస్తున్నారన్న వార్తలు పెద్ద మార్పును సూచించేవే. ఈ చిత్రం 13 రోజులకే రూ. 165 కోట్ల రూపాయల వసూళ్లను సాధ్యం చేసింది. అది రూ. 200 కోట్లకు చేరుతుందని అంచనా. ఒక సినిమా, అది ఇస్తున్న మేలుకొలుపులతోనే హిందూ సమాజం ఎల్లవేళలా సజీవంగా ఉంటుందని అనుకోరాదు. కశ్మీర్ ఫైల్స్ వలెనే ది కేరళ స్టోరీ వంటి చిత్రాలు కొన్ని వాస్తవాలు చెప్పడానికి అవసరమే. కానీ అంతకు మించి హిందూ సమాజంలోనే నిత్య జాగరూకత రావాలి. మన కుటుంబం, అందులో ధర్మం పట్ల ఉండాల్సిన దీక్ష, ఆచరణల గురించి శ్రద్ధ ఉండాలి. వాటిని పాటించాలి.

– జాగృతి డెస్క్

## నిమిష (శాలినీ ఉన్నికృష్ణన్)




మే 17న ముంబై వచ్చి గాథలు వినిపించిన వారిలో ఐసిస్ దాకా వెళ్లినవారు లేరు. ఆ విషయాన్ని వారు నిజాయితీగా ఒప్పుకున్నారు. అంతమాత్రాన ఐసిస్‌కూ కేరళ లవ్ జిహాద్‌కూ సంబంధం లేదని చంకలు గుద్దుకోవడం అజ్ఞానం. అందుకు గొప్ప ఉదాహరణ నిమిష. మతం మారిన తరువాత ఈమె ఫాతిమా అయింది. ఈ పాత్రనే శాలినీ ఉన్నికృష్ణన్ పేరుతో చిత్రించారు. ఇదే నాయిక పాత్ర. ఈమెతో పాటు ముస్లిం ఉగ్రవాద సంస్థ ఐసిస్‌లో చేరిన మరొక ముగ్గురు కేరళ యువతుల వాస్తవగాథల ఆధారంగా నిర్మించిన చిత్రమే 'ది కేరళ స్టోరీ.' శాలినీ ఉన్నికృష్ణన్ (నిమిష) ఒక వాస్తవం. ఈ పాత్రను అదా శర్మ పోషించారు. జరగవలసిన నష్టమంతా జరిగిన తరువాత ఒక దశలో తాను ఐసిస్‌లో ఎందుకు చేరిందో ఆమె అధికారులకు వెల్లడించింది కూడా. నిమిష మరో ఇద్దరు– సోనియా సెబాస్టియన్ (ఆయేషా), మెరిన్ జాకబ్ (మరియం) అఫ్ఘానిస్తాన్‌కు పారిపోయి, ఐసిస్‌లో చేరారు. అంటే స్వర్గం చూపిస్తామని వీరిని మతం మార్చిన యువకులు తీసుకువెళ్లారు. ఆ ముస్లిం మతోన్మాద సంస్థలో చేరి అమెరికా సేనలతో పోరాడడం వీరి ఉద్దేశం. రమీజ్ నిజ జీవితంలో నిమిష స్నేహితుడు. ఇతడినే పెళ్లి చేసుకుంది. అతడు ఆమెను వీడే నాటికి నిమిష గర్భవతి. తరువాత ఒక మత గురువు ఆమెను ఒక ఐసిస్ ఉగ్రవాదికి ఇచ్చి పెళ్లిచేశాడు. ఇతడు వైమానిక దాడిలో చనిపోతాడు. ఆమె అఫ్ఘానిస్తాన్ పోలీసులకు పట్టుబడుతుంది. నిజ జీవితంలో జరిగింది ఇదే. తన కుమార్తె నిమిషను భారత్‌కు రప్పించే ఏర్పాట్లు చేయవలసిందిగా ఆమె తల్లి మన విదేశ వ్యవహారాల శాఖను కన్నీటితో వేడుకుంటున్నది.

**'సినిమా నిర్మాణం సమయంలో కథకు సంబంధించి నాకు అనేక వీడియోలు చూపించారు. యువతులను ట్యాంకర్లలోకి విసిరివేస్తున్న వాస్తవిక ఘటనలవి. కొందరు చనిపోయేవారు. వాళ్లకి ఆడది అంటే లైంగిక అవసరం. పిల్లలను కనే యంత్రం. ఆ పిల్లలు ఉగ్రవాదులుగా, మానవబాంబులుగా తయారవుతారు.'**

**– ఆదాశర్మ**



# 'కరణం' శక్తి విశ్వవ్యాప్త ఖ్యాతి



ఆసక్తికి కొదవలేదు. యువశక్తికి ఎదురులేదు.
నిర్మాతలైనా, నిర్ణేతలైనా వారే!
వేదికంటూ ఒకటుంటే అంతే చాలు.
ప్రతిభా సామర్థ్యాలు, దీక్షాదక్షతలు అన్నీ అక్కడే.
అభివృద్ధి, సంక్షేమం, కృషి, ఫలితం అంతా అదే.
సంస్కృతికి నాగరికతకీ నిర్వచనాలిస్తారు
స్వరోగమన పథంలో జాతిరథాన్ని నడిపిస్తారు

అన్నింటికన్నా మిన్న క్రీడా సంస్కృతి. ఇందులో యువత కోరేది, వారికి కావలసింది ప్రోత్సాహం. దీని సాధన కోసమే 'ఖేలో ఇండియా'. ఔత్సాహికులకు సదుపాయాలు, శిక్షణ, పాటవ ప్రదర్శన అవకాశాలు కలిగిస్తే భారత పతాక ఖ్యాతి వినువీధికి చేరి రెపరెపలాడుతూనే ఉంటుంది. ఇందుకో విశ్వవిద్యాలయ స్థాయి ఉత్సవాలు ఇప్పటికే మొదలై జూన్ తొలివారం దాకా కొనసాగుతున్నాయి. నిర్మాణ, నిర్వహణల రీత్యా జోరందుకుంటున్నాయి. ఐదేళ్ల కిందట భారత కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఈ విస్తార ప్రక్రియ ఇప్పుడు – వచ్చే ఒకటో తేదీపైన చూపులన్నీ కేంద్రీకరిస్తోంది. ఆ రోజున పుట్టినరోజుతోపాటు, మరికొద్ది కాలానికే స్వర్ణోత్సవ సంబరానికి చేరువవుతున్న మహిళా యోధురాలు కరణం మల్లీశ్వరి. ఆమెది దారుఢ్య రంగంలో దరిదాపు పాతికేళ్ల సుదీర్ఘ అనుభవం. జాతీయ స్థాయిలోని క్రీడా విశ్వవిద్యాలయమంతటికీ సారథ్య బాధ్యత వహిస్తున్న, రెండేళ్లుగా యువక్రీడా స్ఫూర్తిని విస్తృత ప్రాచుర్యానికి తెస్తున్న తన గురించిన వెలుగురేఖలు ఇదే సందర్భంగా...




ఇరవై రెండేళ్ల నాటి మాట. విశ్వవ్యాప్తంగా రెండొందలకు పైగా ప్రాంతాల జట్లు బరిలోకి దిగిన అత్యాధునిక ఒలింపిక్ మహోత్సవాల్లో భారత్ తళుక్కున మెరిసింది. అందుకు మూలం– తొలిగా పతకాన్ని సాధించిన ప్రథమ భారతీయ వనిత మల్లీశ్వరి! 'ఏకైక' అనే పదానికి మారు పేరుగా నిలిచి –తెలుగు ప్రాంతం శ్రీకాకుళం జిల్లా నుంచి అంతర్జాతీయ స్థాయికి మహిళాశక్తిని దిగ్విజయవంతంగా చేర్చారామె. జన్మించింది మారుమూల పల్లెలో. పదీ పన్నెండు ఏళ్లయినా రాకుండానే బరువులనెత్తే క్రీడాంశంలో కఠోర శిక్షణ. వివాహానంతరం తరుపరి శిక్షణ కోసం దేశ రాజధాని ఢిల్లీలో ఉంటున్న సోదరి వద్దకు వెళ్లడమే జీవితంలో మలుపు. అటు తర్వాత జాతీయ స్థాయి శిక్షణ శిబిరానికి ఎంపికవడం, కొన్ని ఏళ్లయినా గడవకముందే వరల్డ్ ఛాంప్‌గా నిలవడం శిఖరస్థాయి విశేషం. సహక్రీడాకారుడితో పెళ్లి అనంతరం సంభవించిందే ఒలింపిక్స్ పతక సాధన. ఆ విజయోత్సాహం పూర్తిగా తీరకుండానే, తన తండ్రి అస్తమయం బాధించి మరికొంత కాలం మౌనంగానే ఉండాల్సి వచ్చింది. కానీ తన స్ఫూర్తి నేపథ్యాన్ని ఒకసారి అవలోకిస్తే... 1993 నుంచి రమారమి దశాబ్దంపాటు ఏటా విజయపరంపరలే! మెల్‌బోర్న్, ఇస్తాంబుల్ చైనా, హిరోషిమా, బ్యాంకాక్, సిడ్నీ... ఎక్కడ పాల్గొన్నా క్రీడోత్సాహ సత్ఫలితాలే! ఆసియా, ప్రపంచ, ఒలింపిక్ స్థాయుల్లో పతకాల వెూతతో ఆమె పేరు మారుమోగింది. ఓ మహోత్తుంగ తరంగం.

### పదతి ప్రభావ కాంతి

ఒకే ఒక్క క్రీడాంశంలో ఒక్కసారిగా మూడు స్వర్ణాలు మల్లీశ్వరి తరహా విలక్షణత. ప్రపంచ రికార్డును ఛేదించిన విశిష్టత, యువతులకు స్ఫూర్తిని

పెంచేలా వినూత్న కార్యక్రమాల నిర్వహణ ఆమెకి మాత్రమే సొంతమైన ప్రత్యేకత. క్రీడాశక్తికి బహుకృతిగా లభించే అర్జున పురస్కారాన్ని స్వీకరించారు. ఇది జరిగి ఇప్పటికి దాదాపు మూడు దశాబ్దాలు కావస్తున్నా, ఆ దీప్తి ఇంకా జన హృదయాల్లో నిలిచే ఉంది. దేశీయంగా క్రీడా భ్యున్నతిని పెంచి పరిపోషించే ఖేల్‌రత్న పురస్కృతీ ఆమెనే వరించింది. జాతి ప్రశస్తిని అంతర్జాతీయ వేదికమీద అజేయంగా నిలబెట్టినందుకు యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వశాఖ ప్రదానంచేసే సమున్నత పురస్కారం ఉంది. రాష్ట్రపతి భవన్‌లో రాష్ట్రపతి చేతులుమీదుగా అందే అత్యంత విశిష్ట గౌరవస్థాయి. వెయిట్ లిఫ్టింగ్ అనగానే, దేశ విదేశాల్లోని ఎవరికైనా ముందుగా మదిలో మెదిలే పేరు మల్లీశ్వరి. క్రీడలు సహా విభిన్న రంగాల్లో పేరొందినవారికి ఇచ్చే పౌర పురస్కారం 'పద్మశ్రీ'ని ఏనాడు ఆమె తనదిగా చేసుకున్నారు. అవార్డులు, పతకాలు అసంఖ్యాకంగా వచ్చినా, ఆమెది నిగర్వ తత్వం. 'ఎవరైనా గుర్తింపు, గౌరవం కోరుకుంటారు. మహిళలకు లభించే ఆ విధమైన సమాదరణ ఎంతగానో ప్రభావకాంతికి కారణమవుతూ ఉంటుంది. ఒక వనిత పతకం సాధించడం వెనక దీక్షాదక్షతలు ఎన్నెన్నో ఉంటాయి. ఆ మాటకొస్తే, ఇతరులకన్నా స్త్రీ విజేతగా నిలవడంలో ఎన్నో సామర్థ్య అంశాలు నిబిడీకృతమవుతాయి. ఆ వాస్తవాన్ని, అంతర్లీన దృక్పథాన్ని ప్రతి ఒక్కరూ గమనించాలి' అంటూ ఒక సందర్భంలో వ్యాఖ్యానించారామె. ఇందులోని ప్రతీ అక్షరమూ లక్షల విలువ చేసేదే.

**నచ్చేలా... మెచ్చేలా...**

చిన్న వయసులోనే పెద్ద పెద్ద విజయాలు మల్లీశ్వరికి అలవాటయ్యాయి. పదహారేళ్ల ప్రాయంలోనే జాతీయ స్థాయి క్రీడోత్సవాల్లో పతకం గెలుచుకున్న మేటి. అంతర్జాతీయంగా పదుల సంఖ్యలో పతకాలు – వాటిల్లో అనేకం స్వర్ణాలు. ఇదీ ఆమె క్రీడా జీవిత ఘనఅంశం. ఇంతకన్నా మించిన గొప్ప విషయం – సాటివారి గెలుపును మనస్ఫూర్తిగా అభినందించడం. ఒలింపిక్ మెడల్‌ను దేశానికి సంపాదించిపెట్టిన మొట్టమొదటి ఆ మహిళామణి. టోక్యో క్రీడోత్సవాల్లో రజతం సముపార్జించిన మీరాబాయి చానును హృదయ పూర్వకంగా ప్రశంసించి అపురూప వ్యక్తిత్వాన్ని చాటుకున్నారు. 'సిడ్నీ ఒలింపిక్స్ తర్వాత ఇరవై ఏళ్లకు ఈ సమాచారం విని నా మనసు ఆనంద సంద్రమైంది' అన్నారామె. తన మాదిరే చిరుప్రాయంలోనే గెలుపుబావుటా ఎగురవేసిన వారిని అందరికీ నచ్చేలా మెచ్చుకోవడం మల్లీశ్వరి స్వభావానికి సూచిక. ఆ సమయంలో, సందర్భంలో తాను ఢిల్లీ క్రీడా విశ్వవిద్యాలయ వీసీగా ఉన్నారు. భారత కీర్తిని అంతర్జాతీయ యవనిక మీద ధగధగలాడించినప్పుడు ఆమెకు పాతికేళ్లు. అంతకుముందు పుష్కరకాలం ఎంతగానో వేగసాధన. అవకాశం లభిస్తే దూసుకెళ్లే యువపటిమ భారతదేశంలో అనంతమని మరో సందర్భంగా అభిప్రాయపడ్డారు. 'మనలో సమర్థత ఎంతెంతో ఉంది. గెలుపును అందిపుచ్చుకోవాలన్న తపనా పుష్కలంగా కనిపిస్తోంది. మన దేశ యువత ఆశిసోస్తోంది. సత్వర ప్రోత్సాహాన్నీ, అంతరాలకు తావులేని ఉత్సాహపూరిత వాతావరణాన్నీ' అనడం ఆమె హృదయానికి నిలువుటద్దం. ఇందులోని



భావోద్విగ్నతను ప్రభుత్వాలు గ్రహించగలిగితే, అంతకన్నా ఇక కావాల్సింది మరేముంటుంది?


**బెదరవద్దు, ఎదురుచూడొద్దు**

'మీ అనుభవాలు మీకు ఏం నేర్పించాయి' అని అడిగినప్పుడు ఇదిగో ఇదీఆమె సుదీర్ఘ సమాధానం. 'ఉన్నది ఉన్నట్లు మాట్లాడటం నా నైజం. బాల్యంలో తల్లిదండ్రులు నన్ను తీర్చిదిద్దారు. ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రమే అయినా, కుటుంబంలోని నా అభిరుచినీ గుర్తించి వెన్నుతట్టారు. ఇది పుట్టినింటి సంగతి. ఇక మెట్టినింట కూడా నాకు అన్ని విధాలా ప్రోత్సాహమే. జీవితమంతా ఆనందోత్సాహాలతో సాగుతూ వస్తోంది. ఈ అనుభవాల జోడింపుతో, యువతకు ముఖ్యంగా... స్త్రీలకు నేను సూచన చేసేది ఒకటే. ఏ రంగాన్ని ఎంచుకున్నా, అంచులు తాకేలా ముందుకు సాగండి. ఇంటా బయటా వచ్చే అవాంతరాలను మీకు మీరుగా తొలగించుకునే ప్రయత్నాన్ని ఆపకుండా చేయండి. ప్రభుత్వాలు ప్రోత్సహిస్తేనే ఏదైనా సాధ్యమవుతుందని నేను కూడా అంటాను. నేను అద్భుత విజయాలు సాధించినప్పుడు, ప్రముఖుల నుంచి అనేకానేక హామీలతోపాటు అభినందనల జడివాన కురిసింది. ఆ వాగ్దానాల్లో నెరవేరినవి, నెరవేరనివీ ఉన్నాయి. అలా అని నేనెవరినీ పనిగట్టుకుని నిందించను. కొన్ని సమాచార మాధ్యమాలు ఆధారరహితంగా ప్రచారాలు చేశాయి. వాటికి నీతిసూత్రాలు వల్లించే పనీ నాది కాదు. ఎక్కడో ఏమూల నుంచో ఒక శక్తి ఉత్పన్నమైతే, అది మరింత విస్తరించే సదవకాశాన్ని బాధ్యతాయుత సంస్థలు కలిగించాలని మాత్రమే కోరుకుంటాను. ఇదొక్కటీ ఫలిస్తే, అనేక ప్రశ్నలకి సమాధానాలు లభించినట్లే.' ఈ మాటల్లోని అంతరార్థాన్ని మనం తెలుసుకుంటే, వాస్తవాలు వాటికి అవే తేట తెల్లమవుతాయి. ఖేలో ఇండియా దృష్టి ఇప్పటికీ మల్లీశ్వరిపైనే కేంద్రీకృతమవడానికి మూల కారణాలేమిటో మనకు తెలియ వస్తాయి. ★




**జంధ్యాల శరత్‌బాబు**
సీనియర్ జర్నలిస్ట్






# రజాకార్లను గుర్తుకు

హైదరాబాద్ నగరంలోనే టివోలీ థియేటర్‌లో మే 16న, అంటే విడుదలైన రోజునే 'ది కేరళ స్టోరీ' సినిమా చూశాను. ఇప్పుడు తీసినదే అయినా ఆ సినిమా, అందులోని సనివేశాలు, కథ నన్ను 1947, 1948 నాటి నిజాం పాలనాకాలపు చేదుజ్ఞాపకాల దగ్గరకు చేర్చాయి. రజాకార్ల దురాగతాలు, రక్తపాతం, వాటి మధ్య హిందువుల నిస్సహాయత గుర్తుకు వచ్చాయి. నవ వధువు వంటి భార్యతో కలసి జట్కాబండిలో వస్తున్న మరాఠీ హిందూ యువకుడు రజాకార్ల తుపాకీ గుండుకు నిష్కారణంగా బలి కావడం అందరికీ తెలుసు. నగ్నంగా పదుగురి ముందు బతుకమ్మలాడిన మహిళల ముఖాలలో తాండవించిన దీనత్వం ఎలాంటిదో ఇప్పటికీ ఊహించగలను. సజీవ దహనాలు, చంపి బావులలోకి విసరడాలు.. అదంతా పెద్ద పీడకల. ది కేరళ స్టోరీ అన్ని సినిమాల వంటిది కాదు. ఐఎస్ఐఎస్, దాని బంట్లు చేస్తున్న భయంకరమైన కుట్రల గురించి వాస్తవిక ఆధారాలతో నిర్మించిన చిత్రం. ఏమిటా కుట్ర! హిందూ, క్రైస్తవ యువతుల మెదళ్ల నిండా విషం నింపి ఉగ్రవాదం లోకి నెట్టే కుట్ర. ఉగ్రవాదులుగానే కాదు, సెక్స్ స్లేవ్స్‌గా కూడా మార్చేస్తున్న కుట్రను కూడా బహిర్గతం చేశారు. ఒక ప్రజాస్వామిక దేశంలో ఇలాంటి దారుణ పరిణామాలు చోటు చేసుకుంటున్నాయంటేనే ఒకరకమైన దుఃఖం కలుగుతుంది. భయం ఆవహిస్తుంది. అదికూడా నూరు శాతం అక్షరాస్యత సాధించినట్టు చెప్పుకునే కేరళలో ఇలాంటివి జరగడం దిగ్భ్రాంతి కలిగిస్తుంది. ఈ అమానవీయ కుట్ర వల్ల ఆ యువతుల జీవితాలు ధ్వంసం కావడమే కాదు, వారి కుటుంబాలు సైతం కునారిల్లిపోతున్నాయి.



డా॥ దేమె రాజారెడ్డి
న్యూరో సర్జన్, అపోలో

మత విశ్వాసం వ్యక్తిగతమైనదని చెప్పుకుంటాం. కానీ దానిని యువతరం మెదళ్లను విషతుల్యం చేయడానికి మాత్రం అనుమతించకూడదు. ఈ చిత్రంలో దృశ్యీకరించిన లోతైన వాస్తవాలు నన్ను చాలా కదిలించాయి. నన్ను చిన్నతనం నుంచి ఇప్పటికీ వెంటాడుతున్న రజాకార్ అకృత్యాలను మళ్లీ కళ్ల ముందు నిలిపాయి. ఆ దారుణోదంతా లకు వేదికలుగా ఉన్న 1947,48 సంవత్సరాల లోకి నేను వెళ్లినట్టే అనిపించింది.

జూన్ 12,1946న నిజాం నవాబు జారీ చేసిన 'ఫర్మానా' సంగతి గుర్తుండే ఉంటుంది. 'సార్వభౌమత్వం కలిగిన స్వతంత్ర రాజ్యానికి పాలకునిగా ఉండడానికి నాకు హక్కు ఉందని నేను భావిస్తున్నాను. కాబట్టి నేను నా సంస్థానాన్ని ఎట్టి పరిస్థితులలోను భారత ప్రభుత్వానికి అప్పగించను' అన్నదే దాని సారాంశం. నిజాం మత మౌఢ్యంతో ఉండేవాడు. నియంత. అంతులేని దురాశపరుడు. ప్రపంచ కోటీశ్వరులలో ఒకడు కూడా. హిందువులను అణచివేయడానికి ఇత్తేహాదుల్ ముస్లిమీన్‌కు చెందిన రజాకార్లను ఉసిగొలిపాడు. రజాకారులు సాగించిన దురాగతాలు ఎంత దారుణమైనవో సెప్టెంబర్ 18, 1949 నాటి 'ఆంధ్రపత్రిక' తన సంపాదకీయంలో పేర్కొన్నది. 'హైదరాబాద్ విమోచన' ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా వెలువరించిన ప్రత్యేక సంచిక అది. ఆ సంచిక సంపాదకీయంలోని కొన్ని మాటలు ఇవి: 'నైజాం సంస్థానమున ఆనాడు అధికారము చెలాయించుచున్న లాయఖాలీ ప్రభుత్వాదరణ ప్రోత్సాహములతో విశృంఖలముగ విజృంభించిన దుండగుల క్రూరకృత్యములకు, కాశిం రజ్వీ నాయకత్వమున ఇత్తేహాదుల్ ముస్లిమీన్ సంస్థ సాగించిన ధన,మాన, ప్రాణాపహరణ కాండకు తాళలేక, స్వగృహములను తమ సర్వస్వమును వదిలివేసి సంస్థాన ప్రజలు వేలాదిగా భారత యూనియన్ భూభాగములకు తలదాచుకొనుటకై వచ్చివేసిరి. సంస్థాన జనాభాలో దాదాపు నూటికి 90 వంతులుగా వున్న హిందువులకే ఆ సంస్థానమున నిలువ నీడ లేకపోయెను.'

అప్పుడు నేను తొమ్మిదేళ్ల బాలుడిని. మా ఊరు జంగంపల్లి నుంచి ఆరుమైళ్ల దూరంలోని కామారెడ్డికి చదువు కోసం వెళ్లాను. మా క్లాస్ టీచర్ ఒక రజాకార్ నాయకుడు. వెంకటనరసయ్య అనే గురువు తప్ప మిగిలిన ఉపాధ్యాయులంతా ముస్లింలే. నా క్లాస్‌మేట్ ఒకడు ఉండేవాడు. ముస్లింల అబ్బాయి. అందరినీ భయపెట్టేవాడు. వెంట ఒక బాకు తెచ్చి, బల్ల మీద పెట్టేవాడు. అడిగేవారు లేరు. ఉపాధ్యాయులకూ ధైర్యం లేదు. ప్రధానోపాధ్యా యులకు ఫిర్యాదు చేసినా దండగ. రజాకార్ల చేతిలో అగచాట్లకు గురైన స్త్రీపురుషులు కామారెడ్డి పట్టణంలోకూడా ఉండేవారు. అవన్నీ కథలు కథలుగా చెప్పుకునేవారు. కానీ ఎవరూ పోలీసులకు ఫిర్యాదు చేసేవారు కాదు. ఎందుకంటే పోలీసులు, రజాకార్లు, అధికార యంత్రాంగం పరస్పరం అల్లుకు పోయి ఉండేవారు. రజాకార్లు దుకాణదారుల నుంచి, హోటళ్ల యజమానుల నుంచి, వ్యాపారుల నుంచి డబ్బు గుంజేవారు. ఒకసారి ఒక దుకాణదారు దేశభక్తి గీతం పాడినందుకు రజాకార్ల చేతిలో చావుదెబ్బలు తిన్నాడు.

ఇంకొక సంగతి కూడా నిరంతరం గుర్తుకు వస్తూ ఉంటుంది. నేను మా పిన్నితో కలసి అమ్మమ్మ గారి ఇంటికి వెళ్లాను. ఆ ఊరి పేరు పోసానిపేట. రైలులో తలమాడల నుంచి ఉప్పలవాయి దాకా వెళ్లాం. ఆ స్టేషన్‌లోనే తుపాకులు పట్టుకున్న కొందరు గూండాలు మా ఇద్దరిని చుట్టుముట్టారు. మమ్మల్ని తీసుకువెళ్లడానికి ఎడ్లబండితో ఇద్దరు మనుషులు వచ్చేదాకా మమ్మల్ని నానా మాటలు అన్నారు. అంటే అసలు శాంతిభద్రతలు అన్న మాటే లేదు.

అలవోకగా హత్యలు చేసేవారు రజాకారులు. ఇది నిజామాబాద్‌లో జరిగింది. మహారాష్ట్ర యువకుడు ఒకరు భార్యతో కలసి జట్కాబండి మీద వస్తున్నాడు. ఒక టీ దుకాణం దగ్గర కూర్చున్న రజాకార్‌తో పక్కన ఉన్నవాడు అన్నాడు, ఆ కుర్రవాడిని చంపితే నీకు టీ ఇప్పిస్తాను అని. అంతే ఆ రజాకార్ కాల్చేశాడు. ఆ రజాకార్ అప్పటికే పెద్ద నేరగాడు. కాబట్టి సెప్టెంబర్ 18, 1948 తరువాత వీడిని రక్షించేందుకు ముస్లిం పోలీసులే జైలుకు పంపారు. కానీ పట్టణవాసులు జైలు మీద దాడి చేసి అతడిని వెతికి పట్టి చంపేశారు. విమోచన తరువాత మా క్లాస్ టీచర్ ఆచూకీ కూడా తెలియలేదు. ఇతడు కూడా కొంతకాలం అజ్ఞాతం తరువాత కామారెడ్డి రైల్వేస్టేషన్ దగ్గర కనిపించాడు. స్థానికులు దేహశుద్ధి చేశారు. ఆ రోజులన్నీ మరపునకు వచ్చేవి కావు.

చాలాకాలం ఇదేదో నిజాం సంస్థానం, భారత్‌కే పరిమితమనుకున్నాను. కానీ ఎక్కడ ఉన్నా అదే మనస్తత్వం. నా జీవితంలో ఇస్లాం మతోన్మాదానికి సంబంధించి ఇతర అనుభవాలను కూడా ఎదుర్కొన్నాను. ఈ దేశంలో తరతరాలుగా నివసిస్తున్న చాలామంది తాము భారతీయులమని

# తెచ్చిన 'ది కేరళ స్టోరీ'

చెప్పుకొనడానికి నిరాకరించడం గమనించాను. నేను అమెరికాలోని బ్రూక్లిన్ (న్యూయార్క్)లో న్యూరోసర్జరీ చేస్తుండగా ఎదురైన 1965 నాటి ఒక అనుభవాన్ని ఉదహరిస్తాను.  మాతో పాటు ఒక ఇండియన్ ముస్లిం డాక్టర్ చదివేవాడు. అతడు పాకిస్తాన్‌కు పెద్ద మద్దతుదారుడు. గూఢచారి అని కూడా అనిపిస్తూ ఉండేది. ఇతడే కాదు, చాలామంది ఇండియన్ ముస్లింల నివాసం ఇదే అయినా, విధేయత మాత్రం పాకిస్తాన్‌కే ఉండేది. తాము అరబ్‌లమనీ, ఎమెన్‌లమనీ చెప్పుకునేవారు. ముస్లిం దేశాల పట్లనే వారి విధేయత. ఇంకొకటి అక్కడే మైమోనిడీస్ ఆసుపత్రిలో జరిగింది. ఆ కాలంలో వైద్య విద్య కోసం న్యూయార్క్‌కు  చాలా తక్కువ మంది విదేశీయులు వచ్చేవారు. అక్కడ పరిచయమైన ఒక నికరాగ్వా దేశీయుడితో నేను కొంచెం స్నేహంగా ఉండేవాడిని. ఒకరోజు, అతడు వచ్చీరావడంతోనే హిందువులని చాలా అసభ్యంగా తిట్టడం మొదలుపెట్టాడు. నాకు చాలా చిరాకనిపించింది. తరువాత కఫేటేరియాలో కలసినప్పుడు భారతదేశంలో ముస్లింల మీద దాడులు జరిగిపోతున్నాయంటూ కొన్ని విషయాలు చెప్పాడు. ఆ కట్టుకథలకి విస్తుపోయాను. ఇవన్నీ ఇతడికి ఎవరు చెబుతున్నారోనన్న ప్రశ్న వచ్చింది. వేరే ఎవరో కాదు, భారత్ నుంచి వచ్చి రెండో సంవత్సరం పేథాలజి చదువుతున్న మరొక డాక్టరే ఇవన్నీ అతడికి చెబుతున్నాడు. ఆ డాక్టర్ అండమాన్ నుంచి వచ్చాడు. అండమాన్ నికోబార్‌కు మద్రాస్ మెడికల్ కాలేజీలో ఒక సీటు రిజర్వు చేస్తారు. అలా అక్కడ మెడిసిన్ చేశాడు. అతడి తండ్రి బ్రిగేడియర్ ర్యాంక్ సైనికాధికారి. తరుచు పాకిస్తాన్ దౌత్య కార్యాలయానికి వెళ్లేవాడు. ఇతర దేశాలకు కూడా వెళ్లి వస్తూ ఉండేవాడు.

తరువాత ఆ నికరాగ్వా మిత్రుడుని కూర్చోబెట్టి వాస్తవాలు చెప్పాను. అప్పుడు మన రాష్ట్రపతి ఒక ముస్లిం (జకీర్ హుసేన్). ఇది చెప్పాను. అమెరికాలో భారత రాయబారి ఒక ముస్లిం (ఎంసీ చాగ్లా). ఐక్య రాజ్యసమితిలో భారత బృందానికి నాయకుడు కూడా మహమ్మదీయుడే. ఇవీ చెప్పాను. అప్పుడే నీ పాకిస్తానీ మిత్రుడిని ఈ ప్రశ్నలు అడుగు అని కూడా నికరాగ్వా దేశీయుడికి చెప్పాను. భారతదేశం నుంచి అమెరికా వచ్చి వైద్య విద్య చదువుతున్న భారతీయ ముస్లింలు డజన్ల కొద్దీ కనిపిస్తారు. నీ పాకిస్తాన్ నుంచి అమెరికా వచ్చి చదువుకుంటున్న ఒక్క హిందూ విద్యార్థిని చూపించగలవా? భారతదేశంలో ఎంతమంది ముస్లింలు సమున్నత స్థానాలకు వెళ్లారో నేను చెప్పాను. అలాగే పాకిస్తాన్‌లో ఉన్నత స్థానంలో ఉన్న ఒక్క హిందువును చూపించగలవా?

నికరాగ్వా మిత్రుడి గాథ చిత్రమైనది. కొంచెం దీనమైనది కూడా. అతడు తనను తాను ముస్లింనని చెప్పుకునేవాడు. అతడి తల్లి నికారాగ్వా నౌకాశ్రయంలో నివసించిన ఒక పడుపుగత్తె. ఒక పాకిస్తానీ నావికుడు కొద్దికాలం ఆమెతో ఉన్నాడు. ఫలితంగానే ఇతడు పుట్టాడు. ఇతడు పుట్టాక తల్లీకొడుకులు ఇద్దరూ కూడా ఆ పాకిస్తానీని చూడలేదు. బొంబాయి నుంచి అతడు ఒక్క ఉత్తరం మాత్రం రాశాడు. ఎందుకో తెలియదు, ఆ రోజుల్లో మహమ్మదీయుడినని చెప్పుకోవడం, ఇస్లాం స్వీకరించడం అమెరికాలో తరుచూ కనిపిస్తూ ఉండేవి. కాసియస్ క్లే అనేవాడు అమెరికాలోనే ఖ్యాతి గాంచిన హెవీవెయిట్ బాక్సర్. టీవీ చానళ్లలో బాగా ప్రాచుర్యం ఉండేది. అతడు మతం మార్చుకుని  మహమ్మదాలీ అని పేరు పెట్టుకున్నాడు. ఆ కాలంలోనే చాలామంది నల్లవారు ఇస్లాం తీసుకు న్నారు. తన తండ్రిని ఏనాడూ చూడకపోయినా, తన తల్లితండ్రులకు వివాహం కాకున్నా నా నికారాగ్వా మిత్రుడు తాను ముస్లింనని చెప్పుకునేవాడు.


అండమాన్ నుంచి భారతీయ ముస్లిం డాక్టర్ సంగతి కూడా కొంచెం తెలుసుకుందాం. ఇతడు భారత రాజ్యాంగం ఇచ్చిన హక్కుల మేరకు ఉన్నత విద్యనభ్యసించేవాడు. ఆ స్థాయిలో లబ్ధి పొందాడు. ఇతడి తండ్రి కూడా భారతదేశంలో పెద్ద ఉద్యోగి. కానీ నిరంతరం భారతదేశం మీద విషం చిలకరిస్తూ ఉండేవాడు. అండమాన్ డాక్టర్ విధేయత ఏనాడూ భారతదేశం పట్ల  లేదు. అంతా పాకిస్తాన్‌కే. ఇంకా విస్తుగొలిపే సంఘటన కూడా నాకు తారసిల్లింది. ఆయన సీనియర్ ఐఏఎస్ అధికారి. నాటి ప్రధాని ఇందిరాగాంధీ వద్ద ఆరేళ్లు కార్యదర్శిగా పనిచేశాడు. ఆయనకీ నాకూ కూడా మిత్రుడైన వ్యక్తి ద్వారా మేమిద్దరం కలుసుకున్నాం. ఆ సమయంలో అసఫ్ జాహిల ప్రస్తావన వచ్చింది. అతడు వెంటనే 'హమ్‌తో అరబ్ హై' (నేను కూడా అరబ్బునే) అన్నాడు. చిత్రం ఏమిటంటే ఇతడి కుటుంబం కొన్ని తరాల క్రితమే హైదరాబాద్‌లో స్థిరపడింది. ఇతడు పుట్టినప్పుడు మీర్ ఉస్మాన్ అలీఖాన్ అభినందిస్తూ, తనను కలుసుకోవలసిందని అతడి తండ్రికి లేఖ రాశాడు. 1935లో ఇతడిని మరాఠ్వాడాలో ఒక జిల్లాకు కలెక్టర్‌గా నియమించినప్పుడు నిజాంకు రూ. 5000 సమర్పించుకున్నాడు. వేయి రూపాయలు, అంతకు మించి వేతనం ఉన్న ఉద్యోగం ఇచ్చినప్పుడు నిజాం ఏ విధంగా డబ్బు వసూలు చేసేవాడో నరేంద్ర లూథర్ తన పుస్తకంలో వివరంగా ఇచ్చారు. జగిత్యాలకు చెందిన నా మిత్రుడి తండ్రి అనుభవం వేరొకటి. ఆయన ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఎల్ఎల్‌బీ చదివారు. పదివేల రూపాయలు పోసి న్యాయమూర్తి పదవిని కొనుకున్నారు. కానీ హిందువు కాబట్టి ముస్లిం చట్టాలు తెలియవు అనే సాకుతో తరువాత ఆ పదవికి నిరాకరించారు. బదులుగా తహసీల్దార్ పదవి ఇస్తామన్నారు. అది ఈయన నిరాకరించారు.




నా జ్ఞాపకాలలో ఎప్పటికీ ఉండిపోయే మరొక ఘటన ఉంది. అతడొక గొప్ప ఫుట్‌బాల్ ఆటగాడు. వెన్నెముక సమస్యకు సంబంధించి అతడికి సీడీఆర్‌లో నేనే శస్త్ర చికిత్స చేశాను. 1950 దశకంలో హైదరాబాద్ పోలీసు శాఖ నుంచి తయారైన ఫుట్‌బాల్ బృందానికి దేశంలోనే ఖ్యాతి ఉండేది. వారికి చాలా పతకాలు, స్మరణికలు వచ్చాయి. మీరు హైదరాబాద్ గర్వించదగ్గ ఆటగాడు అని నేను ఆయనను ప్రశంసించాను. కానీ హైదరాబాద్ అన్నమాట ఆయనకు రుచించలేదు. నేను ఎమెన్ వాడిని. అలాగే పిలిపించుకోవడమే నాకు ఇష్టం అన్నాడు.

చివరిగా మళ్లీ ది కేరళ స్టోరీ దగ్గరికి వస్తాను. ఈ సినిమా అంతా తప్పక చూడాలి. ముఖ్యంగా యువతులు. ఇప్పుడు అంతా అంటున్న లవ్ జిహాద్‌కు బలయ్యే ప్రమాదం ఉన్న ప్రతి యువతి ఈ సినిమా చూడాలని నేను చెబుతున్నాను. ★

# జీవో 111 ఎత్తివేత లాభమా? నష్టమా?



ఉస్మాన్‌సాగర్ (గండిపేట)

**జీవో నెంబర్ 111. హైదరాబాద్ ఉనికిని కాపాడుకునేందుకు, హైదరాబాద్ వాసులకు తాగునీటి కష్టాలు ఎదురుకాకుండా ఉండేందుకు, నగర భవిష్యత్తుకు ఢోకా లేకుండా సాగిపోయేందుకు, ఒకరకంగా హైదరాబాద్ అస్థిత్వాన్ని కాపాడుకునేందుకు ఈ జీవో ఆయువుపట్టు అని చెబుతారు పర్యావరణ వేత్తలు. అదేవిధంగా భూసారాన్ని రక్షించుకునేందుకు, భూగర్భ నీటినిల్వలను కాపాడుకునేందుకు... అన్నింటికీ మించి హైదరాబాద్ జంట జలాశయాలైన ఉస్మాన్‌సాగర్ (గండిపేట), హిమాయత్‌సాగర్‌లను భద్రంగా ఉంచేందుకు ఈ జీవో దోహదపడుతోంది. కానీ, ముఖ్యమంత్రి కె.చంద్రశేఖరరావు ఆలోచన మేరకు జీవో నెంబర్ 111ను ఎత్తివేసేందుకు తెలంగాణ కేబినెట్ ఆమోదం తెలిపింది.**

హైదరాబాద్ శివారు ప్రాంతంలోని వందేళ్ల కాలం నాటి రెండు పెద్ద చెరువులకు సంబంధించి ముఖ్యమంత్రి కేసీఆర్ అత్యంత కీలకమైన నిర్ణయం తీసుకోబోతున్నారు. ఆ పెద్ద చెరువుల చుట్టూ 10 కిలోమీటర్ల దూరంలో నిర్మాణాలను నియంత్రించే జీవో 111ను వెనక్కు తీసుకుంటామని అసెంబ్లీ సాక్షిగా గతంలోనే కేసీఆర్ ప్రకటించారు. దీంతో ఆ చెరువుల భవిష్యత్తు ఎలా మారబోతోందన్న చర్చ అప్పటి నుంచే మొదలయ్యింది. ఇక హైదరాబాదీలకు ఆ జంట జలాశయాల నుంచి నీళ్లు అక్కర్లేదా? అనే వాదనలు ఎక్కువయ్యాయి. ఈ జంట జలాశయాలు మానవ నిర్మిత ప్రాజెక్టులే. 1908లో హైదరాబాద్‌ను ముంచెత్తిన మూసీ వరదల తరువాత అప్పటి నిజాం నవాబు ప్రఖ్యాత ఇంజినీర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్యను పిలిపించి, మూసీ నదిపై సమగ్ర నీటి పారుదల వ్యవస్థను రూపొందించేలా ఏర్పాట్లు చేశారు. అందులో భాగంగా ఈ జలాశయాలు నిర్మించి వరద నీటిని నిల్వ చేస్తూనే, హైదరాబాద్ నగరానికి తాగు నీరు అందించే ఏర్పాటు చేశారు.

**జీవో నెంబర్ 111 కథా కమామీషూ...**

శతాబ్ద కాలం నుంచీ హైదరాబాద్ తాగునీటి అవసరాలను తీర్చడంతో పాటు.. నగరానికి వరద పోటు రాకుండా కాపాడుతున్న జంట జలాశయాలకు సంబంధించి, ఆ ప్రాంతంలో సహజంగానే కొనసాగుతున్న వ్యవసాయం గురించి ఇబ్బందులేమీ తలెత్తలేదు. ఆంక్షలు, నిబంధనలు, జీవోల అవసరం రాలేదు. కానీ, పరిశ్రమల ఏర్పాటు కోసం పెద్దగా నిబంధనలేమీ రూపొందించని కాలంలో 1980, 1990 దశకాల్లో గండిపేట ప్రాంతంలో సురానా ఇండస్ట్రీస్ అనే సంస్థ హైదరాబాద్‌లోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీ నుంచి అనుమతి తీసుకొని ఫ్యాక్టరీ నిర్మాణం చేపట్టింది. అయితే, అది రసాయన పరిశ్రమ కావడంతో ఉస్మాన్‌సాగర్, హిమాయత్ సాగర్ జలాశయాలకు భవిష్యత్తులో ముప్పు ఏర్పడే ప్రమాదం ఉంటుందని 'ఫోరం ఫర్ బెటర్ హైదరా బాద్' సంస్థ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. అయితే, హైకోర్టులో ఆ సంస్థకు అనుకూలంగా తీర్పు రావడంతో.. పిటిషనర్లు సుప్రీం కోర్టులో అప్పీల్ చేశారు. 'ఫోరం ఫర్ బెటర్ హైదరాబాద్' సంస్థ లేవనెత్తిన అంశాలు, వాళ్లు చేసిన వాదనను సుప్రీం కోర్టు అంగీకరించింది. జంట జలాశయాల చుట్టూ నిర్మాణాలపై కఠిన ఆంక్షలు విధించాలని ఆదేశాలిచ్చింది. అలా తొలుత 1994లో జీవో నెంబర్ 192ను తీసుకొచ్చారు. దానిని 1996లో సవరించి జీవో నెంబర్ 111గా మార్చారు.

**111 జీవో పరిధి, ఆంక్షలు**

జలాశయాలను కలుషితం, కబ్జా కాకుండా కాపాడుకునేందుకు తెచ్చిన ఈ జీవో కింద ఉన్న ప్రాంతమంతా బయో కన్జర్వేషన్ జోన్‌గా ఉంది. దీని ప్రకారం ఉస్మాన్‌సాగర్, హిమాయత్‌సాగర్ జలాశయాల పరిధిలోని లే అవుట్లలో 60 శాతం ఖాళీ స్థలం వదలాలి. గ్రామ కంఠం మినహా మిగిలిన చోట్ల భూమిలో 10 శాతమే నిర్మాణాలు ఉండాలి. మిగతా స్థలమంతా చెట్లు, పంటపొలాలే ఉండాలి. చుట్టుపక్కల క్రిమిసంహారక మందుల వినియోగంపై పరిశీలన ఉండాలి. కట్టడాలు కూడా జీ2 అంతస్తుల కంటే ఎక్కువ ఉండకూడదు లాంటి నిబంధనలు చాలా ఉన్నాయి. జంట జలాశయాల చుట్టూ ఉన్న పలు గ్రామాలు ఈ జీవో పరిధిలోనే ఉన్నాయి. మొత్తం 7 మండలాల్లోని 84 గ్రామాల్లో జీవో నెంబర్ 111 ప్రకారం భూముల వినియోగంపై ఆంక్షలు ఉన్నాయి. శంషాబాద్ మండలంలోని 47 గ్రామాలు, మొయినాబాద్ మండలంలో 20, చేవెళ్ల మండలంలో ఆరు,శంకరపల్లి మండలంలో మూడు, రాజేంద్రనగర్ మండలంలో మూడు, షాబాద్ మండలంలో రెండు, కొత్తూరు మండలంలో ఒక గ్రామంపై ఈ జీవో మేరకు ఆంక్షలు కొనసాగుతున్నాయి. దీంతో, హైదరాబాద్ శివార్లలో భూముల ధరలు ఎంత పెరిగినా, ఈ జీవో అమల్లో ఉన్న గ్రామాల్లో మాత్రం భూముల ధరలు పెరగలేదు. ఆయా గ్రామాలలో భూముల కొనుగోలుకు ఎవరూ ఆసక్తి చూపడం లేదు సరికదా, జీవో గురించి తెలిసి భూములు కొన్నవాళ్లు కూడా అమ్మేసుకున్న పరిస్థితులు ఉన్నాయి. ఆయా గ్రామాల్లో నిర్మాణాల విషయంలోనూ చాలా కఠినమైన నిబంధనలు ఉండడంతో స్థానికులు జీవో వ్యతిరేక పోరాట సమితిగా ఏర్పడ్డారు. ఈ 83 గ్రామాల వారూ రెండుసార్లు ఆ జీవోకు వ్యతిరేకంగా తీర్మానం కూడా చేశారు. పర్యావరణవేత్తలు మాత్రం జీవోను కొనసాగించాలని వాదిస్తున్నారు.

111 జీవో పరిధిలోని ప్రాంత విస్తీర్ణం 538 చదరపు కిలోమీటర్లు. అంటే ఇది దాదాపు జీహెచ్ఎంసీ విస్తీర్ణానికి సమానం. ఈ గ్రామాల్లో 1 లక్షా 32 వేల ఎకరాల భూములున్నాయి. అందులో ప్రభుత్వానికి చెందిన భూములే 18 వేల ఎకరాలకు పైగా ఉన్నాయి. దీంతో హైదరాబాద్ విస్తరణ అవకాశం బాగా పెరుగుతుంది. నగరానికి చేరువలో మరో భాగ్యనగరం పట్టేంత విస్తీర్ణంలో భూములున్నా అలాంటి భూముల్లో వ్యవసాయేతర కార్యకలాపాలు చేపట్టడంపై జీవో 111 ప్రకారం ఆంక్షలున్నాయి. ఇక్కడ వ్యవసాయేతర కార్యకలాపాలపై నిషేధం ఉంది. తీవ్ర చర్చనీయాంశంగా మారిన ఈ 111 జీవోను ఎత్తివేస్తే.. రియల్ ఎస్టేట్, భూములు చేతులు మారడం వంటి అంశాలు పక్కన పెడితే పర్యావరణ పరంగా ఉస్మాన్‌సాగర్, హిమాయత్‌సాగర్ జలాశయాలు అత్యంత కీలకమైనవి. మూసీ ప్రవాహం వరద నియంత్రణ, తాగునీటి సరఫరా, భూగర్భ జల కాలుష్యం పరంగా అనేక రకాలుగా వీటి పరిరక్షణ అత్యంత ముఖ్యం అంటున్నారు పర్యావరణవేత్తలు. వాస్తవానికి హైదరాబాద్ నగరాన్ని కుండపోత వానలు, వరదల నుంచి కాపాడేవి ఈ జలాశయాలే

సుజాత గోపగోని, 6302164068

అని వాదిస్తున్నారు. చుట్టుపక్కల కట్టడాలపై ఆంక్షలు పూర్తిగా ఎత్తివేస్తే వీటి రూపమే మారిపోతుందని, హైదరాబాద్ నగరానికి భద్రత లేకుండా పోతుందని అంటున్నారు.

**తాగునీటి కహానీ**

తొలుత హైదరాబాద్‌లోని ప్రధాన ప్రాంతాలు సహా అన్ని ప్రాంతాలకూ ఈ జలాశయాల నుంచే తాగునీరు సరఫరా జరిగేది. కాలక్రమంలో కొన్ని ప్రాంతాలకు కృష్ణా, గోదావరి నీరు అందుబాటులోకి వచ్చింది. అలాగే మంజీర నీరు కూడా కూడా సరఫరా అవుతోంది. ఇప్పుడు మల్లన్నసాగర్ జలాశయంగా నిర్మించి, గోదావరి నదిమీద నిర్మిం చిన కాళేశ్వరం ప్రాజెక్టు నుంచి నీటిని ఎత్తిపోస్తున్నారు. అయితే, హైదరాబాద్ మహానగరానికి ఒక్క మల్లన్నసాగర్ నుంచి తాగునీరు సరిపోతుందని కేసీఆర్ అంటున్నారు. ఇలా పలు ప్రధాన నదుల నుంచి తాగునీరు అందుబాటులోకి వచ్చిన తర్వాత ఈ జలాశయాల ప్రాధాన్యం కొద్దిగా తగ్గింది.

ఇప్పటికే కృష్ణా, మంజీరా నుంచి నీటి సరఫరా సాగుతున్నప్పటికీ కాళేశ్వరం ప్రాజెక్టు నుంచి తరలిస్తున్న మల్లన్నసాగర్ నీరు హైదరాబాద్ అవసరాలకు సరిపోతుందని కేసీఆర్ చేస్తున్న వాదనను పర్యావరణ వేత్తలు తప్పుబడుతున్నారు. అసలు హైదరాబాద్‌కు ఎంత నీరు కావాలి? రానున్న దశాబ్దాల్లో నీటి లభ్యత ఎలా పెరుగుతుంది? నది నీరు ఎలా వస్తుంది? దానికి ఏర్పాట్లు ఎలా చేస్తారు? లాంటివి అధ్యయనం లేకుండా కేవలం మల్లన్న సాగర్‌ను చూపించి ఈ రెండు చెరువులను నాశనం చేస్తారా? అని పర్యావరణ వేత్తలు ప్రశ్నిస్తున్నారు. ఎలాంటి పరిమితులు లేకుండా జీవోను ఎత్తేస్తే ఈ రెండు చెరువులూ మరో హుస్సేన్ సాగర్‌లా తయారవుతాయని అంటున్నారు.

**రియల్ ఎస్టేట్‌పై తీవ్ర ప్రభావం**

ఈ జీవో పరిధిలోని 84 గ్రామాల్లోని భూములన్నీ ఆంక్షల మధ్య బయో కన్జర్వేషన్ జోన్‌లో ఉన్నాయి. తాజాగా కేబినెట్‌లో బయో కన్జర్వేషన్ జోన్‌ను తొలగించి హెచ్ఎండీఏ నిబంధనల అమలుకు నిర్ణయించడంతో 84 గ్రామాలపై ఉన్న ఆంక్షలు తొలగనున్నాయి. బయో కన్జర్వేషన్ జోన్ మొత్తం వ్యవసాయ కన్జర్వేషన్ జోన్‌గానే పరిగణించనున్నారు. కేబినెట్ నిర్ణయానుసారం త్వరలోనే బయో కన్జర్వేషన్ జోన్‌ను తొలగిస్తూ సీఎల్‌యూకు, నాలా కన్వర్షన్‌కు అవకాశం కల్పిస్తూ ఉత్తర్వులు రానున్నాయి. దాని ప్రకారమే 111 జీవో ఏరియాలోని భూములను భూ యజమానుల విజ్ఞప్తి మేరకు సీఎల్‌యూ కింద రెసిడెన్షియల్, కమర్షియల్, ఇలా కోరుకున్న జోన్లకు మార్పు చేయనున్నారు.

**భూముల అమ్మకంపైనే సర్కారు కన్ను**

సంక్షేమ పథకాల కొనసాగింపు, కొత్త వాటి అమలుకు నిధుల వెసులుబాటు తగ్గిన పరిస్థితుల్లో జీవో 111 రద్దు సర్కారుకు ఓ ఇంధనంలా మారనుందన్న వాదనలు వినిపిస్తున్నాయి. 84 గ్రామాలను జీవో పరిధి నుంచి తప్పించడం ఇందుకు ఒక కారణం కాగా, ప్రభుత్వానికి వేల కోట్ల రాబడి తెచ్చిపెట్టే ప్రభుత్వ భూములు పెద్దఎత్తున ఉండటం మరో కారణమంటున్నారు. పట్టా భూముల లావాదేవీలతో ఖజానాకు వచ్చే రాబడికి దన్నుగా సర్కారు భూములు కాసులు కురిపించే అవకాశాలున్నట్లు అంచనా వేస్తున్నారు.

రాష్ట్రవ్యాప్తంగా భూముల విక్రయాల ద్వారా ఏటా సగటున రూ.10వేలకోట్ల వరకు రాబడి ఉంటుందని ప్రభుత్వం అంచనావేసింది. కానీ, గడిచిన ఆర్థిక సంవత్సరంలో రూ.2వేలకోట్లే వచ్చింది. నగర శివార్లలోని ప్రభుత్వ భూములను హెచ్ఎండీఏ ద్వారా అభివృద్ధి చేసి వేలానికి పెడుతుండగా, వాటి కొనుగోలుకు వ్యాపార సంస్థల నుంచి అంతంత మాత్రమే పోటీ ఉంటోంది. ఆర్థిక జిల్లా పరిధిలో విస్తరిస్తున్న సాఫ్ట్‌వేర్, ఫార్మా తదితర రంగ సంస్థలు ఇతర ప్రాంతాల్లో భూముల కొను గోలుకు పెద్దగా మొగ్గుచూపడం లేదు. ఈ నేపథ్యంలో ఆర్థిక జిల్లాకు ఆనుకుని ఉన్న జీవో 111 పరిధిలోని భూములకు భారీగా గిరాకీ ఉంటుందని అంచనా వేస్తున్నారు. ఇప్పటికే శంషాబాద్, మొయినాబాద్, షాబాద్, చేవెళ్ల, శంకర్‌పల్లి, రాజేంద్రనగర్, కొత్తూరు మండలాల పరిధిలో భూముల ధరలు భారీగా పలుకుతున్నాయి. బహిరంగ మార్కెట్లో ఎకరా పది కోట్లపైనే ఉంటోంది. అసైన్డ్ భూములకూ ఎకరాకు కనీసం అయిదు కోట్ల వరకు పెడుతున్నారు.



హిమాయత్ సాగర్

**ఓఆర్ఆర్ వెంట కాసుల పంట**

జీవో 111 పరిధిలోని మండలాల్లోని 84 గ్రామాలపరిధిలో 31వేలఎకరాల ప్రభుత్వ భూములు ఉండగా, వాటిలో ప్రభుత్వానికి చెందినవే 18,372 ఎకరాలున్నాయి. ఇవి ఎక్కువగా మొయినాబాద్, శంషాబాద్, షాబాద్ మండలాల్లో విస్తరించి ఉన్నాయి. మొయినాబాద్ మండల పరిధిలోని రాష్ట్ర పోలీస్ అకాడమీ నుంచి శంషాబాద్ విమానాశ్రయం వరకు ఓఆర్ఆర్ వెంబడి 18 గ్రామాల పరిధిలో సర్కారు భూములున్నాయి. ప్రస్తుత ధరల ప్రకారం ఇక్కడ ఎకరా ధర ఎంత లేదన్నా 2 కోట్ల రూపాయలకు పైగానే ఉంది. రోడ్లు, డ్రైనేజీ, విద్యుత్ లైన్లు, మౌలిక వసతులు కల్పించి అభివృద్ధి చేస్తే 5 కోట్ల రూపాయలు దాటుతుందని చెబుతు న్నారు. దీంతోపాటు అసైన్డ్, సీలింగ్ భూములు కలిపి 11వేల ఎకరాలకు పైగా అందుబాటులో ఉండటం కలిసి వస్తుందని రెవెన్యూ వర్గాలు అంచనా వేస్తున్నాయి.

**రిజిస్ట్రేషన్లతోనూ ఆదాయం**

జీవో పరిధిలో ఉన్న గ్రామాల్లో లక్ష ఎకరాల్లో పట్టా భూముల్లో లావాదేవీలకు వీలు ఏర్పడుతుంది. ఇప్పటివరకు సాగు అవసరాలకు మాత్రమే ఈ భూముల వినియోగం పరిమితమైంది. జీవో రద్దుతో ఈ ప్రాంతంలో రియల్ ఎస్టేట్ వ్యాపారం, పారిశ్రామికీకరణ పెరిగి వ్యవసాయేతర లావాదేవీలు జోరందుకోనున్నాయి. దీనివల్ల ఎకరా భూమికి స్థానిక మార్కెట్ విలువ ప్రకారం స్టాంపు డ్యూటీతో 12 లక్షలనుంచి 15 లక్షల వరకు రాబడి వచ్చే అవకాశం ఉందని రిజిస్ట్రేషన్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఏడాదికి ఎంత లేదన్నా రూ. 5 వేల కోట్ల వరకు ఆదాయం వస్తుందని అంచనా వేస్తున్నారు.

**లక్షకోట్ల స్కామ్?**

హైదరాబాద్‌లో ప్రభుత్వ భూములన్నీ కొడి గట్టాయి. స్థలాలన్నింటికీ సర్కారు ఎసరు పెట్టింది. భవిష్యత్తులో ప్రభుత్వ భూమి అన్నదే కనిపించకుండా వేలాలు వేసింది. ఇక, హైదరాబాద్ పరిసరాల్లో జీవో 111 పుణ్యమాని కొన్ని భూములు ప్రభుత్వం అధీనంలో ఉన్నాయి. ఈ జీవో రద్దుతో స్థానికంగా కూడా పెద్దగా భూములకు డిమాండ్ లేదు. ఈ పరిస్థితులను ప్రభుత్వం.. ముఖ్యంగా అధికారపార్టీ నాయకులు క్యాష్ చేసుకోవాలనుకుంటున్నారన్న విమర్శలు జోరుగా వినిపిస్తున్నాయి. మరోవైపు.. 111 జీవోరద్దు వెనుక లక్ష కోట్ల రూపాయల స్కామ్ ఉందని విపక్షాలు విమర్శిస్తున్నాయి.

వ్యాసకర్త : సీనియర్ జర్నలిస్ట్



# జగన్ అవినీతి పాలనపై బీ

**రైతాంగాన్ని నిలువునా ముంచేసిన పాలకులు రేషన్ బియ్యాన్ని రీసైక్లింగ్ చేసి వందల కోట్ల రూపాయలు ఆర్జిస్తున్నారని బీజేపీ మండిపడింది. జగనన్న మద్యం షాపుల్లో తీసుకొంటున్న నగదు ఎటు పోతోందని నిలదీసింది. ఇళ్ల స్థలాలకు భూ సేకరణ పేరుతో రూ.వందల కోట్లు దోపిడీ చేసిన వైసీపీ నేతలు. కేంద్రం కేటాయించిన 22 లక్షల గృహాల నిర్మాణంలోనూ పూర్తిగా చేతులెత్తేశారని విమర్శించింది. గ్రామస్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకూ అధికార పార్టీ నేతలు దోచేస్తు న్నారని ఆరోపించింది. వైసీపీ ప్రభుత్వ దోపిడీని తమ శ్రేణులు గుర్తించి ఛార్జిషీట్‌ను దాఖలు చేస్తున్నాయని పేర్కొంది. ఈ అంశాలను ప్రస్తావిస్తూ పోలీసులకు ఫిర్యాదు చేస్తామని తెలిపింది. అలాగే రాష్ట్రంలో నెలకొన్న దారుణ పరిస్థితుల గురించి పార్టీ జాతీయ నాయకత్వానికి, కేంద్ర ప్రభుత్వానికి ఎప్పటి కప్పుడు తెలియజేస్తున్నట్లు వివరించింది.**


వైసీపీ ప్రభుత్వ అక్రమాలపై ఎదురుదాడి చేయాలని భారతీయ జనతా పార్టీ నిర్ణయిం చింది. ప్రజలకు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా మోసం చేస్తున్న జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వంపై పోలీసులకు ఫిర్యాదు చేయాలని మే 19న గన్నవరంలో జరిగిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సమావేశం తీర్మానించింది. వైసీపీ పాలనలో రాష్ట్రంలో ఏ వర్గమూ సంతృప్తిగా లేదని, ప్రజావ్యతిరేక పాలన సాగుతోందని ధ్వజమెత్తింది.

వైసీపీ ప్రభుత్వం నాలుగేళ్లుగా అక్రమాలు, అవినీతికి పాల్పడుతోందంటూ బీజేపీ రాష్ట్రవ్యాప్తంగా ఛార్జిషీట్ కార్యక్రమం చేపట్టింది. 576 మండలాల్లో ఈ కార్యక్రమం నిర్వహించారు. గ్రామ, మండల, నియోజకవర్గం, జిల్లా, రాష్ట్ర స్థాయిలో అధికారపక్ష నేతలు, ప్రజాప్రతినిధులు అవినీతికి పాల్పడుతున్నారంటూ స్థానికులు ఫిర్యాదులు చేశారు. స్థానికంగా పరిష్కారం కాని దీర్ఘకాలిక సమస్యలను బీజేపీ దృష్టికి తెచ్చారు. ఇప్పటివరకు 20,107 మంది ప్రభుత్వంపై ఫిర్యాదు చేశారు. అంతేకాదు, బీజేపీ కార్యకర్తలు, నేతలు కూడా ఆయా ప్రాంతాల్లో చేసిన పరిశీనలలో వైసీపీ నేతల అక్రమాలు ఎన్నింటినో గుర్తించారు. ఈ ఆరోపణలపై స్థానిక పోలీస్ స్టేషన్లలో బీజేపీ ఫిర్యాదు చేయనుంది. అలాగే ఈ ఛార్జిషీట్‌లు అన్నిటినీ పుస్తకం రూపంలో ప్రచురించాలని భావించింది.

**ప్రజల నుంచి ఆరోపణలు**

ఛార్జిషీటు కార్యక్రమంలో భాగంగా అనేక అంశాలు పార్టీ దృష్టికి వచ్చాయి. ఎమ్మెల్యే, మంత్రి, ముఖ్యమంత్రి స్థాయి వరకు అవినీతి జరుగుతోందని ప్రజలు ఆరోపించారు. ఒక పక్క ఇసుక నుంచి మట్టి వరకు అక్రమంగా తవ్వుకుని అమ్మేసుకుంటుంటే, మరోపక్క భూకబ్జాలు పెరిగిపోయాయి. అన్ని జిల్లాల్లో వైసీపీ నేతలు రౌడీయిజంతో చెరువులు, ప్రభుత్వ భూములతో పాటు ప్రైవేటు భూములను ఆక్రమించుకుంటున్నారు. ఆ పార్టీ పెద్దలు ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలోని పెద్దాపురం సమీపంలోని రామేశ్వరం మెట్ట వద్ద భారీ ఎత్తున తవ్వకాలు జరిపి వందల కోట్ల విలువైన మట్టిని తరలించుకుపోతున్నట్లు ఆరోపణలు వచ్చాయి. కడియంలో ప్రకృతి అందాలకు మారుపేరైన వేమగిరి కొండలను చెరువులుగా మార్చారు. ఆవ భూములు, మడ అడవులను విధ్వంసం చేశారు. విశాఖ మన్యంలో రూ. 15 వేల కోట్ల విలువైన బాక్సైట్ దోపిడీకి అధికారపక్షం నేత వైవీ సుబ్బారెడ్డి కుట్ర పన్నారని ఆరోపణ. లేటరైట్ ముసుగులో అడ్డగోలుగా తవ్వకాలకు స్కెచ్ వేశారంటున్నారు. కర్నూలు జిల్లా బనగానపల్లి నియోజకవర్గం రవ్వలకొండను సైతం ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి అక్రమంగా తవ్వకుని రూ. కోట్లు కొల్లకొడుతున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి.

పోలవరం కుడికాలువ ప్రాంతంలో మట్టిని అక్రమంగా తరలిస్తున్నారు. ఉమ్మడి కృష్ణా జిల్లా కొత్తూరు రిజర్వు ఫారెస్టు ప్రాంతంలో కోట్ల విలువైన గ్రావెల్ అక్రమంగా తరలిపోతోంది. కృష్ణా జిల్లా కొండపల్లి కొండ రిజర్వ్ ఫారెస్ట్‌ను సైతం వదలలేదు. అక్కడ స్థానిక శాసనసభ్యుడి అనుచరులు, బంధువులు అక్రమంగా గ్రావెల్ తరలిస్తూ కోట్లు గడిస్తున్నారనేది ఆరోపణ. నెల్లూరు జిల్లాలో పెన్నా నది నుంచి మాజీ మంత్రి అనిల్‌కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో ఇసుకను అక్రమంగా తరలిస్తున్నట్లు ఆరోపణలు వచ్చాయి. సర్వేపల్లి రిజర్వాయర్‌లో మంత్రి కాకాణి గోవర్ధనరెడ్డి అండదండలతో లక్షలాది



**వల్లూరు జయప్రకాష్ నారాయణ**

చైర్మన్,సెంట్రల్ లేబర్ వెల్ఫేర్ బోర్డు, కేంద్ర కార్మిక, ఉపాధి మంత్రిత్వశాఖ



# జేపీ ఛార్జిషీట్

క్యూబిక్ మీటర్ల గ్రావెల్ అమ్ముకున్నట్లు ఆరోపణలున్నాయి. మైనింగ్ మాఫియా ఆగడాలతో వందలాది పొక్లైనర్లతో గ్రావెల్, ఇసుకను తవ్వి టిప్పర్లలో తరలించుకుపోవడంతో వేలాది ఎకరాలకు సాగునీరు అందించే ఆ రిజర్వాయర్ భద్రత ప్రమాదంలో పడింది. వరదలు వస్తున్నా ఇసుక మాఫియా కోసం అన్నమయ్య డ్యాం గేట్లు తెరవకపోవడం వల్ల గేట్లు కొట్టుకుపోయి పదుల సంఖ్యలో గ్రామాలు వరదనీటిలో మునిగిపోతున్నాయి. కుప్పం శాంతిపురం అటవీభూముల్లో గల ఓ కొండను తవ్వుతూ పెద్దిరెడ్డి, ఆయన అనుచరులు అక్రమ మైనింగ్ ద్వారా వందలకోట్లు కొల్లగొడుతున్నారు.

**టిడ్కో ఇళ్లు ఎందుకు పంపిణీ చేయలేదు?**


టిడ్కో ఇళ్ల నిర్మాణం, పంపిణీలో అలసత్వంపై కూడా బీజేపీ కార్యవర్గం మండిపడింది. 20 లక్షల ఇళ్ల నిర్మాణానికి కేంద్రప్రభుత్వం ఇచ్చిన నిధులను దారి మళ్లించారని ఆరోపించింది. టిడ్కో ఇళ్ల కోసం ఒక ఇంటికి 1.80 లక్షల చొప్పున 9 వేల కోట్లు కేంద్రం ఇస్తే వైసీపీ ప్రభుత్వం పేదలకు ఒక్క ఇల్లు కూడా ఇవ్వలేదని ఆగ్రహం వ్యక్తంచేసింది. పైగా భూముల కొనుగోళ్లలో గోల్ మాల్ చేశారని, రూ. ఆరు లక్షలు విలువచేసే ఎకరం భూమిని రూ.18 లక్షలకు, రూ. పది లక్షలు విలువ గల స్థలాలు రూ. 30 లక్షలకు కొన్నారని ఆరోపించింది. ఎనభై, తొంభై శాతం పూర్తి అయిన టిడ్కో ఇళ్లు కూడా ఇవ్వలేకపోయారని, వాటిని వెంటనే పూర్తిచేసి లబ్ధిదారులకు పంపిణీ చేయాలని డిమాండ్ చేసింది.

**పాలకులా - వ్యాపారులా**

నాలుగేళ్ల వైసీపీ ప్రభుత్వ తీరును పరిశీలిస్తే పాలన ముసుగులో వ్యాపారం జరుగుతోందని బీజేపీ నాయకులు ఆరోపించారు. రాష్ట్రంలో ప్రతి గ్రామం నుంచి జిల్లా స్థాయి వరకు సమస్యలున్నా వేటినీ ప్రభుత్వం పట్టించుకోలేదు. ధ్వంసమైన రోడ్లను కొత్తగా నిర్మించడం అటుంచి మరమ్మతులు కూడా చేయలేదు. పాత పనులకు బిల్లులు చెల్లించకపోవడంతో కొత్త పనులు చేసేందుకు కాంట్రాక్టర్లు ముందుకు రావడం లేదు. పలు మున్సిపాలిటీలు, పంచాయతీల్లో రోడ్లు దారుణమైన పరిస్థితుల్లో ఉన్నాయి. గత ప్రభుత్వ హయాంలో చేపట్టిన పనులు ఇప్పటికీ పూర్తికాక అలాగే ఉండిపోవడం ప్రతి పట్టణంలో కనిపిస్తుంది. ప్రభుత్వం పాలనపై దృష్టిపెట్టక సొంత వ్యాపారం చేసుకుంటూ రెండు చేతులా డబ్బును పోగేసుకుంటున్నట్లు ప్రజలు ఫిర్యాదులు చేశారు. ఇసుక, మద్యం అమ్మకాల విషయంలో జరిగే అవినీతిని ప్రజలు ఈసడించుకుంటున్నారు. ఇసుకకు గత ప్రభుత్వ హయాంలో కన్నా నాలుగింతల డబ్బు వసూలు చేస్తున్నారు. ఇక మద్యం పాలసీ పేరుతో ప్రభుత్వమే అమ్మకాలు చేపట్టింది. మద్యం వ్యాపారం మొత్తం ప్రభుత్వ పెద్దల గుప్పిట్లోనే ఉంది.

**రైతు వ్యతిరేక ప్రభుత్వం**

జగన్ ప్రభుత్వం రైతులకు వ్యతిరేకంగా పనిచేస్తోందని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో పలువురు నేతలు ఆరోపించారు. రైతుభరోసా కింద నగదు సాయాన్ని సగానికి తగ్గించి, కేంద్రం ఇచ్చే నిధులతో కలిపి ఇస్తున్నారు. రైతులకు సబ్సిడీలు తీసేశారు. వ్యవసాయ పనిముట్లు పంపిణీ చేయలేదు. ఏనాడూ ధాన్యానికి గిట్టుబాటు ధర ఇవ్వలేదు. తీసుకున్న ధాన్యానికి సకాలంలో డబ్బు చెల్లించలేదు. ప్రకృతి విపత్తులతో రైతులు నష్టపోయినప్పుడు సకాలంలో స్పందించ లేదు. ఇటీవల వచ్చిన వరదలు, భారీ వర్షాలకు దెబ్బతిన్న పంటలకు బీమా సొమ్ము సకాలంలో చెల్లించకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యమంత్రి తనకేమీ పట్టనట్టు వ్యవహరిస్తున్నారు. మిర్చి పంట నీళ్లపాలై, ఇతర పంటలు పొలాల్లోనే కుళ్లి, మగ్గిపోతుంటే.. మంత్రులు ప్రతిపక్ష నేతల్ని తిడుతూ కాలక్షేపం చేస్తున్నారని, అధికార యంత్రాంగం రైతుల ముఖం కూడా చూడటం లేదని బీజేపీ నేతలు ఆరోపించారు. ధాన్యం తరలింపునకు రైతులకు కనీసం సంచులను కూడా ఇవ్వడం లేదు. ప్రభుత్వం రైతులను మోసగిస్తూ, మిల్లర్లకు కొమ్ము కాస్తోంది. రైతు భరోసా కేంద్రాలు.. రైతు దోపిడీ కేంద్రాలుగా మారాయని విమర్శించారు. పార్టీ మేనిఫెస్టోలో పెట్టిన రూ.2వేల కోట్ల ప్రకృతి విపత్తుల సహాయనిధి, రూ.3వేల కోట్ల ధరల స్థిరీకరణ నిధి ఏమైందో జగన్ సమాధానం చెప్పాలని బీజేపీ డిమాండ్ చేసింది. ఉద్యోగులకు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు పరిష్కరించకపోగా జీతాలు కూడా విడతల వారీగా ఇస్తుండటంతో వారంతా కార్మిక నాయకులుగా మారిపోయి ఆందోళనలు చేస్తున్నారు. జీతాలు లేవని ఆవేదన వెలిబుచ్చుతున్నారు. ★



# ఆదర్శప్రాయమైన అనుజుడు భరతుడు



భరతుడు దశరథుని మూడవ కుమారుడు. అతని తల్లి కైకేయి. పెద్ద అన్న రాముడంటే అతనికి అమితమైన గౌరవం, ప్రేమ. అతని నిష్కల్మషమైన భ్రాతృ భక్తి అందరికీ ఆదర్శనీయం. జనకుడు సీతాదేవిని శ్రీరామునికిచ్చి వివాహం చేసినప్పుడే ఆయన సోదరుడే తన కుమార్తె మాండవిని భరతునికిచ్చి వివాహం చేశాడు. ఆ తర్వాత భరత శతృఘ్నులు మేనమామ ఇంటికి వెళ్లి పోయారు. దశరథ మహారాజు పెద్దకుమారుడు శ్రీరామునికి యువరాజ్య పట్టాభిషేకం జరపాలని నిశ్చయించే సమయానికి భరతుడు అయోధ్యలో లేడు. అయితే కైకేయి తన కుమారుడికి పట్టాభిషేకం జరిపించాలని పట్టుపట్టింది. అలాగే రాముడు అరణ్యావాసం చేయాలని కోరింది. ఆమెకు ఇచ్చిన మాటను నెరవేర్చక తప్పని స్థితిలో దశరథుడు తలవంచాడు. పితృవాక్య పరిపాలకుడై అడవులకేగాడు రాముడు.

రాముడి వియోగ దుఃఖంతో దశరథుడు ప్రాణాలొదిలి సమాచారంతో భరత శతృఘ్నులు అయోధ్యకు వచ్చారు. భరతుడు తన పట్టాభిషేకానికి సంతోష పడలేదు. తండ్రి మరణానికీ, అన్న అరణ్యవాసానికీ తల్లి కైకేయినే నిందించాడు. తండ్రికి దహన సంస్కారాలు చేసి, అన్న రామయ్యని వెదుకు లాడుతూ బయలుదేరాడు భరతుడు.

ఆయన గంగానదిని సమీపించడాన్ని చూచిన గుహుడు, అతను శ్రీరామునితో యుద్ధానికే వెళుతున్నాడని అనుకున్నాడు. దాంతో నదిని దాటనీయనని చెప్పాడు. శ్రీరాముడిని తిరిగి అయోధ్యకు తీసుకెళ్లాడానికే వచ్చానని భరతుడు చెప్పడంతో దారి విడిచాడు.

సైన్యసమేతంగా వస్తున్న భరతుణ్ణి దూరం నుంచే గమనించిన లక్ష్మణుడు, 'అన్నా! మనం ప్రాణాలతో ఉండడం చూడలేని భరతుడు మనల్ని చంపడానికి సైన్యంతో వస్తున్నాడు. వారితో పోరాటానికి నేను సిద్ధంగా ఉన్నాను. ఈసారి వీణ్ణి వదిలిపెట్టను!' అన్నాడు. దానికి రాముడు, 'లక్ష్మణా! నా తమ్ముడివై ఉండి కూడా ఇటువంటి మాటలు ఎలా పలుక గలుగుతున్నావు? భరతుడు ఉత్తముడు. కలలో కూడా మనకు హాని తల పెట్టడు.

మనల్ని అయోధ్యకు తీసుకు వెళ్లడానికే వస్తు న్నాడు' అనడంతో శ్రీ రాముని విశాల హృద

# పత్యానికి, వాతరోగాలకు 'ఉచ్చింత'

❈ 'మొక్క'బడి ❈

ఉచ్చింత మొక్క అనేది తీగ జాతికి చెందినది. దీనిని ఉస్థి తీగ, ఉస్తి ఆకు, ముళ్ల ముష్టి, శుద్ర బ్రహ్మణి అని పిలుస్తారు. ఈ ఆకును ఉచ్చింత ఆకు అని కూడా పిలుస్తారు. దీనిని ప్రత్యేకంగా పెంచరు. ఇది డొంకల్లో స్వభావ సిద్ధంగా పొదగా అల్లుకొని పెరుగుతుంది. ఉస్తి ఆకులు, కాయల మీద ముళ్లు ఉంటాయి. ఉస్తి కూర మిక్కిలి పథ్యకరమైంది.

ఈ మొక్కలో చాలా ఔషధ గుణాలు ఉన్నాయి.. ఉచ్చింత మొక్క ఎటువంటి ఆరోగ్య ప్రయోజనాలు చేకూరుస్తుందో తెలుసుకుందాం..!!

ఉస్తి ఆకు శ్లేష్మ వాతాన్ని తగ్గించడంలో పేరు మోసింది. అందువల్ల ఈ ఆకుకూరను బాలింతలకు పెడతారు. గర్భవాతాన్ని హరించి బాలింతలకు బాగా మేలు చేస్తుంది. బాగా చేదుగా ఉండే ఈ కూర నులిపురుగులను చంపుతుంది. అరుచిని పోగొట్టుతుంది. బుద్ధికి బలాన్ని కలిగిస్తుంది. వెక్కిళ్ళను అరికడుతుంది. ఈ కాయలను దంచి మూకుట్లో వేసి మసిలా చేసుకుని, దానిని పిప్పళ్ల పొడితో సమాన మోతాదులో ఒక స్పూన్ తేనె కలిపి తీసుకుంటే ఎంతటి దగ్గయినా రెండు రోజుల్లో తగ్గుతుంది.

ఇది జలుబు, జ్వరం, ఆస్తమాలను తగ్గిస్తుంది. ఈ తీగ ఆకులలో క్యాన్సర్ నివారణ గుణాలు ఉన్నాయి. కాలేయ, ఊపిరితిత్తుల సమస్యలతో బాధపడేవారు ఈ మొక్క ఆకులు కూరగా వండుకుని తీసుకోవాలి. ఈ కూర తినడం వల్ల శరీరంలో రక్త ప్రసరణ సక్రమంగా సాఫీగా జరిగేలా చేస్తుంది.

కాల్షియం లోపంతో బాధపడుతున్న వారికి ఈ ఆకు కూరతో మెరుగైన ఫలితాలు కనిపిస్తాయి. మలబద్ధకాన్ని నివారిస్తుంది.

నాడీ వ్యవస్థను మెరుగుపరుస్తుంది. జ్ఞాపకశక్తిని పెంపొందిస్తుంది. అల్జీమర్స్‌ను తగ్గిస్తుంది. పొలం గట్లమీద లేదా చెరువు గట్ల మీద ఉండే చెట్లకు

**దోర్బల పూర్ణిమాస్వాతి**

యాన్ని అర్థం చేసుకున్న లక్ష్మణుడు సిగ్గుతో తల వంచు కున్నాడు.

భరతుడు సైన్యాన్ని దూరంగా నిలిపి, శతృఘ్నునితో కలిసి, తల్లులను వెంటబెట్టుకుని రామలక్ష్మణులున్న పర్ణశాలకు చేరి వారికి ప్రణామం చేశాడు. రాముడు వనవాసానికి వచ్చిన తరువాత జరిగిన విషయాలన్నీ చెప్పాడు. 'అన్నా! నా తల్లి చేసిన పాపానికి నా మీద కోపం చూపించ వద్దు. రాజ్యాన్ని పాలించే అర్హత నాకు లేదు. దయచేసి నీవు అయోధ్యకు తిరిగిరా! లేకపోతే నేనిక్కడే ప్రాణాలు విడుస్తాను' అని ప్రార్థించాడు.

రాముడు, 'ఇది ఏమిటి భరతా! మన వంశాచారాలు పాటించకుండా మాట్లాడుతున్నావు. నా వంటివాడే తండ్రి మాట వినకపోతే, ప్రజలకు ఆదర్శంగా ఎవరు నిలుస్తారు? నేను ఇట్టే వనవాసం పూర్తి చేసుకుని తిరిగి వస్తాను. నీవు అయోధ్యవాసుల సంక్షేమాన్ని చూడు! అని సమాధానం చెప్పాడు.

చివరకు భరతుడు తనకు బదులు రాముని పాదుకలకు పట్టాభిషేకం చేసి, రాముడు తిరిగి వచ్చేవరకు మాత్రమే పరిపాలించడానికి ఒప్పుకున్నాడు. త్రికరణ శుద్ధిగా ఆ మాటను నిలబెట్టుకున్నాడు. రాజ్యభోగాలు అనుభవించే అవకాశం ఉన్నా, అన్నింటినీ వదులుకుని అన్నగారిలా తాను కూడా నార దుస్తులు ధరించి, కటికనేలపై నిద్రిస్తూ నిరాడంబర జీవితం గడిపాడు.

రాముడు రావణుణ్ణి సంహరించి పదునాలుగేళ్ళ తరువాత తిరిగి అయోధ్యకు వచ్చేటప్పుడు భరతుడికి తాను రావడం ఇష్టమో కాదో కనిపెట్టమంటూ హనుమను పంపాడు. హనుమంతుడు భరతుణ్ణి కలుసుకుని, అతడి వైఖరిని నిశితంగా పరిశీలించి, తిరిగివెళ్లి రాముడితో, 'ప్రభూ! భరతుడు మీకోసం వేయికళ్ళతో ఎదురుచూస్తున్నాడు! అతడిలో రాజ్యకాంక్ష అణువంతైనా లేదు!' అని విన్నవించాడు. శ్రీరాముడు ఎంతో సంతోషించాడు. అందువల్లనే 'భరతో మహాత్మా' అని అంటారు. రాముడి తమ్ముడైన భరతుడు ప్రపంచానికే ఆదర్శప్రాయుడు. లక్ష్మణుని మరణానంతరం రామునితో ఉండి చివరకు సరయూ నదికి వెళ్లి తనువు చాలించాడు భరతుడు.


భరతుడి కాలంలో కూడా పరిపాలన బాగా జరిగింది. వర్షాలు విస్తారంగా కురిశాయి. ముక్కారు పంటలు పండాయి. రాజ్యం సుభిక్షంగా ఉంది. దానిని రాముడు కొనసాగించాడు.

తన సమర్థతతో మరింత బాగా పాలించాడు. ధర్మం నాలుగు పాదాలా నడిచింది. విష్ణుమూర్తి శంకుచక్రాలే భరత శతృఘ్నులని పెద్దలు చెబుతారు. ★



అల్లుకుని, చిన్న ఆకుపచ్చ వంగ పిందెల్లా ఉండే ఉస్తికాయల సహా ఈ తీగను తెంపి లేదా ఉస్తి కాయలను ఎండబెట్టి విత్తనాలు తెంపి ఇంటి పెరట్లో నాటితే వైద్యానికి పనికివస్తుంది. ★





# ఇచ్చిపుచ్చుకోవడం

అది ఒక బౌద్ధ మఠం. అక్కడి గురువు ఆందోళనలో ఉన్నాడు. ఒకానొకప్పుడు ఆ మఠం ఎంతో గొప్పగా విలసిల్లుతుండేది. ప్రస్తుతం ఆ మఠం గురించి ఎవరూ చెప్పుకోవడమే లేదు. దాని స్థాయి తగ్గి అట్టడుగుకి పడిపోయింది. ఆ స్థితి ఆయన ఆందోళనకు ప్రధాన కారణం.

మఠంలోనే భిక్షువులు ఒకర్నొకరు గౌరవించుకోవడం లేదు. ఎవరిష్టమొచ్చినట్టు వాళ్లు ప్రవర్తిస్తున్నారు. మఠంలోని స్థితిగతులు ఆయన మనసుని నొప్పిస్తున్నాయి.

ఒకరోజు ఆయన తనకన్నా సమర్థుడైన గురువు కోసం వెతుక్కుంటూ బయలుదేరారు. ఆయనను కలిసి తన సమస్యను చెప్పుకున్నారు. ఆ గురువు కాస్సేపు ఆలోచించి 'మీ మఠంలో బుద్ధుడే వచ్చి ఉంటున్నారు. మీరెవరూ ఆయనను పట్టించుకోలేదు. ఆయనను నిర్లక్ష్యం చేశారు. ఇవ్వవలసిన గౌరవాన్ని ఇవ్వలేదు. మరి అటువంటప్పుడు మఠం స్థాయి దిగజారదా?' అని ప్రశ్నించారు.

ఆయన మాటలు విన్న మఠం గురువు కిమ్మనక మఠం చేరుకున్నారు.

అక్కడున్న భిక్షువులకు విషయమంతా చెప్పారు. అందరికీ ఆశ్చర్యమేసింది.

ఆ క్షణం నుంచి తన పక్కవారే బుద్ధుడేమో అనుకుని పరస్పరం వినయ విధేయతలతో మెలిగారు. వారి ప్రవర్తనలో పెనుమార్పు. ఐకమత్యం పెరిగింది. నిర్లక్ష్య ధోరణి కించిత్ కూడా లేదు. ఈ ఊహాతీత మార్పుతో కాలక్రమంలో ఆ మఠానికి పూర్వపు వైభవం వచ్చేసింది.

ఇచ్చి పుచ్చుకోవడమన్నది అతి ముఖ్యమైన కిటుకంటే ఇదే మరి! ★

ఆశ్చర్యంగా చూస్తున్నాడు.

"నేను రాలేకపోతున్నాను అంటే ఆయన మిమ్మల్ని ఏమీ అనరు కదా! ఇలాంటి పనులు ఇష్టంతో చేయాలి. బలవంతంగా కాదు" అంది హారిక.

రిత్విక్ మాట్లాడకుండా తలూపాడు.

అప్పటి నుంచి చకచక పనులు చేస్తున్నాడు. ముందు పాస్‌పోర్ట్ రెన్యూవల్‌కి డేట్ తీసుకున్నాడు. సీరియల్ వారికి ఫోన్‌చేసి 'నేను చేయలేకపోతున్నాను' అన్నాడు. అప్పుడే ఓ సినీ దర్శకుడు కాబోతున్న యువకుడి ఫోన్...

"రిత్విక్ గారూ... మనం ఓ సినిమాకి కలిసి పనిచేయబోతున్నాం".

"ఏ సినిమా బాబూ?"

"పిల్లల సినిమా. ఓ ప్రముఖుడు మనల్ని కలవాలనుకుంటున్నారు. ఆయన ఓ కథ చెబుతారు. మనం ఓ పది రోజులు స్క్రీన్ ప్లే రాసుకుంటాం. అది ఫైనల్ అయ్యాక మీరు డైలాగ్స్ రాసుకోవచ్చు".

రిత్విక్ మాట్లాడలేకపోయాడు.

"ఏంటి సైలెంట్ అయ్యారు? ఇది ఆయన డ్రీమ్ ప్రాజెక్ట్. మీరు పిల్లల కోసం ఎన్నో రచనలు చేసారు. మీరు కథ-మాటలు అందించిన టెలీఫిల్మ్స్ నేను చూసాను. ఈ సినిమాలో తన మనవడ్ని చూసుకోవాలని తాతగారు ముచ్చటపడుతున్నారు. నేను మీ పేరు చెప్పాను. ఇంతకు ముందు మనం కలిసి పని చేయాలనుకున్నాం. కుదరలేదు. ఆయనే నిర్మాత. అందుకని ఆర్థిక సమస్యలు వుండవు. ఇది మనకు మంచి అవకాశం".

"నేను కాదనటం లేదు. అదేంటో... వస్తే అన్ని అవకాశాలూ ఒకేసారి మీద పడిపోతాయి. నిన్నటి దాకా నేను ఖాళీగా వున్నాను. ఇప్పుడు సీరియల్, సినిమా అంటున్నారు. ఇంతకు ముందు ఓ సినిమాకి సగం వరకు పని చేసాం. ఇప్పుడు వాళ్లు కూడా వస్తాం అంటున్నారు".

"మనకి పది రోజులు చాలు రిత్విక్ గారూ..."

"ఏమీ అనుకోవద్దు. నేను ఆరునెలలు హైదరాబాద్‌లో వుండటం లేదు. మీరు ఇస్తున్న అవకాశం వినియోగించుకోలేకపోతున్నాను. సారీ".

"ఎబ్రాడ్ వెళ్తున్నారా?"

"అలాంటిదే". అతను నిట్టూర్చి అన్నాడు.

"మంచిది. మీరు ఎక్కడున్నా నేను వాట్సప్ కాల్ చేస్తాను. అప్పుడు బిజీగా వుంటే తర్వాత చేయండి. నేను ఫోన్‌లో మీకు కథ చెబుతాను. అలాగే సినాప్సిస్ పంపిస్తాను. మనం చర్చించుకోవచ్చు. ఈ సినిమాకి మీ కంట్రిబ్యూషన్ ఏదొక రూపంలో వుండాలని నా కోరిక".


"అలాగే చేద్దాం" అన్నాడు రిత్విక్.

అదే సమయంలో అతని వాట్సాప్‌కి ఎవరో మెసేజ్ పంపారు.

అమెరికా తెలుగు సంఘం వారు నవలల పోటీ పెట్టారు. ఒక నవల మాత్రం తీసుకుంటారు. బహుమతి రెండు లక్షలు.

రిత్విక్‌కి నవ్వు వచ్చింది.

చివరి తేదీ ఎప్పుడని చూసాడు. ఇంకా



ఎండివై రామమూర్తి స్మారక నవలల పోటీలో ద్వితీయ బహుమతి పొందిన రచన

2



# మహా సంకల్పం



రెండున్నర నెలలు వుంది.

*　*　*

రాత్రి హారిక గదిలోకి వచ్చేసరికి రిత్విక్ రాసుకుంటున్నాడు.

దగ్గరకు వెళ్లింది.

అతను డైరీ రాస్తున్నాడు.

రిత్విక్ జీవితంలో డైరీ ఓ భాగం.


ఆమె మాట్లాడకుండా ఓ పుస్తకం అందుకుని చదువుతోంది.

అతను రాస్తున్నాడు తదేకంగా!

చిన్నతనం నుంచి జీవితం నాతో ఆడుకుంటూనే వుంది. ఎప్పటికప్పుడు క్రాస్‌రోడ్స్‌లో నిలబడటమే. ఓ అవకాశం వచ్చిన సమయంలోనే మూడు నాలుగు అవకాశాలు వస్తాయి. ఏం చేయాలో తోచదు. అవన్నీ నిలబడేవి కూడా కాదు. అలా అని తిరస్కరించలేను.

ఇంటర్ మీడియట్ మాత్రం చదివిన నేను ప్రైవేట్‌గా డిగ్రీ చేయాలను కున్నప్పుడు ఇలానే పోటీలు.. పోటీలు. చదువుకోవాలా? కథలు రాయాలా?

రచనే ఎప్పుడూ నన్ను లొంగదీసుకుంది. రాయటం వరకు నా కర్తవ్యం. వాటికి బహుమతులు వస్తాయా? సాధారణ ప్రచురణకు కూడా తీసుకోరా! ఇలాంటివి నాకు అనవసరం. అప్పుడప్పుడూ అనిపిస్తుంది. ఇంత ఒత్తిడిలో రాయటం అవసరమా? స్వేచ్ఛగా, హాయిగా, హృదయంతో రాయవలసిన వాటిని ఇలానా రాయటం! ఇందులో నా ఆత్మ వుందా? ఒత్తిడిలోనే నువ్వు బాగా రాస్తావు అంటారు కొందరు. నీ పేరు లేకపోయినా నీ రచనను గుర్తుపట్టవచ్చు అంటారు ఇంకొందరు.



పి. చంద్రశేఖర ఆజాద్

రచయితగా మారాక ఒక్క రచనయినా పది మంది బాగుంది అనే స్థాయిలో చేయాలి కదా! అలాంటిది నా నుండి వచ్చిందా? నాకు అలా అనిపించ లేదు. రచనలు చేస్తున్నప్పుడు నాలో నేను నవ్వుకున్న, ఏడ్చిన సందర్భాలు ఎన్నో వున్నాయి. అవన్నీ ఆ నాటి వాన చినుకులు.

అప్పుడు ఫోన్ మోగింది. గోవింద్ బుద్ధ!

"సర్" అన్నాడు వినయంగా.

"నిర్ణయం తీసుకున్నావా? నువ్వు వస్తున్నావా?"

"తప్పకుండా వస్తాను సర్".

"నిన్ను నేను బలవంతం చేస్తున్నానా? నీ అవకాశాల్ని నేను బ్రేక్ చేస్తున్నానా రిత్విక్".

"నేను అలా అనుకోను సర్. నన్ను వేధిస్తున్నది ఒకటే".

అవతల నుండి గోవింద్ మౌనం.

"నన్ను ఎందుకు పిలుస్తున్నారో తెలియదు. ఈ మధ్య కాలంలో నా రచనలు కనీస ప్రచురణకు కూడా నోచుకోవటం లేదు. బహుశా నేను పాతబడి వుంటాను. కొత్త తరం ఆలోచనలకు తగిన రీతిలో నా రచనలు వుండకపోవచ్చు".

అప్పటికీ ఆయన మాట్లాడలేదు.

"అందుకని భయపడుతున్నాను. మీ అంచనాలకు తగినట్లు నేను వుండక పోవచ్చు. మీరు డిసప్పాయింట్ అవుతారు".

అదే మౌనం.

"అంతే సర్. నా అవకాశాలను మీరు బ్రేక్ చేయటం కాదు. నేను ఈ రంగంలోకి వచ్చే ముందు మీరు ఓ ఆఫర్ యిచ్చారు. నేను నీ వెనక వుంటానన్నారు. అది కూడా పరాజయాలు నన్ను పలకరిస్తే. అలాంటి ధైర్యం నాకు ఎవరూ ఇవ్వలేదు సర్. ఇప్పుడిక్కడ నాకు గెలుపు లేదు. అలాగని ఓటమి కూడా లేదు".

"ఎప్పుడు వస్తున్నావు" అన్నాడు గోవింద్.

కొద్ది క్షణాల తర్వాత అన్నాడు రిత్విక్.

"పాస్‌పోర్ట్ రాగానే".

"పాస్‌పోర్ట్ ఆఫీస్‌లో పని అవగానే

బయలుదేరు. అది మెల్లగా వస్తుంది. అవసరం అనుకుంటే ఇంటి నుండి కొరియర్‌లో పంపిస్తారు. లేదంటే మా వాళ్లు కలెక్ట్ చేసుకుంటారు".

"అలాగే సర్".

"బయలుదేరే ముందు ఫోన్ చెయ్యి రిత్విక్" అని గోవింద బుద్ధ ఫోన్ కట్ చేశాడు.

"నిర్ణయం అయిపోయింది కదా! ఇంక ప్రశాంతంగా నిద్రపోండి" అంది హారిక. చిన్నగా తలూపాడు. తర్వాత డైరీ పూర్తి చేసి చివరి వాక్యం రాసుకున్నాడు.

"ఐ విల్ బి విత్ యు అని గోవింద బుద్ధ అన్నారు. ఇంతకు ముందే కాదు ఇక నుండి నా వెనకాల, నా పక్కన వుండేది హారిక కూడా".

డైరీ మూసాడు.

* * *

ఆ ఉదయం...

రిత్విక్ సూట్ కేస్ సర్దుకుంటున్నాడు. ఇంకా బ్యాగ్ కూడా వుంది. చివరిగా డైరీ వుంచాక లాక్ చేసింది హారిక.

అదే సమయంలో ముక్కులకి మట్టివాసన తగిలింది. బాల్కనీలోకి వెళ్లాడు.

వాన చినుకులు... ఈనాటి వాన చినుకులు.

రెండు చేతులూ చాచాడు. చిన్న చిన్న చుక్కలు అలా చేతుల మీద పడి క్షణకాలం మెరిసి శరీరంలోకి ఇంకిపోతున్న భావన. పరుగులు తీసుకుంటూ కిందకు వెళ్లి తడిచిపోవాలన్న కోరిక. అప్పుడు డోర్ బెల్ మోగింది.

"కారు వచ్చేసిందా!" అనుకున్నాడు.

తలుపు తీసిన హారిక ఆశ్చర్యంతో చూస్తోంది.

ఎదురుగా గోవింద్ బుద్ధ!

గుర్తు పట్టి "లోపలకు రండి" అంది

"హారిక" అని పరిచయం చేయబోతుంటే...
"నీ నవలను ఈ అమ్మాయికి అంకితం చేసావు. నాకు గుర్తుంది" అన్నాడు గోవింద్.
"మనుషులకు విజయాలు అకారణంగా రావు. రాత్రికి రాత్రి వచ్చే విజయాలు అలానే అదృశ్యం అవుతాయి" అనిపించింది రిత్విక్‌కి.
"కాఫీ తీసుకువస్తాను" అంది హారిక.
"ఇప్పుడేం వద్దు. నేను నిన్ను చూడటానికి వచ్చాను హారికా. ఎప్పటి నుండో మీ ఇంటికి రావాలని వుండేది. మీ ఇద్దరు అబ్బాయిల పెళ్లికి రిత్విక్ నాకు శుభలేఖలు పంపించాడు. నేను గ్రీటింగ్స్ మాత్రం పంపగలిగాను".



కంగారుగా. ఆ మాటలు విని రిత్విక్ హాల్లోకి వచ్చి ఆయన్ని చూసాడు. అప్రయత్నంగా ఆయన పాదాలకు నమస్కరించాడు.

"హారిక" అని పరిచయం చేయబోతుంటే...

"నీ నవలను ఈ అమ్మాయికి అంకితం చేసావు. నాకు గుర్తుంది" అన్నాడు గోవింద్.

"మనుషులకు విజయాలు అకారణంగా రావు. రాత్రికి రాత్రి వచ్చే విజయాలు అలానే అదృశ్యం అవుతాయి" అనిపించింది రిత్విక్‌కి.

"కాఫీ తీసుకువస్తాను" అంది హారిక.

"ఇప్పుడేం వద్దు. నేను నిన్ను చూడటానికి వచ్చాను హారికా. ఎప్పటి నుండో మీ ఇంటికి రావాలని వుండేది. మీ ఇద్దరు అబ్బాయిల పెళ్లికి రిత్విక్ నాకు శుభలేఖలు పంపించాడు. నేను గ్రీటింగ్స్ మాత్రం పంపగలిగాను".

హారిక, రిత్విక్ ఒకరి నొకరు చూసుకుంటున్నారు.

"అమ్మాయి... కొన్ని నెలలు నువ్వు మాకు సహకరించాలి".

"తప్పకుండానండి" అంది.

"బయలుదేరదామా రిత్విక్" అన్నాడు గోవింద్ బుద్ధ.

* * *

వాన చినుకల మధ్య కారు విజయవాడకి పరుగులు తీస్తోంది.

ఇద్దరూ కారు వెనకాల కూర్చున్నారు.

ఎవరూ మాట్లాడుకోవటం లేదు.

గోవింద్ మెల్లగా నిద్రలోకి జారిపోయాడు. క్రమంగా గురక వినిపిస్తోంది. అప్పుడు తిరిగి రిత్విక్‌లో ఆయన గురించిన ఆలోచనలు.

మొదటి రచన ప్రచురించినప్పుడు, అది పత్రికలో చూసుకుంటున్నప్పటి మధుర క్షణాలను ఎవరూ మరిచిపోలేరు. రిత్విక్ తొలి రచనను ప్రచురించింది గోవింద్ కాదు. ఆ పత్రికలో కథ రావాలని ఎంతో తపన. అలాంటిది ఓ ప్రయోగాత్మక రచనను సీరియల్‌గా ప్రచురించారు. అప్పుడు పర్వతాన్ని అధిరోహించిన భావనే కలిగింది. ఆ తర్వాత అనేకమైన మధురానుభూతులు. అవన్నీ వరసగా కళ్ల ముందు కదిలివెళ్తున్నాయి.

ఇప్పటి ప్రయాణం మాత్రం ఊహకు అందనిది!

అసలు ఎందుకో కూడా తెలియదు.

కారు సడన్‌గా ఆగింది.


ఉలిక్కిపడి లేచాడు గోవింద్.

రోడ్డుకి అడ్డంగా ఓ పశువు పరుగుతీసుకుంటూ వెళ్లింది.

"భయపడ్డావా?" రిత్విక్‌ని అడిగాడు.

"ప్రయాణాల్లో ఇలాంటివి సహజం. కాస్త భయం. నా గురించే కాదు" అన్నాడు.

"ఎయిర్ బ్యాగ్స్ వున్నాయి. అయినా అవి ఒక్కోసారి తెరుచుకోవు. అది ఎంత ఖరీదయిన కారయినా. దాన్ని డెస్టినీ అంటారు. కర్మ అంటారు. భగవంతుడు నుదుటి మీద ముందే రాసి వున్నాడు అనుకుంటారు. అవునా?"



"మనుషులు పోయాక ఎవరేం అనుకున్నా తిరిగి రారు కదా సార్" అన్నాడు రిత్విక్.

నిశ్శబ్దం.

మళ్లీ కారు పరుగులు తీస్తోంది.

ఆయన అక్కడున్న ఏపిల్ అందుకుని రిత్విక్‌కి యిచ్చాడు.

"వద్దు సార్".

అప్పుడు నైఫ్ తీసుకుని నాలుగు ముక్కలు చేసాడు. రెండు ముక్కలు రిత్విక్‌కి యిచ్చాడు.

"మీ పిల్లలు ఎలా వున్నారు రిత్విక్".

"బాగున్నారు. ఎవరి ఉద్యోగాలు వారు చేసుకుంటున్నారు".

"నీకు డబ్బులు పంపిస్తుంటారా?"

"అయినా అంత అవసరం లేదు. మా ఖర్చులు చాలా తక్కువ".

"డ్రింక్ చేస్తావా?"

"ఈ మధ్య తీసుకుంటున్నాను. రెగ్యులర్‌గా కాదు. అకేషనల్‌గా".

గోవింద్ చిన్నగా తలూపాడు.

ఇద్దరూ ఏపిల్ ముక్కలు తింటున్నారు.

"నీకు నేనంటే భయం కదూ" అన్నాడు సడన్‌గా.

"అది భయం కంటే గౌరవం. నాకు ఈ తరం ఎడిటర్లతో అంత దగ్గర పరిచయాలు లేవు.

**"అప్పుడప్పుడు హారికతో అంటాను. మనం ఎవరి మీదా ఆధారపడే అవసరం రాకపోవచ్చు అని. డబ్బుల కోసం అలాంటిది వుండకపోవచ్చు. ఎప్పుడేం జరుగుతుందో తెలియదు. మనం నిర్మించుకున్నవన్నీ కూలిపోవటానికి నిమిషాలు చాలు సర్. ఆరోగ్యపరంగా మాత్రం పిల్లల మీదో, మరొకరి మీదో ఆధార పడాల్సిందే".**

ఒకరిద్దరు నా సమకాలికులు. మీరు నా కంటే పెద్దవారు. అందుకని నేను మీతో ఫ్రీగా మూవ్ కాలేను".

"పిల్లలు నువ్వంటే భయపడతారా?" అన్నాడు రిత్విక్‌ని చూస్తూ.

"నాన్నకు కోపం వస్తుంది కొన్ని విషయాల్లో అన్న భయం ఇప్పటికీ వుంది సర్. అయినా పిల్లల విషయాల్లో నేను ఎక్కువ జోక్యం చేసుకోను. ఇద్దరికీ పెళ్లిళ్లు అయ్యాక వారిని కోప్పడే సందర్భాలు దాదాపు లేవు. ఒకటి రెండు విషయాల్లో అసంతృప్తి వుంటుంది. నేను ఓ పని అనుకుంటే పూర్తి అయ్యే దాకా అసహనంగా వుంటాను. ఎప్పటి పనులు అప్పుడు చేయమంటాను. వాళ్లు వాయిదా వేస్తుంటారు".

గోవింద్ బుర్ర తలూపాడు.

"నీ ఆస్తంతా నువ్వు సంపాదించావా? మీ తాత, నాన్నల నుండి వచ్చిందా?"

"నేను జీరో నుండి మొదలయ్యాను సర్. అయినా నాకుంది రెండు స్థలాలు. ఓ ఫ్లాట్. అవి నాకూ, హారికకి సరిపోతాయి. అది కూడా ఎలాంటి ఖరీదయిన రోగాలు రాకపోతే".

"అంటే పిల్లల మీద నువ్వు ఆధారపడనవసరం లేదంటావు".

"అప్పుడప్పుడు హారికతో అంటాను. మనం ఎవరి మీదా ఆధారపడే అవసరం రాకపోవచ్చు అని. డబ్బుల కోసం అలాంటిది వుండకపోవచ్చు. ఎప్పుడేం జరుగుతుందో తెలియదు. మనం నిర్మించుకున్నవన్నీ కూలిపోవటానికి నిమిషాలు చాలు సర్. ఆరోగ్యపరంగా మాత్రం పిల్లల మీదో, మరొకరి మీదో ఆధార పడాల్సిందే".

అప్పుడాయన రిత్విక్‌ని చూస్తూ...

"మాస పత్రికకు మూడున్నర దశాబ్దాలుగా కంట్రిబ్యూట్ చేస్తున్నావు. నీకు ఎన్ని బహుమతులు ఇచ్చానో నాకు తెలుసు. నీకంటే కొత్తగా వచ్చే వారికి ఎక్కువ యిచ్చాను. నేను బిజినెస్ మాన్‌ని. నువ్వు కూడా కమర్షియల్‌గా రాస్తే ఎలా వుండేదో". **(సశేషం)**


**జాగృతి** ఆధ్వర్యంలో ఏపీయూఎస్ వ్యవస్థాపక కార్యదర్శి

**స్వర్గీయ కొండపాక కిషన్‌రావు స్మారక**

**'నవలల పోటీ- 2023'కి రచయితలను ఆహ్వానిస్తున్నాం..**



1936-2022

**ప్రథమ బహుమతి రూ. 25,000**

**ద్వితీయ బహుమతి రూ. 20,000**

సూచనలు :

➺ ఇతివృత్తం భారతీయ జీవన విధానానికి, విలువలకు అద్దం పట్టేదిగా ఉండాలి. సామాజిక, చారిత్రక, పౌరాణిక అంశాలను స్వీకరించవచ్చు. వ్యావహారిక భాషలోనే ఉండాలి. ➺ నవల 125-150 (ఎ4, 15 పాయింట్) పేజీలకు మించరాదు. ➺ సాధ్యమైనంతవరకు డీటీపీ చేయించిన రచనలనే, పోస్ట్ ద్వారా మాత్రమే పంపాలి. వ్రాతప్రతులైతే చక్కని దస్తూరితో, ఒక్క కొట్టివేత కూడా ఉండరాదు. ➺ నవల మీద రచయిత పేరు ఉండరాదు. విడిగా హామీపత్రంలో పూర్తి చిరునామా మొబైల్ నంబర్‌తో సహా రాయాలి. రచన తమ సొంతమని, అనువాదం, అనుసరణ కాదని, ఎక్కడా ప్రచురితం, ప్రసారం కాలేదని హామీ ఇవ్వాలి. ➺ ఎంపిక విషయంలో తుది నిర్ణయం న్యాయనిర్ణేతలదే. ఉత్తర, ప్రత్యుత్తరాలకు తావు లేదు.

➺ నవలలు పంపవలసిన చిరునామా : **3-4-228/4/1, జాగృతిభవన్, లింగంపల్లి, కాచిగూడ, హైదరాబాద్- 500027.**

**నవలలు మాకు చేరవలసిన ఆఖరి తేదీ : 21 జూన్, 2023**

# పతనం అ



షహబాద్ షరీఫ్

పాకిస్తాన్‌లో ప్రస్తుతం నెలకొన్న విచిత్ర పరిస్థితి అసలే అథోగతిలో ఉన్న దేశాన్ని మరింత దయనీయ స్థితికి దిగజారుస్తోంది. కేవలం మతం ఆధారంగా ఏర్పడి, మతమౌఢ్యం పతాకస్థాయికి చేరిన దేశ పరిస్థితి ఏ విధంగా ఉంటుందో చెప్పడానికి పాకిస్తాన్ గొప్ప ఉదాహరణ. చివరకు ఆ దేశ జాతిపిత జిన్నా సమాధిని కూడా ధ్వంసం చేశారంటే నాగరికత ఎంతటి దుస్థితికి దిగజారిందో అర్థమవుతోంది. ఒకవైపు ఇమ్రాన్‌ఖాన్–సైన్యం మధ్య పోరు, మరోవైపు ప్రభుత్వం–న్యాయవ్యవస్థ మధ్య జగడం వ్యవస్థలను నిర్వీర్యంచేసి ప్రజలను దుర్భరస్థితిలోకి నెట్టేస్తున్నాయి. అప్రతిహతంగా అధికారాన్ని తనకు అనుకూలంగా మలచుకుంటూ వచ్చిన సైన్యం తొలిసారి ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకతను ఎదుర్కొంటోంది. ఒకవైపు ఉగ్రవాదం, మరోవైపు వ్యవస్థల పతనం దేశానికి రాచపుండుగా మారాయి. కేవలం మూడు రోజుల విధ్వంసంలో రూ.250 మిలియన్ రూపాయల విలువైన ఆస్తినష్టం జరిగిందంటే విధ్వంసం ఏ స్థాయిలో ఉన్నదో అర్థమవుతుంది. ఇదేసమయంలో పాకిస్తాన్ రెండు ముక్కలయ్యే ప్రమాదమున్నదని ఇమ్రాన్ ఖాన్ హెచ్చరిస్తుండటం గమనార్హం. 1971 నాటి పరిస్థితులే పునరావృతమవుతాయని ఉదహరిస్తున్నాడు. ఇమ్రాన్‌ఖాన్ – షహబాజ్ షరీఫ్–ఆర్మీ చీఫ్ అసీఫ్ మునీర్‌ల మధ్య జరుగుతున్న ఈ పోరాటం దేశం మరోసారి ముక్కలు కావడానికి దారితీస్తే అంతకన్నా దౌర్భాగ్యం మరొటుండదు.

**ఇమ్రాన్ వర్సెస్ సైన్యం**

ప్రస్తుతం ఇమ్రాన్ ఖాన్‌ను, ఆయన పార్టీ పాకిస్తాన్ తెహ్రిక్ ఈ ఇన్సాఫ్ (పీటీఐ)ను పూర్తిగా తెరమరుగు చేయాలన్న కృత నిశ్చయంతో సైన్యం పనిచేస్తోంది. ఇమ్రాన్‌ఖాన్‌ను విడుదల చేయాలని ఇటీవల సుప్రీంకోర్టు ఆదేశించడం, ప్రొవెన్షియల్ ఎన్నికలను వాయిదా వేయాలన్న ప్రభుత్వ నిర్ణయాన్ని కోర్టు వ్యతిరేకించడం ద్వారా ఉన్నత న్యాయస్థానాలు ఖాన్ పట్ల సానుకూలంగా వ్యవహరిస్తున్నాయన్న అభిప్రాయం సైనికాధికారుల్లో బలంగా నాటుకు పోయింది. ఖాన్ మద్దతుదారులు 123 మందిని తక్షణమే విడుదల చేయాలని లాహోర్ హైకోర్టు ఆదేశించడం సైన్యానికి పుండుమీద కారం చల్లినట్టే. ఖాన్‌ను ఎట్టిపరిస్థితుల్లో తిరిగి అధికారంలోకి రానివ్వకూడదని సైన్యం గట్టి పట్టుదలతో పావులు కదుపుతున్నా, సుప్రీంకోర్టు ఆదేశాలు, సైనిక ఆస్తులపై జరిగిన విధ్వంసకాండ పెద్ద అడ్డంకిగా మారాయి. ముఖ్యంగా గతంలో ఎన్నడూ లేనివిధంగా ప్రజల్లో తీవ్ర ఆగ్రహావేశాలు వ్యక్తమవడం సైన్యానికి కొరుకుడు పడటంలేదు. ఇదిలావుండగా బెయిల్‌పై ఉన్న ఇతరత్రా కేసుల్లో ఇమ్రాన్ ఏ క్షణంలోనైనా అరెస్టయ్యే అవకాశముంది. మే 17న పెద్దసంఖ్యలో పోలీసులు తమ ఇంటిని చుట్టు ముట్టారని ఇమ్రాన్ ఖాన్ ఆరోపించారు. లాహోర్‌లోని జమన్‌పార్కులోని తన ఇంట్లో 40 మంది ఉగ్రవాదులకు ఆశ్రయం కల్పించినట్టు పంజాబ్ ప్రభుత్వం చేసిన ఆరోపణలను ఆయన తీవ్రంగా ఖండించడమే కాదు.. అల్లర్లపై జ్యుడిషియల్ కమిషన్‌ను ఏర్పాటుచేయాలని డిమాండ్ చేశారు. ఈ పరిణామాలు మళ్లీ ఖాన్ వర్సెస్ సైన్యం అనే పరిస్థితికి దారితీస్తున్నాయి.

**ఇమ్రాన్-మునీర్ మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గు**

ఇమ్రాన్‌ఖాన్‌కు–మునీర్‌కు మధ్య పోరాటం ఇప్పటిది కాదు. మునీర్ ఐ.ఎస్.ఐ. చీఫ్‌గా ఉన్న కాలంలో, అప్పట్లో ప్రధానిగా ఉన్న ఇమ్రాన్ అవినీతిపై ఒక నివేదిక సమర్పించిన నేపథ్యంలో ఇద్దరి మధ్య ఉప్పు–నిప్పు చందంగా ఉన్న సంబంధాలు ఇప్పుడు పరాకాష్టకు చేరాయి. పాక్ సైన్యాధిపతి అసీఫ్ మునీర్ తన అరెస్ట్‌కు పారా మిలిటరీ దళాలకు ఆదేశాలు జారీ చేశాడని ఖాన్ గతవారం ఆరోపించిన తర్వాత ఆయన అరెస్ట్ కావడం, తర్వాత కొద్దిరోజులకు రెండు వారాల బెయిల్‌పై బయటకు రావడం జరిగిపోయాయి. కాగా బెయిల్‌ను మే 31వరకు పొడిగించడం ఖాన్‌కు ఊరట కలిగించే అంశం. ఇమ్రాన్‌ను విడుదల చేయాలని సుప్రీంకోర్టు ఆదేశాలివ్వడం పీటీఐకి స్వల్ప విజయం మాత్రమే. ఎందుకంటే ఖాన్ బెయిల్‌పై బయటకు వచ్చినా పార్టీకి చెందిన ఏడువేలమంది నేతలు జైళ్లలో మగ్గుతున్నారు. కొంతమంది విడుదలైనప్పటికీ, పార్టీ తరపున ఆందోళనలో పాల్గొనబోమని హామీ ఇచ్చిన తర్వాతనే సైన్యం వారిని విడుదలచేసింది.



# పాక్ సైనిక చట్టం

పాకిస్తాన్ సైనిక చట్టాన్ని 1952లో అమల్లోకి తెచ్చారు. ఈ చట్టం కింద సైనిక న్యాయ నిబంధనల కింద సైనికులపైనే విచారణ జరపవచ్చు. ఈ చట్టంలోని కొన్ని నిబంధనలు సాధారణ పౌరులను కూడా విచారించే వీలు కల్పిస్తున్నాయి. 1966లో అప్పటి సైనిక నియంత, ఈ చట్టంలో కొన్ని సవరణలు చేశారు. దీని ప్రకారం తిరుగుబాటుకు పాల్పడే సాధారణ పౌరులను కూడా విచారించి శిక్షించేందుకు వీలుకలిగింది. అంటే సైనిక ఆస్తులపై దాడికి పాల్పడ్డారన్న ఆరోపణలపై సాధారణ పౌరులపై విచారణ జరిపి శిక్షించవచ్చు. ఇటువంటి కేసులను ఫీల్డ్‌జనరల్ కోర్ట్ మార్షల్ పేరు గల కోర్టు విచారిస్తుంది. ఈ కోర్టు మిలిటరీ లీగల్ డైరెక్టరేట్ పర్యవేక్షణలో పనిచేస్తుంది. దీన్నే జడ్జి అడ్వకేట్ జనరల్(జేఏజీ) బ్రాంచ్ అని పిలుస్తారు. ఆరోపణలు ఎదుర్కొంటున్నవారు, లాయర్లను నియమించుకునేందుకు కోర్టు వీలు కల్పిస్తుంది. లాయర్లను నియమించుకోలేకపోతే తమకు ప్రతినిధిగా సైనికాధికారులను ఏర్పాటు చేసుకోవచ్చు. నేరం రుజువైతే ఆర్మీ కోర్టుకు అప్పీలు చేసుకునేందుకు 40 రోజుల పాటు సమయం ఇస్తారు. సైనిక న్యాయ స్థానంలో తమకు న్యాయం జరగదని భావించి నప్పుడు వారు నేరుగా హైకోర్టులో అప్పీలు చేసుకోవచ్చు. కేసు తీవ్రతను బట్టి రెండేళ్ల నుంచి జీవితకాలం వరకు జైలుశిక్ష పడవచ్చు. మరణశిక్ష కూడా విధించే

# ంచులలో




జమలాపురపు విఠల్‌రావు




ఇమ్రాన్ ఖాన్

ఇప్పటికీ ఇమ్రాన్‌ఖాన్ దేశంలో అత్యంత ప్రజాదరణ పొందిన నాయకుడిగా కొనసాగుతున్నారు. ప్రజల్లో ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత ఉండటంతో ఎన్నికలు జరిగితే ఆయనే ప్రధాని కావడం ఖాయమని సర్వేలు తేల్చి చెబుతున్న నేపథ్యంలో, ఆయన్ని సైనిక చట్టాల కింద విచారించడానికి షహబాజ్ షరీఫ్ నేతృత్వంలోని ప్రభుత్వం ఒప్పుకోవడంలో పెద్ద విశేషమేం లేదు. జాతీయస్థాయి ఎన్నికలు జరపడానికి ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చే క్రమంలో ఖాన్ తన పార్టీ నేతృత్వంలోని పంజాబ్, ఖైబర్ ఫఖ్తూన్‌క్వా ప్రావెన్స్‌ల్లోని ప్రభుత్వాల చేత అసెంబ్లీలను రద్దు చేయించాడు. కానీ ఎన్నికల నిర్వహణకు తగినన్ని నిధులు లేవని చెబుతూ ప్రభుత్వం తక్షణం ఎన్నికలు జరపడానికి తిరస్కరించింది. పంజాబ్ ప్రావెన్స్‌లో ఎన్నికలు జరపా లన్న మే 14 నాటి సుప్రీంకోర్టు ఆదేశాలను ప్రభుత్వం ఇంకా అమలు జరపలేదు. ఖాన్ అరెస్ట్‌కు ముందు ప్రభుత్వం, విపక్ష నేతలు సమావేశమై ఉద్రిక్తతలను ఉపశమింపజేయడానికి యత్నించారు. కానీ కీలక విపక్ష నేతలంతా జైళ్లలో ఉండటంతో ప్రస్తుతం ఆ పరిస్థితి కూడా లేదు. పరిస్థితిని చక్కదిద్దేందుకు మధ్యవర్తిత్వం నెరపడానికి యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ ముందుకు రాగా, మునీర్ దానిని తిరస్కరించారన్న వార్తలు వచ్చాయి. ప్రస్తుత సంక్షోభ పరిస్థితుల ప్రభావంతో వచ్చే అక్టోబర్‌లో ఎన్నికలు జరుగుతాయా? అనే అనుమానాలు ఉత్పన్నమవుతున్నాయి. ఎన్నికలు జరిగినా, ఓడినా వారు ఈ ఫలితాలను ఒప్పుకోరు. పోనీ ఎన్నికలను వాయిదా వేస్తే రాజ్యాంగాన్ని, ప్రజాభిప్రాయాన్ని ధిక్కరించినట్టే. అందువల్ల ఎన్నికల నిర్వహణ ద్వారా రాజ్యాంగాన్ని గౌరవిస్తూనే, రాజకీయ సంక్షోభానికి తాత్కాలికంగా అడ్డుకట్ట వేయవచ్చు.

వీలుంది. ఇమ్రాన్ ఖాన్ ప్రధానిగా ఉండగా 2018 ఆగస్టు నుంచి, 2022 ఏప్రిల్ వరకు 40మంది పౌరులను ఈ చట్టం కింద విచారించారు.

2021లో పాకిస్తాన్‌కు చెందిన మానవహక్కుల కార్యకర్త ఇద్రిస్ ఖత్తక్‌ను ఈ చట్టం కింద గూఢచర్యం కేసులో విచారించి 14 సంవత్సరాల జైలుశిక్ష విధించారు. 2020లో 200 మంది పౌరులపై నేర నిర్ధారణ జరపగా, పెషావర్ హైకోర్టు వీరిని నిర్దోషులుగా ప్రకటించి విడుదల చేసింది. వీరంతా నిషేధిత సంస్థకు చెందిన వ్యక్తులు. పౌర, సైనిక ఆస్తులపై దాడికి పాల్పడ్డారన్నది వీరిపై ఆరోపణ. సాధారణ పౌరులను సైనిక న్యాయస్థానంలో విచారించడాన్ని, పాకిస్తాన్‌లో, విదేశాల్లోని మానవ హక్కుల సంఘాలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. ★

### చీఫ్ జస్టిస్‌పై ప్రభుత్వ పోరాటం

ఒకవైపు ఖాన్–సైన్యం మధ్య పోరు సాగుతుండగా, మరోవంక సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిని తొలగించడానికి సంకీర్ణ ప్రభుత్వం కంకణం కట్టుకుంది. ఇమ్రాన్ ఖాన్ అరెస్టయిన ఒక్క రోజులోనే ఆయన విడుదలకు ప్రధాన న్యాయమూర్తి ఉమర్ అతా బండియాల్ ఆదేశాలు జారీ చేయడం అందుకు ప్రధాన కారణం. ఈ నేపథ్యంలో ప్రధాన న్యాయమూర్తికి వ్యతిరేకంగా ప్రభుత్వం పార్లమెంట్‌లో తీర్మానం ప్రవేశపెట్టింది. ఇదే సమయంలో, ప్రధాన న్యాయమూర్తి రాజీనామా కోరుతూ కొందరు సుప్రీంకోర్టు ఎదుట పెద్ద ఎత్తున ప్రదర్శనలు జరిపారు. విపక్షం సైన్యంపై, ప్రభుత్వం సుప్రీంకోర్టుతో పోరాడుతున్నాయి. నిజంగా ఇది ప్రమాదకర స్థితి. 'స్వేచ్ఛాయుత హింసకు' ఇదొక రాచబాటగా మారింది. సైనిక ఆస్తులపై దాడులకు పాల్పడ్డవారిపై చర్యలు తీసుకోవాలని నిర్ణయించింది సైన్యం తప్ప ప్రభుత్వం కాదు. సైన్యం నిర్ణయానికి కేబినెట్ స్టాంప్ వేస్తుందంతే! ఒకవేళ అట్లా చేస్తే సైనిక జోక్యానికి చట్టబద్ధత ఇచ్చినట్లవుతుంది. సైనిక కోర్టుల ఏర్పాటు, ప్రధాన నగరాల్లో సైన్యాన్ని మోహా రించాలన్న నిర్ణయాలు, సైన్యం పట్టును మరింత పెంచేవే తప్ప మరొటికాదు. అదీకాకుండా సైనిక చట్టాల కింద సాధారణ పౌరులను విచారిస్తే ఇప్పటికే సైన్యం పట్ల ప్రజల్లో ఉన్న వ్యతిరేకత మరింత పెరుగు తుంది. తనను ఏదోవిధంగా కొన్నేళ్లపాటు జైలు శిక్షకు గురిచేస్తారన్నది ఖాన్ భయం. ఒకవేళ అదే నిజమైతే పరిస్థితి మరింతక్షీణిస్తుంది. గతంలో సైన్యం చేపట్టిన ఇటువంటి చర్యలు పనిచేసినా, ప్రస్తుత పరిస్థితిలో వికటించడం ఖాయం. విధ్వంసకులను శిక్షించాల్సిందే. కానీ సైనిక చట్టాల కిందకాదు. ఇదే సమయంలో రావల్పిండి సైనిక ప్రధాన కార్యాలయం, లాహోర్‌లో సైనికకమాండర్ ఇంటిని అల్లరి మూకలు ధ్వంసం చేస్తుంటే చేతులుడిగి చూస్తున్న దెవరు? ఆయా ప్రదేశాల్లో రక్షణ బాధ్యతలు ఎవరు వహించాలి? వీటిపై కూడా విచారణ జరపాలి. నిజం చెప్పాలంటే సాధారణ ప్రజలెవరూ సైన్యం అధీనం లోని సున్నిత ప్రాంతాల్లోకి ప్రవేశించడానికి సాహసించరు! దురదృష్టమేమంటే ప్రభుత్వం దీన్ని కూడా రాజకీయ ప్రయోజనాలకే వాడుకోవాలని చూస్తోంది. ఇంతటి దౌర్భాగ్యస్థితి మరే ఇతర దేశంలో కనిపించదు.

### దేశ ప్రజలే సమిధలు


ప్రభుత్వం–సైన్యం ఒకపక్క, ఇమ్రాన్ ఖాన్ మరో పక్క జరుపుతున్న ఈ పోరాటం మధ్యలో దేశప్రజలు సమిధలవుతున్నారు. తమ కుటుంబ సభ్యులకు కడుపునిండా తిండిపెట్టలేని దుస్థితి వారిది. ఆహార ద్రవ్యోల్బణం 50శాతం పెరిగిపోయింది. వాస్తవానికి, ఇమ్రాన్‌ఖాన్ ప్రభుత్వ వ్యతిరేక ఉద్యమానికి, దేశ ఆర్థిక సంక్షోభం ఆజ్యం పోసింది. ముఖ్యంగా పిల్లలకు అన్నం కూడా పెట్టలేని దుస్థితి పెరిగేకొద్దీ ఖాన్‌కు సామాన్యుల మద్దతు మరింత పెరుగుతోంది. ఆర్థిక నిర్వహణ సక్రమంగా లేదన్న కారణంతో ఖాన్‌ను పదవీచ్యుతుడిని చేసి ఏర్పడిన సంకీర్ణ ప్రభుత్వం ధరలను అదుపు చేయడంలో విఫలం కావడం, మరోపక్క భీకర వరదలు, గత దశాబ్ద కాలంలో కార్మికవర్గ వేతనాలు దారుణంగా పడిపోవడం వంటివి ప్రభుత్వం పట్ల ప్రజల్లో తీవ్ర అసంతృప్తికి కారణమయ్యాయి. ప్రస్తుతం ఉన్న 4.4 బిలియన్ డాలర్ల విదేశీమారకద్రవ్య నిధులు కేవలం మూడు వారాల దిగుమతులకు సరిపోతాయి. 6.5 బిలియన్ డాలర్ల ఐఎంఎఫ్ బెయిల్ అవుట్ ప్యాకేజీ ఇంకా ఒక కొలిక్కి రాలేదు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం దిగుమతులను నిలి పేయడంతో, దేశంలోని చాలా పరిశ్రమలు మూత పడ్డాయి. దీనికితోడు గతంలో ఉదారంగా రుణా లిచ్చిన దేశాలు కూడా ముఖం చాటేయడం మరో ఇబ్బంది. ఇటువంటి దిక్కులేని స్థితిలో ఈ సమస్య నుంచి దేశాన్ని తేలిగ్గా ఒడ్డెక్కిస్తానని ఖాన్ చేస్తున్న ప్రచారాన్ని ప్రజలు విశ్వసిస్తున్నారు.

వ్యాసకర్త: సీనియర్ జర్నలిస్ట్

## జూన్ 2 హిందూ సామ్రాజ్య దినోత్సవం

# హైందవీ ఏమిటి?

'హైందవీ స్వరాజ్యం'.. ఛత్రపతి శివాజీ జీవిత చరిత్రలో కనిపించే విశిష్ట అంశం. భారతదేశం స్వాతంత్య్రం పొంది 75 ఏళ్లు పూర్తయిన తర్వాత కూడా 349 సంవత్సరాల క్రితం మహారాష్ట్రలోని రాయఘడ్‌లో జరిగిన శివాజీ మహారాజ్ పట్టాభిషేకాన్ని ఎందుకు జ్ఞాపకం చేసుకోవాలి? అది ఇప్పటికి హిందూ సమాజానికి ప్రేరణ కలిగిస్తున్నది కాబట్టే స్మరించుకుంటున్నాం.



శివాజీ యశస్సును కోరుకోలేదు. అనేక ప్రతికూల పరిస్థితుల మధ్య అనుకున్న లక్ష్యాన్ని సాధించాడాయన. తల్లి అందించిన సంస్కారం, సమర్థ రామదాసుల వారు ఇచ్చిన ఆధ్యాత్మిక బలం, దాదాజీ కొండదేవ్ ఇచ్చిన శారీరక శిక్షణ, మార్గ దర్శనం, బాజీ ప్రభుదేశ్ పాండే, యాశాజీ కంక్, తానాజీ మాల్‌సురే లాంటి అనుయాయుల అండదండా ఆయనకు ఉపకరించాయి. వీటన్నిటి ఫలితమే హైందవీ స్వరాజ్య నిర్మాణం. సచ్ఛీలం, అనుశాసనం, స్వప్రయోజనం, బంధుప్రీతి లేక పోవడం వంటి నియమాలు ఉన్నవారు ఎటువంటి క్లిష్ట పరిస్థితులలోనైనా శూన్యం నుండి బ్రహ్మాండం సృష్టించగలరని చెప్పేందుకు చరిత్రలో కనిపించే గొప్ప ఉదాహరణ శివాజీ.

**నాటి దేశ పరిస్థితులు**

భారతదేశంలో చాలాభాగం మొగలాయిల పాలనకు కిందికి పోయి అప్పటికి 145 ఏళ్లు. 300 సంవత్సరాలు అప్రతిహతంగా సాగిన విజయనగర సామ్రాజ్యం పతనమైంది. దక్కన్‌లోని బహమనీ రాజ్యం మూడు ముక్కలైంది. 1) అహమ్మద్‌నగర్ నిజాం షాహి 2) గోల్కొండ కుతుబ్ షాహీ 3) బీజాపూర్ ఆదిల్ షాహీలు పాలిస్తున్నారు. మహారాష్ట్ర ప్రాంతాన్ని ఆక్రమించుకోవడానికి బీజాపూర్ సుల్తాన్లు, మొగలులు కూడా యుద్ధాలు చేస్తున్న కాలం. ఉత్తర భారత రాజపుత్రులు నిరాశ నిస్పృహాలలో కూరుకుపోయారు. బీజాపూర్ వాళ్లు, మొగలులు– ఏ ముస్లిం పాలకుల లక్ష్యమైనా ఈ దేశం మీద రాజకీయ సార్వభౌమత్వం సాధించడమే. ఇంకా, దేశాన్ని ఇస్లాం సంఖ్యాధిక్య దేశంగా మార్చడం. హిందూ సంస్కృతిని, హిందూ పరంపరలను కూకటివేళ్లతో పెకలించి, హిందూ స్వాభిమానం పైన దెబ్బ కొట్టాలనే ప్రయత్నాలు అందులో భాగమే. అవి నిరంతరం సాగుతూ ఉండేవి. ఇటువంటి పరిస్థితుల్లో సంస్కృతిని రక్షిస్తూ హిందువులలో స్వాభిమానం నిర్మాణం చేయవలసిన ఒక చారిత్రక ఆవశ్యకత కనపించింది. దానిని పూరించ టానికా అన్నట్లు ఫిబ్రవరి 19, 1630న (శాలివాహన శకం 1551. శుక్ల నామ సంవత్సరం ఫాల్గుణ మాసం) జిజాబాయి, శహాజీ దంపతులకు శివనేరి దుర్గంలో శివాజీ జన్మించాడు.

**శివాజీకి ప్రేరణ ఎవరు ?**

దురాక్రమణదారుల బారినుంచి హిందూధర్మాన్ని రక్షించాలన్న తపనతో ఉన్న ఒక యోధునిగా శివాజీని నాటి పరిస్థితులు తీర్చిదిద్దాయి. అందులో ఆయన సంకల్పం కూడా ఉంది. అటు జిజాబాయి, దాదాజీ కొండ దేవ్‌ల ప్రభావం, ఇటు సమర్థ రామదాసుల వారి ధార్మిక జాతీయత శివాజీ వ్యక్తిత్వాన్ని తీర్చిదిద్దాయి. సంత్ ఏకనాథ్ సలహా మేరకు శివాజీ సమర్థ రామదాసస్వామిని కలవటం,



శివాజీ పుట్టిన శివనేర్ దుర్గం


# స్వరాజ్యం ఎందుకు?

వారి శిష్యునిగా మారడం సంభవించింది. రామదాసస్వామి శివాజీకి మార్గదర్శనం చేయటమే కాదు, సమాజంలో దైవభక్తిని దేశభక్తిని, నిర్మాణం చేయటానికి నిరంతరం సంచరిస్తూ ఉండేవారు. సమాజం జాగృతం కాకుండా పరివర్తన సాధ్యం కాదు. విజయనగర సామ్రాజ్యం ఉత్థానపతనాలలో స్వామి కొన్ని పాఠాలను గ్రహించారు. విజయనగర సామ్రాజ్య శిథిలాలను చూసేందుకు, అక్కడి పరిస్థితులు అవగాహన కోసం స్వామి హంపి వెళ్లారు. ఆ సామ్రాజ్య పతన కారణాలను, అందుకు దోహదం చేసిన పరిస్థితులను అర్థం చేసుకునే ప్రయత్నం చేశారు. స్వామి ప్రతిష్ఠించిన హనుమాన్ దేవాలయం ఇప్పటికీ అక్కడ దర్శనమిస్తుంది. అటువంటి వారి మార్గదర్శనం శివాజీకి లభించింది. ఆ మార్గదర్శనం నుంచి శివాజీ ఏం గ్రహించాడు? హిందూ ధర్మరక్షణ అవసరం. హిందువులలో స్వాభిమాన నిర్మాణం.

**శివాజీ లక్ష్యం ఏమిటి?**

సింధునది పుట్టిన దగ్గర నుండి కావేరినది దక్షిణతీరం వరకు ఉన్న భూమి మన మాతృభూమి అని శివాజీ గర్జించేవాడు. ఆయన శాసనాలలో కూడా ఇది కనపడుతుంది. ఆయన నిరూపించిన అంశాలు ఇవి: పరాభవాల పాలైన హిందువులు తమ జాతిని పునర్నిర్మాణం చేసుకోగలరు. స్వరాజ్యం స్థాపించుకోగలరు. యుద్ధాలలో శత్రువులను నిర్మూలించగలరు. తమను తాము రక్షించుకోగలరు. సాహిత్యం, కళ, విద్యలను పోషించగలరు. వాణిజ్యాన్ని అభివృద్ధి చేయగలరు. సముద్ర మార్గంలోనూ వాణిజ్యం చేసుకోగలరు. పదాతి దళాలే కాదు, నావికా సైన్యాలు నిర్మించుకోగలరు. సముద్ర యుద్ధాలలో విజయం సాధించగలరు. హిందువు సర్వసమర్థుడిగా స్వాభిమానంతో జీవించే విధంగా రూపొందేందుకు అవసరమైన ఒక ఆదర్శాన్ని చూపించేందుకు శివాజీ ప్రజల ముందు, సైన్యం ముందు ఒకే లక్ష్యం ఉంచాడు. అదే 'హైందవీ స్వరాజ్'.

శివాజీ తన లక్ష్యసాధనకు 14 సంవత్సరాల వయసు నుండి యుద్ధాలు ప్రారంభించాడు. అదిల్ షాహి అధీనంలో ఉన్న తోరణ దుర్గాన్ని తన యువ సైన్యంతో అవలీలగా జయించాడు. అక్కడ దొరికిన నిధితో తోరణ దుర్గానికి తూర్పుగా ఐదు మైళ్ల దూరంలోని లోహధా కొండ మీద కొత్త దుర్గాన్ని నిర్మించాడు. అదే శివాజీకి భవిష్యత్తులో రాజధాని ఉపయోగపడిన రాయఘడ్ కోట.



శివాజీ

**శివాజీ యుద్ధ వ్యూహాలు, ఎత్తుగడలు**

శివాజీ ఎటువంటి శత్రువుతో ఎట్లా వ్యవహరించాలో చూపించాడు. బీజాపూర్ సుల్తాన్ తన తండ్రిని నిర్బంధించినప్పుడు, విడిపించుకునేందుకు ఆయన వేసిన ఎత్తుగడలు, చేసిన యుద్ధం స్ఫూర్తినిస్తాయి. అప్పటికి శివాజీ వయసు 19 సంవత్సరాలు. తన లక్ష్యాన్ని సాధించే ఎత్తుగడతో మొగలు పాదుషాకు సంధి ప్రస్తావన పంపినట్లు బీజాపూర్ సుల్తాన్‌కు సందేశం పంపాడు. దానితో భయపడిన బీజాపూర్ సుల్తాన్ శహజీని విడుదల చేశాడు. ఇది శివాజీ అద్భుత విజయం. మరొక అద్భుత విజయం అఫ్జల్‌ఖాన్ వధ. అఫ్జల్‌కు భయపడుతున్నట్లు, సంధికి సిద్ధపడుతున్నట్లు వాతావరణం సృష్టించి అతడిని తన అనుకూలమైన సమయంలో, అనుకూల స్థలానికి రప్పించి మట్టు పెట్టాడు. శివాజీ పన్హాల్‌ఘడ్ నుంచి విశాల్‌ఘడ్‌కు తప్పించుకుని పోయే సమయంలో బాజీ ప్రభువు దేశ్ పాండే చూపిన అద్భుత ధైర్యం, పరాక్రమం, బలిదానం స్మరణీయమైనవి. ఇట్లా చెప్పుకుంటూ పోతే అనేక సంఘటనలు. కానీ ఇక్కడ ఒక విషయాన్ని తప్పక జ్ఞాపకం చేసుకోవాలి. ఔరంగజేబు ఎత్తుగడలను వమ్ము చేయడం ఔరంగజేబ్ నిర్బంధం నుండి బయటపడటానికి వ్యూహం పన్నటంలో అసలు జయసింగ్‌కు శివాజీ ఎటువంటి సందేశం ఇచ్చాడు? దానితో జయసింగ్ కంగు తిని ఔరంగజేబుతో శివాజీని ఢిల్లీకి ఆహ్వానించేట్లుగా చేశాడు.



'ఈ రోజున మా వంటి సన్యాసులు నిర్భయంగా రాజవీధులలో తిరుగుతున్నామంటే అది శివాజీ మహారాజు పెట్టిన భిక్ష'.

– కంచి పరమాచార్య చంద్రశేఖరేంద్ర స్వామిజీ

శివాజీని కట్టడి చేయడానికి జయసింగ్‌ని పంపాడు ఔరంగజేబు. శివాజీ జయసింగ్‌కు ఉత్తరం రాశాడు. నీవు నేను కలిస్తే భారతదేశం ఇస్లాం పాలన నుండి స్వరాజ్యం సంపాదించుకుంటుంది. అట్లా కలిస్తే నీ గుర్రపు కళ్లాన్ని పట్టుకుని దక్షిణ ప్రాంతం అంతటిని ఒక త్రాటిమీద నడిపించడానికి నీకు నేను సహకరిస్తానని అందులో రాశాడు. కానీ జయసింగ్ అంగీకరించలేదు. అయినా జయసింగ్‌తో యుద్ధం వద్దని నిర్ణయించుకొన్న శివాజీ సంధి చేసుకొన్నాడు.

ఔరంగజేబుకు బీజపూర్ కొరుకుడు పడలేదు. పైగా బీజపూర్ ఆదిల్ షాహి గోల్కొండ కుతుబ్ షాహీ కలిశారు. ఈ సమయంలో తమకు కుదిరిన ఒప్పందం ప్రకారం బీజపూర్ పైన మొగలు సైన్యం చేస్తున్న యుద్ధంలో శివాజీ సహకరించాడు. కానీ మొగలులు గెలవలేదు. శివాజీ దగ్గర గుర్రపు దళ అధికారిగా ఉన్న నేతాజీ పాల్కర్ అదుల్ షాహి కొలువులో చేరిపోయాడనే సమాచారం తెలిసిన జయసింగ్‌కు అనిపించింది, ఒకవేళ శివాజీ బీజాపూర్ సుల్తాన్‌తో కలిస్తే మొగలులకు దక్షిణాదిన పుట్టగతులు ఉండవు. అందుకే శివాజీని తనకు అనుకూలంగా మార్చుకోవాలనే ఢిల్లీకి ఆహ్వానించమని ఔరంగజేబుకు సూచించాడు. శివాజీ ఢిల్లీకి వెళ్లాడు.




**పీవీఆర్ సోమయాజులు**

మార్గదర్శక్ అఖిల భారతీయ వనవాసీ కల్యాణ ఆశ్రమ్

ఔరంగజేబు కుట్ర బుద్ధినే ప్రదర్శించాడు. శివాజీని నిర్బంధించి దాడి చేయాలని పథకం తయారుచేసిన ఔరంగజేబుకు గుణపాఠం చెప్పి సమయస్ఫూర్తితో తప్పించుకుని తన కోటకు చేరుకున్నాడు శివాజీ. కొంతకాలం తర్వాత పట్టాభిషిక్తుడైనాడు.

**హిందూపద పాద షాహీగా...**

శాలివాహన శకం 1596 ఆనంద నామ సంవత్సరం జేష్ఠ శుద్ధ త్రయోదశి శుక్రవారం (సాధారణ శకం 1674 సంవత్సరం జూన్ 6) రాయఘడ్‌లో శివాజీ మహారాజ్ సార్వభౌముడిగా పట్టాభిషేకం చేసుకున్నాడు. దానికి పండితులలో భిన్నాభిప్రాయాలు వ్యక్తమైనాయి. పరిష్కారానికి సమర్థ రాముని సూచనతో కాశీ నుండి గాగభట్‌ను పిలిపించారు. గాగ భట్ రామదాస స్వామి శిష్యుడు. ఆయన రాయ్‌ఘడ్‌కి వచ్చి అందరిని ఒప్పించి తనే స్వయంగా శివాజీ పట్టాభిషేక కార్యక్రమం నిర్వహించాడు. ఆ రోజు అనేకమంది పాశ్చాత్య దేశాల వారు పాల్గొన్నారు. భారతదేశ చరిత్రలో కాబూల్ నుండి జాబుల్ వరకు ఉండే హిందూ రాజులు విదేశీ ఆక్రమణదారులపై అనేక యుద్ధాలు చేశారు, అనేక రణనీతులు ప్రయోగించారు. ఆ ప్రయత్నాలు ఎప్పుడూ పూర్తిగా సఫలం కాలేదు. చాలా విఫలమైనాయి. కానీ శివాజీ హిందూ ధర్మాన్ని, సంస్కృతులను రక్షించడానికి అనుసరించిన వ్యూహాలతో విజయం సాధించి చరిత్ర గతిని మలుపు తిప్పాడు. శివాజీ తర్వాత కూడా అది కొనసాగింది. పీష్వాల కాలంలో కొంతకాలమైనా అటక్ నుండి కటక్ వరకు దేశమంతా ఒకే ఛత్రం కిందికి తెచ్చారు. శివాజీ అనుసరించిన వ్యూహం, సాధించిన విజయాలు ఒక సార్వభౌముడిగా పట్టాభిషేకం జరగటం అనేక మందికి ప్రేరణ కలిగించింది.



## ‘అమెరికాను ఓడించడానికి స్ఫూర్తి’

**వి**యత్నాం రక్షణ శాఖ మంత్రి మేడం బిన్ 1977లో ఢిల్లీ వచ్చారు. రాజధానిలో ఎక్కడైనా శివాజీ విగ్రహం ఉంటే పూలమాల వేయాలని ఆమె ఆకాంక్షించారు. అధికారులు హడావిడిగా తిరిగి శివాజీ విగ్రహాన్ని గుర్తించి ఆమెను తీసుకెళ్లారు. ఆమె శివాజీ విగ్రహానికి పూలమాలవేసి మాట్లాడుతూ, ‘మా పోరాటానికి స్ఫూర్తి ఛత్రపతి శివాజీ మహారాజ్. శివాజీ మహారాజ్ ఒక పక్క యుద్ధ వ్యూహాలు పటిష్టంగా రచించుకుంటూ, రెండో ప్రక్క సైన్యంలో జాతీయభావాన్ని నిర్మాణం చేసేందుకు ప్రయత్నాలు చేశారు. ఈ వ్యూహాన్ని మేము అనుసరించాం. దాంతో శక్తిమంతమైన అమెరికాను ఓడించి మా స్వాతంత్రాన్ని మేము కాపాడుకున్నాం. అందుకే శివాజీ మాకు ప్రేరణ’ అన్నారామె. ★

**పరంపరాగతమైన మన పరిపాలన వ్యవస్థకు శ్రీకారం**


పరంపరాగతమైన మన పరిపాలన వ్యవస్థను శివాజీ అమలులోకి తెచ్చాడు. అష్ట ప్రధాన్‌లతో పాలన సాగింది. శివాజీ ప్రజాజీవనం దాదాపు 36 సంవత్సరాలు. ఈ వ్యవధిలో ఆయన యుద్ధాలకు, సైనిక చర్యలకు వెచ్చించిన కాలం ఆరున్నర సంవత్సరాలకు మించదు. మిగతా 30 సంవత్సరాలు పాలనా వ్యవస్థను వికసింప చేయటంలోనే గడిపారు. శివాజీ ఏర్పాటు చేసిన పాలన విభాగాలు ఆయన పోరాట విజయాలకు చెక్కుచెదరని పునాదులుగా నిలిచాయి.

**మొగల్ సామ్రాజ్య పతనానికి నాంది**


హైందవీ స్వరాజ్యం పిలుపుతో మొగల్ వైభవం బీటలు వారడం మొదలైంది. శివాజీ పట్టాభిషేకం జరిగిన తర్వాత రాజస్థాన్ రాజపుత్రులందరూ తమ విభేదాలను మరిచి దుర్గాదాస్ రాథోడ్ నాయకత్వంలో నిలబడ్డారు. దాంతో ఔరంగజేబు సైన్యం రాజస్థాన్‌ను వదిలిపోయింది. మొగల్ సైన్యం రాజస్థాన్‌లో మళ్లీ అడుగుపెట్టలేదు. రాజా ఛత్రసాల్ శివాజీ నుండి ప్రేరణ పొందాడు. అస్సాం రాజు చక్రధ్వజసింహుడు, కూచ్‌బిహార్ రాజు రుద్రసింహుడు, శివాజీ యుద్ధ నీతిని అనుసరించి రాజ్యాలను కాపాడుకున్నారు. శివాజీని కలవాలని గురు గోవింద్‌సింగ్ దక్షిణం వైపు వచ్చాడు. కానీ విధి వక్రించి కలవలేకపోయాడు. శివాజీ పట్టాభిషేకం అనేకమందిలో విశ్వాసం పాదుకొల్పింది. 244 సంవత్సరాలు పాలించిన మొఘల్ సామ్రాజ్యం పతనానికి దారి ఏర్పరిచింది.

**ఔరంగజేబుకు మిగిలిందేమిటి ?**

జీవించి ఉండగా శివాజీని ఔరంగజేబు ఏమీ చేయలేకపోయాడు. శివాజీ, ఆయన కొడుకు శంభాజీ ఇద్దరు పరమపదించారు. ఆ తరువాత దక్షిణాపథాన్ని పూర్తిగా స్వాధీనం చేసుకోవాలని ఔరంగజేబు యుద్ధానికి వచ్చాడు. 25 సంవత్సరాలు ఉన్నాడు. శివాజీ పరమపదించిన తర్వాత కూడా హైందవీ స్వరాజ్ లక్ష్యంగా శివాజీ సైన్యం పోరాడుతూనే ఉన్నది. ఆ స్ఫూర్తే ఔరంగజేబును మహారాష్ట్ర లోపలికి రానివ్వలేదు. ఆ సమయంలో జరిగిన గెరిల్లా పోరాటంతో దెబ్బతిన్న ఔరంగజేబు వెన్ను చూపి పారిపోవాలని చూశాడు. సాధ్యం కాలేదు. చివరకు దారిలోనే చనిపోయాడు. శవాన్ని ఆగ్రా వరకు తీసుకుపోలేకపోయారు. దారిలోనే సమాధి చేయవలసి వచ్చింది. ఔరంగజేబుకు మిగిలిందేమిటి? సైన్యం పీనుగుల పెంట అయింది. రాజ్యం బంజరుగా మిగిలింది. నాలుగు సంవత్సరాల పాటు ప్లేగు వ్యాధితో లక్షమందికి పైగా సైనికులు చనిపోయారు. ★




## శివాజీ పట్టాభిషేకం హిందూ సామ్రాజ్య దినోత్సవమా?



**శి**వాజీ పట్టాభిషిక్తుడైన జ్యేష్ఠ శుద్ధ త్రయోదశిని ఆర్ఎస్ఎస్ ఏటా హిందూ సామ్రాజ్య దినోత్సవంగా నిర్వహిస్తుంది. ‘సంఘానికి సిద్ధాంతమే ఆదర్శం. కానీ ఒక వ్యక్తిని ఆదర్శంగా స్వీకరించాలంటే శివాజీనే స్వీకరించాలి’ అని డాక్టర్‌జీ చెప్పేవారు. శివాజీ జీవితాన్ని స్మరించుకుంటూ ఈ దేశాన్ని శక్తిమంతమైన, వైభవశాలి అయిన దేశంగా తీర్చిదిద్దడానికి మనం పునరంకితం కావాలి అని చెప్పేవారు. హైందవి స్వరాజ్య లక్ష్యం కోసం పనిచేయడానికి శివాజీ పిలుపునిచ్చి సమాజాన్ని సంసిద్ధం చేశాడు. విజయాలను సాధించాడు. అదే శివాజీ మనకు ఇచ్చే ప్రేరణ. అందుకే ఏటా హిందూ సామ్రాజ్య దినోత్సం నిర్వహిస్తాం. శివాజీ ఏ విధంగా హైందవీ స్వరాజ్యంతో సమాజాన్ని సంసిద్ధం చేశాడో, ఎట్లా పోరాటాలు చేశాడో, ఎట్లా పరిపాలన చేశాడో ఆ విషయాలు తిలక్, సావర్కర్, డాక్టర్జీ వంటి అనేకమంది ప్రజల ముందుకు తీసుకెళ్లి స్వరాజ్య పోరాటం చేసారు. అదే ప్రేరణతో స్వతంత్రం లభించింది. అదే ప్రేరణగా మనం దేశాన్ని వైభవశాలిగా నిర్మిద్దాం.

భారతదేశం అన్ని ఆక్రమణల నుండి బయటపడి స్వరాజ్యం సంపాదించుకొని 75 సంవత్సరాలైనా హైందవి స్వరాజ్ సాధించుకోగలిగామా? మనదైన పాలన అభివృద్ధి నమూనాలు నిర్మాణం చేసుకోగలిగామా? అధికార లాలసతో నాయకులు ఇస్లాం మత ఛాందసవాదాన్నిదేశంలో ఎట్లా పెంపొందిస్తున్నారో చూస్తున్నాం. అందుకే ఇప్పుడు శివాజీ చూపించిన ఆదర్శం గురించి జ్ఞాపకం చేసుకోవాలి. శివాజీ తన కాలంనాటి ఇస్లాం సామ్రాజ్యవాదంపైన పోరాడాడు. ఆ సామ్రాజ్యంలో మతకలహాలు జరగలేదు. మహిళలు అవమానాలకు గురికాలేదు. శిక్షలు కఠినంగా ఉండేవి. ఆ పరిపాలన ఇప్పటికి అనుసరణీయం. దేశం ఇప్పుడు ఎదుర్కొంటున్న అనేక సమస్యలకు దిశా నిర్దేశం శివాజీ జీవితమే. ★



కష్టభరితంబు బహుళ దుఃఖప్రదంబు
సారరహితంబునైన సంసారమందు
భార్యయను స్వర్గమొకటి కల్పనముఁజేసెఁ
బురుషుల నిమిత్తము పురాణపూరుషుండు" –

– అని భార్య ప్రాముఖ్యాన్ని చాటి చెప్పిన విశిష్ట రచయిత, కవి, నాటకకర్త కాళ్లకూరి నారాయణరావు. సమకాలీన సామాజిక సమస్యల్ని ఇతివృత్తాలుగా చేసుకొని నాటకాలు రచించి సాంఘిక చైతన్యానికి కారకుడైన ఉత్తమ శ్రేణి రచయిత కాళ్లకూరి (ఏప్రిల్ 28,1871–జూన్ 27,1921). పశ్చిమ గోదావరి జిల్లా మత్స్యపురిలో శ్రీమతి అన్నపూర్ణమ్మ, బంగార్రాజు దంపతులకు ఆయన జన్మించారు. బంగార్రాజు కవి పండితులు. 'కవిరాజు' బిరుదు కూడా ఉంది. తండ్రిగారే గురువుగా నారాయణరావు విద్యాభ్యాసం సాగించారు. అ తర్వాత పాడి వేంకటనారాయణ దగ్గర నాటక కావ్యాలంకారాలు చదివారు. నారాయణరావుని బాగా ఆదరించినవారు బుద్ధిరాజు వీరభద్రరావు.

# సంస్కరణా ధురీ కాళ్లకూరి

'బహుముఖ ప్రజ్ఞాశాలి' అనే పలుకులు నారాయణరావు పట్ల ప్రత్యక్ష సాక్ష్యాలుగా నిలుస్తాయి. బాల్యంలో ఇల్లు విడిచి కాశీ, హిమాలయాల్లో పర్యటించిన వీరు యోగ, చిట్కా వైద్యం, హస్త సాముద్రికం, ఛాయాచిత్ర గ్రహణం, హరికథాగానం, అధ్యాపకత్వం, న్యాయశాస్త్ర వైదుష్యం, వాక్చాతుర్యం, గానకళా నైపుణ్యం, గ్రంథ రచనం మొదలైన రంగాల్లో తమ ప్రత్యేకతను ప్రదర్శించారు. వీరు ఎన్ని రచనలు చేసినా వరవిక్రయం, మధుసేవ నాటకాలు మాత్రం తెలుగునాట చిరకీర్తిని సంతరింప చేశాయి. కాళ్లకూరివారి ప్రతిభను ప్రశంసిస్తూ అక్కిరాజు రమాపతిరావు చెప్పిన 'ప్రతిభావంతుడైన ఏ మహారచయిత అయినా తాను జీవించిన కాలంచేత ప్రభావితుడవుతాడు. ఆ కాలాన్ని ప్రభావితమూ చేస్తాడు. ఆ తర్వాత సాహిత్యంలో పది కాలాలపాటు జీవించి ఉంటాడు. అటువంటి ప్రతిభావంతుడైన కవి శ్రీ కాళ్లకూరి నారాయణరావు. కందుకూరి వారి సంఘ సంస్కరణ కృషి, గురజాడవారి సామాజిక వాస్తవికత, పానుగంటివారి ప్రౌఢి, చిలకమర్తివారి స్వభావోక్తి శిల్పం, వేదం వారి చమత్కారచారిమ ఒక్క రచయితలో చూడాలంటే ఆధునికాంధ్ర సాహిత్యంలో ఆ స్థానం కాళ్లకూరి వారిదే. లోకంలో ఆయనకు నాటక రచయితగా గొప్ప పేరు ప్రతిష్ఠలు వచ్చాయే కాని ఆయన తక్కిన ప్రక్రియలలో కూడా ప్రతిభా సమగ్రుడే అని చెప్పాలి. కథలు, నవల, ప్రహసనాలు, విమర్శలు ఆయన వ్రాశారు. స్వాతంత్ర్యోద్యమంవల్ల స్ఫూర్తి పొందారు' అనే వాక్యాలు అక్షర సత్యాలు.



డా॥ గుమ్మా సాంబశివరావు

కాళ్లకూరివారు మంచి నటులుగా కూడా ప్రసిద్ధి పొందారు. 'నలదమయంతి' నాటకంలో నల, బాహుక పాత్రలు ధరిస్తే టంగుటూరి ప్రకాశంపంతులు దమయంతి వేషం వేసేవారట. నారాయణరావు కొంతకాలం 'మనోరంజని' అనే పత్రికకు సంపాదకులుగా కూడా పనిచేశారు.

కాళ్లకూరి వారి రచనలకు కొన్ని కొన్ని సన్నివేశాలు ప్రేరకాలుగా నిలిచాయి. వీరు బుద్ధిరాజు పాపరాజుగారితో కలిసి బందరులో సారంగధర నాటక ప్రదర్శన చూడగా, అది లోపభూయిష్టంగా ఉందని ఆ నాటకాన్ని సంస్కరించి రాయమని కోరటంతో కాళ్లకూరివారు 'చిత్రాభ్యుదయం' అనే నాటకాన్ని రచించారు.

తిరుపతి వేంకటకవుల పాండవోద్యోగ విజయాల్లో అభిమన్యు కథ సరిగా లేదనే విమర్శలు రావటంతో ఆ విషయాన్ని దృష్టిలో పెట్టుకొని కాళ్లకూరి "పద్మవ్యూహము" నాటకాన్ని రాశారు.

కాళ్లకూరివారిని లీలాశుకుని చరిత్ర బాగా ఆకర్షించింది. అంతేగాకుండా ఆ రోజుల్లో గోదావరి మండలంలో వేశ్యా లంపటత్వం వల్ల ఎంతోమంది ధనవంతులు బికారులు కావటం గమనించిన కాళ్లకూరి వేశ్యావృత్తిని ఖండిస్తూ 'చింతామణి' నాటకాన్ని రచించారు.

ఆ రోజుల్లో కన్యాశుల్కం కనుమరుగవుతూ వరశుల్కం మొలకెత్తటాన్ని గుర్తించిన నారాయణరావు ఈ ఆచారం దూష్యమని, సమాజానికి హానికరమని ప్రబోధం గావిస్తూ 'వరవిక్రయము' నాటకాన్ని రచించారు.

స్వాతంత్ర్యోద్యమంలో భాగంగా గాంధీజీ మద్యపాన నిషేధాన్ని గూర్చి విశేషంగా ప్రచారం చేశారు. ఎంతోమంది సంస్థానాధీశులు ఈ వ్యసనం వల్ల నాశనం గావటాన్ని గుర్తించిన కాళ్లకూరివారు మద్యపానం వల్ల అనేక కష్టాలు ఎదురవుతాయనే ప్రబోధంతో "మధుసేవ" నాటకాన్ని రచించారు.

ఆంగ్లాన్ని నేర్చుకొని, ఆంగ్ల సంస్కృతికి దాసులై, భారతీయ సంస్కృతిని నిరసిస్తూ, చివరకు ఆంగ్ల స్త్రీలను వివాహమాడి ఎంతోమంది అష్టకష్టాలకు గురి అయ్యారు. అందుకే మన సంస్కృతి ఔన్నత్యాన్ని వివరిస్తూ ఆంగ్ల సంస్కృతీ వ్యామోహకుల కళ్లు తెరిపించటానికి 'సంసార నటన' అనే నాటకాన్ని రచించారు.

కాళ్లకూరివారు ఆనాటి సమాజంలో తమకు




**కాళ్లకూరివారిని లీలాశుకుని చరిత్ర బాగా ఆకర్షించింది. అంతేగాకుండా ఆ రోజుల్లో గోదావరి మండలంలో వేశ్యా లంపటత్వం వల్ల ఎంతోమంది ధనవంతులు బికారులు కావటం గమనించిన కాళ్లకూరి వేశ్యావృత్తిని ఖండిస్తూ 'చింతామణి' నాటకాన్ని రచించారు.**

**ఆ రోజుల్లో కన్యాశుల్కం కనుమరుగవుతూ వరశుల్కం మొలకెత్తటాన్ని గుర్తించిన నారాయణరావు ఈ ఆచారం దూష్యమని, సమాజానికి హానికరమని ప్రబోధం గావిస్తూ 'వరవిక్రయము' నాటకాన్ని రచించారు.**

తారసపడిన కొంతమందిని దృష్టిలో పెట్టుకొని, తాము రచించిన నాటకాల్లో పాత్రల్ని సృష్టించారు. రచనా ప్రవృత్తినే వృత్తిగా చేసుకొని జీవితాన్ని సాగించిన ఆయన ప్రయత్నం సఫలమైందేనని చెప్పాలి. వీరి రచనల వల్ల ఎంతోమంది ప్రభావితులయ్యారు. ఎందరో యువకులు వరవిక్రయం నాటకంవల్ల ప్రభావితులై తాము కట్నాలు తీసుకోబోమని నారాయణరావుగారికి ఉత్తరాలు రాశారు. మద్యపాన వ్యసనానికి బానిసలైనవారు కూడా వీరి నాటకాల్ని చూసి పరివర్తన చెందారు.

కాళ్లకూరివారు కందుకూరి వారి ప్రభావంతో ప్రహసన రచనలు కూడా చేశారు. వీరు, లుబ్ధాగ్రేసర చక్రవర్తి, రూపాయి గమ్మత్తు, ధూమశకట ప్రహసనం, కారణంలేని కంగారు, దసరా తమాషాలు, ఘోరకలి, మునిసిపల్ ముచ్చట్లు, విదూషకపటము అనే ప్రహసనాలు రచించినట్లు తెలుస్తున్నది. ప్రహసనాల్లో ఒకటి రెండు పద్యాలు కూడా పొందుపరచి తన ప్రత్యేకతను ప్రదర్శించారు. సామాజిక అంశాల్ని వ్యంగ్యంగా ఎత్తిపొడిచి హాస్యాన్ని గుప్పించటం వీరి ప్రసహనాల ఉద్దేశం.

కాళ్లకూరివారు 'ప్రతాపరుద్రమదేవి' అనే నవలను కూడా రచించారు. చారిత్రాత్మక సంఘటన లతో కూడిన ఈ నవలను 580 పుటల వరకు మాత్రమే రచించగా ఆ తర్వాత ప్రచురణకర్తలు నాలుగున్నర పుటల్ని 'శ్రీవాస్తవ'గారితో రాయించి ముద్రించారు. అనేక బాలారిష్టాలను అధిగమించి ఈ నవల 1961 నాటికి పాఠకులకు లభ్యమైంది.

కాళ్లకూరి వారు పలు సాహిత్య ప్రక్రియల్లో రచనలు చేశారనటానికి వారు రచించిన కథలు కూడా సాక్ష్యంగా నిలుస్తాయి. ఆయనే సంపాదకత్వం వహించిన 'మనోరంజని' పత్రికలో ఈ కథలు ప్రచురితమయ్యాయి. 'లక్కికి – లిక్కి', 'పెద్దల నాటి ముద్దుకథలు' శీర్షికతో ఓరుపు, శీలము, గర్వభంగము, నిర్వేదము అనే కథల్ని రచించారు. అలాగే విచిత్ర నీతికథలు శీర్షికతో 'భగవంతుడేమి చేసినను మేలుకే', 'సంతృప్తికి సాటియైనది లేదు', 'అపకారికుపకారమే యధిక శిక్ష', 'మూర్ఖ సేవకుడు ముప్పు', 'పేదల కోపము పెదవులకు చేటు', 'గొప్పవారు గుణలుబ్ధులు కాని ధనలుబ్ధులు కారు' అనే కథల్ని రచించారు. ఇంకా పలు విమర్శక వ్యాసాలను, చరిత్ర గ్రంథాలూ రాశారు.

కాళ్లకూరివారు ఏ ప్రక్రియలో రచన చేసినా అది సామాజిక ప్రయోజనాన్ని దృష్టిలో పెట్టుకొనే వెలువరించారు. అభిమన్యు వృత్తాంతాన్ని ప్రతిబింబింపచేసే 'పద్మవ్యూహము' నాటకంలో స్వాతంత్ర్య ఉద్యమాన్ని స్ఫురింపచేస్తూ అభిమన్యుని పాత్రచేత

**"ఎవ్వడు స్వరాజ్యము నిమిత్త మెన్ని రక్త**
**బిందువులు ప్రీతి వసుధ కర్పింపగలుగు**
**వాఁడు భూలోకముననన్ని వర్షశతము**
**లమరుఁడై యుండు కీర్తి కాయంబుతోడ"**

అని పలికించారు.

అలాగే చిత్రాభ్యుదయంలో కూడా సమకాలీన సమాజాన్ని ప్రతిబింబింప చేశారు. తెలుగువారికి విశిష్ట గ్రంథాల్ని అందించిన కాళ్లకూరివారు వారి రచనల వల్ల ఇప్పటికీ జీవిస్తున్నారు. ఇప్పటికీ సమాజాన్ని పీడిస్తున్న వరకట్నాన్ని నిరసిస్తూ 'వరవిక్రయం' నాటకంలో కాళింది పలు కులు నేటి యువతులకు ఆదర్శం కావాలని భావిస్తూ ఆ పద్యంతో ఈ వ్యాసాన్ని ముగిస్తున్నాను.

**"నాడు ప్రతినంబు వినుము ప్రాణములనైన**
**విడిచెదంగాని యడిగిన విత్తమిచ్చి**
**వరుని గొని తెచ్చినట్టి వివాహమునకు**
**సమ్మతింపనా రాట్నము సాక్షిగాను"**

★



సమకాలీన రాజకీయాలపై సరికొత్త పంథాలో పాఠకులను ఉరకలెత్తించే పుస్తకం 'పొలిటికల్ క్లాక్'. ఈ కాలఘంటిక జాతీయవాదానికి మేలుకొలుపు. జాతి విద్రోహ చర్యల పాలిటి మరణ మృదంగం. దాదాపు 300 పేజీలతో "అట్ట"హాసంగా, కట్టు దిట్టంగా తీర్చిదిద్దిన తెరవెనుక హస్తాలకు ముందుగా ధన్యవాదాలు. రచయిత డాక్టర్ పి.భాస్కరయోగి ఈ గ్రంథంలో విడివిడిగా రాసిన 54 వ్యాసాలను పొందు పరిచిన విధానం రాజకీయ పరిస్థితి గురించి సమగ్రమైన అవగాహనతోపాటు జాతీయ భావన, జాతి అభిమానం పెంచేలా ఉన్నాయి. వంగి వంగి సలాం చేసే సలాముల పాలిటి వీరఖడ్గం వీరి కలమంటే అతిశయోక్తి కాదు.

భాస్కరయోగి 'కలం యోధుడు'. పరిశోధన కలంగా, సృజనాత్మకత సిరాగా; వాడిగా, వేడిగా; వడ్డించడం రచయితకు వెన్నతో పెట్టిన విద్య కాబోలు! ''గతి శీలవమైన'' రాజకీయాలను ప్రగతిరథానికి సంధించి సారథ్యం నెరపడం ఆషామాషీ కాదు. అది యోగులకే సాధ్యం. భాస్కరయోగి జాతీయ భావన ఉన్న బుద్ధిజీవిగా సాయికృష్ణ పేర్కొన్నారు. ఇది ఒక నిదర్శనం!

గతంలో జాతికి జరిగిన ఘోరాన్ని ప్రస్తావిస్తూ, పద్మశ్రీ చౌదరి, దేవాలయ సంస్కృతికి, జరిగిన అపచారాన్ని, అవమానాన్ని ఎండగట్టారు. బాగ్దాదు బజార్లలో భారతీయ స్త్రీలను, పిల్లలను, తెగనమ్మిన వేయేళ్ల తురుష్క పరిపాలనను దుయ్యబట్టారు. అబ్రహామిక్ మతాల వరనదాడిని, వలన విధానాలను, గుర్తు చేశారు. సనాతన ధర్మం గురించి ఓనమాలు తెలియని (వి)నాయకులు ధర్మధ్వజులు. వారి ఉపన్యాస విన్యాసాలు రాజకీయ లబ్ధి కోసమేనని ప్రజలకు తెలుసు. మనుచక్రవర్తి భరతవర్షాన్ని ఏలిన విషయం, సీత సముద్రం నుంచి మధ్యధరా సముద్రం వరకు, పాకిస్తాన్ ఇండోనేషియా, ఇరాన్ లాంటి దేశాలు భారతఖండంలోని అంతర్భాగాలేనని, సింధు నాగరికత, హిందూధర్మం, పురాతనం, నూతనం, సనాతనం అని, ప్రపంచానికి మరోసారి గుర్తు తేవడానికి "పొలిటికల్ క్లాక్" లాంటి పుస్తక ఆవిష్కరణలు చాలా అవసరం.

మొదటి వ్యాసం "నిండు జాబిలి ఒకవైపు – చుక్కలు ఒకవైపు". ఓట్ల కోసం నోట్లు పంచడమే కాకుండా, పదవికోసం పాట్లుపడే ప్రతిపక్షాల "నకారాత్మక ప్రచారం" గుట్టురట్టు చేస్తున్నది. వీటి ఏకైక లక్ష్యం మోదీని గద్దిదింపడమేనని ప్రజలకు తెలిసింది. ఆ 'నిశ్శబ్ద విప్లవం' పరిణామమే, మేధావి వర్గం నోరు మూయించి, మోదీ నాయకత్వంలో బీజేపీకు ద్వితీయ విజయానికీ సోపానం అయింది. "సర్జికల్ స్ట్రైక్" ద్వారా మోదీ ప్రభుత్వం దేశ భద్రతకు ఎంతటి ప్రాధాన్యత కల్పించిందో ప్రజలు గమనించారు. డెబ్బై ఏళ్లుగా దేశంలో పాతుకుపోయిన


# "పొలిటికల్ క్లాక్"

అవినీతి కుళ్లును తొలగించి, అందరిని కలుపుకుని, అభ్యుదయం దిశగా, విశ్వసనీయంగా, అడుగు కదుపుతున్నందుకు జేజేలు పలికారు. చంద్రబాబు జయచంద్రుడిలా ఆనాడు వెన్నుపోటు పొడిచి, ఈనాడు మోదీ విధానాలను పొగడడం గమనించదగ్గ విశేషం.

"మోదీపై యుద్ధం వెనుక రహస్యం" అన్న వ్యాసం (5-38), 2004-2014 మధ్యన సోనియా మైనో ఆధ్వర్యాన, యు.పి.ఏ ప్రభుత్వం చేసిన అవినీతి వ్యవహారాలను, తీవ్రవాదులు సార్వభౌమత్వానికి విసిరిన సవాళ్లను కుటుంబ పాలనను ప్రస్థా వించింది. మొగుణ్ణి కొట్టి మొగసాలకు ఎక్కిన చందంగా, మత ప్రాతిపదికన దేశాన్ని విభజించి, పాలిస్తున్న కాంగ్రెసు ఆధిపత్యపు పోరులో భాగమే గోధ్రా సంఘటన అని, 27-2-2002న రామ భక్తులకు నిలువునా కాల్చిన పాప ఫలమే ఈ రోజు కాంగ్రెసు పతనానికి మూలకారణం అని, కాంగ్రెసు ప్రధానమంత్రి పీవీతోపాటు మోదీని జైలుపాలు చేయడానికి సోనియా -వాద్రా కాంగ్రెసు శతవిధాలా ప్రయత్నించింది అని ప్రజలకు తెలుసు. దిగ్విజయ్ సింగ్, మణిశంకర్ అయ్యర్, వామపక్షాలు, కుహనా లౌకికవాదులు అనే "దుష్టచతుష్టయం" మోదీని గద్ది దింపడానికి చేసిన పన్నాగాలన్నీ విఫలం అయ్యాయి. ఆయన ముస్లిం వ్యతిరేకి అని, ఆరెస్సెస్ అతివాది అని, గాలి దుమారం రేపింది. ఆనాడు అంతర్జాతీయ శక్తులతో చేతులు కలిపి, మోదీకి అమెరికా వీసా రాకుండా అడ్డుపడ్డ శక్తులు, ఈనాడు రాహుల్‌గాంధీ లాంటి ప్రబుద్ధులు, బాహాటంగా విదేశీశక్తులను కలుగజేసుకోమని వంగి ప్రార్థిస్తూ, దేశానికి తల వంపులు తెస్తున్నారు. మరింత ఒత్తిడి పెంచడానికి, మత అసహనం పేర జాతీయ అవార్డు వాపసీ నాటకం ఒక ఉద్యమంగా చేపట్టిన లాబీ చివరికి అపహాస్యపు పాలు కావడం సహజం. ఈనాడు మోదీ ప్రభుత్వం అంతర్జాతీయంగా సాధించిన ఘన విజయం, ఆర్థికరంగాన్ని 3.5 ట్రిలియన్ల డాలర్లకు పెంచిన వైనం ప్రజలకు తెలుస్తున్నది. కొందరు (అ)న్యాయవాదులు రామమందిర నిర్మాణానికి మోకాళ్లు అడ్డి కోర్టులను ఆశ్రయించి, దేశ సౌభా గ్యానికి గండికొట్టే ప్రయత్నాలు కొనసాగిస్తున్నారు. రానున్నది రామరాజ్యమేనని, రామభక్తుల త్యాగఫలమేనని, ఆశావహులు ఎదురుచూస్తున్నారు. కాశీ, అయోధ్య, మధురల పునర్వైభవం ఆశిస్తున్నారు.

హిందువు ఎవరు? హిందూ ఆత్మగౌరవం అంటే ఏమిటి? అన్న ప్రశ్నలకు దీటైన సమాధానం తరువాతి వ్యాసం (11-77). స్త్రీకి స్త్రీ శత్రువు అన్న నానుడి, హిందూధర్మానికీ అన్వయిస్తుంది. ఆ కాలంలో అంభి, జయచంద్రుల్లా ఈ కాలంలో కొందరు హిందువులు ధర్మద్రోహులు, వారి అధికార గర్వం, అధికారదాహం, మరింత పెడదారి పట్టిస్తున్నది.

కె.సి.ఆర్. "హిందూగాళ్లు-బొందుగాళ్లు" అనడం కేవలం రాజకీయం. నామాలు దిద్దుకుని, తలపాగా




**పొలిటికల్ క్లాక్**

**రచన :** డా॥ పి. భాస్కరయోగి

**ప్రతులకు : సాహిత్యనికేతన్,** బర్కత్‌పురా, హైదరాబాద్-500027

**ఫోన్ :** 040-27563236

**వెల :** రూ. 400/-

పెట్టుకుని, భద్రాద్రి రాముడి కోసం ముత్యాలు తలమీద పెట్టుకుని వెళ్లడం, యాగాలు చేయడం, జాతరలు నడపడం నటన కాకపోతే రామరాజ్యం గురించి అవహేళనగా మాట్లాడడం దేనికని భాస్కర యోగి చేసిన అభియోగం సరైనదే! సంతర్పణలు, పూజలు, పైపై మెరుగులు, ధర్మధ్వజుల చాటుమాటు ప్రవర్తన, నటనలలో జాతీయత, ఆత్మగౌరవం, గుండుసున్నాలే. జాతీయతతో కూడిన హిందూత్వం, హిందువుల ఆత్మగౌరవం, కాపాడుకోవలసిన బాధ్యత అందరిదీ. రాజకీయాలకు అతీతంగా ఆలోచించ వలసిన విషయం ఇది. జాతి భవిత గురించిన ప్రధాన అంశం కూడా ఇదే!

భవిష్యత్తు భారత యువతదే! పాశ్చాత్య విద్యావిధానాన్ని ప్రక్షాళన చేసి, దేశాన్ని రక్షించు కోవడం తక్షణ కర్తవ్యం అంటాడు రచయిత (23-132) జాతీయ విద్యాపరిశోధన సంస్థ (NCERT) పాఠశాలలో విద్యాబోధన గురించి సంస్కరణలు చేపట్టింది. వివాదాస్పదమైన ప్రకరణాలను చరిత్ర పుస్తకం నుంచి తొలగించి, విద్యార్థులతో విశాల దృక్పథం కల్పించకపోతే చరిత్ర పునరావృతం అవుతుంది. మెకాలే పద్ధతిలోనే యువతరం మూసపోసినట్టు తయారై "వంగినవాడికి వంగి సలాం" కొట్టవలసి వస్తుంది. తెలంగాణాలో ఇంటర్ విద్యకి, మ్యాగ్నటిక్ సంస్థకు ఉన్న లంకె ఏమిటో తేలాలి. పశ్నపత్రాల లీకేజీ గురించి విస్తృతమైన చర్యలు చేపట్టాలి. మదనమోహన మాలవ్యాలా విశ్వవిద్యా లయాలలో బంధుప్రీతికి 'బ్రేకు' వేసే నిజాయితీ యంత్రాంగం లేకపోతే ఉన్నత విద్య బుగ్గిపాలవుతుంది, యువత భవిత భ్రష్టుపడుతుంది. ఎమ్.సి.చాగ్లాలా విద్యామంత్రులు మొండి పట్టుపట్టితే, ఎక్కడి గొంగళి అక్కడే ఉంటుంది. జె.ఎన్.యు. లాంటి ప్రఖ్యాత విశ్వవిద్యాల యాలు తీవ్రవాద సంస్థలకు, వామపక్ష మేధోజీవులకు, నిలయాలుగా తయారవుతాయి. "తుకడే తుకడే" గ్యాంగులు రెచ్చిపోతాయి. కురుక్షేత్రాలు మొదలవుతాయి. ధనార్జనకు బదులు సత్యజ్ఞాన సముపార్జన కోసం పరిశోధనలు జరగాలి. విశ్వవిద్యాలయాలు అందుకు నిధానాలుగా మారాలి.

ప్రస్తుతం "కేంద్రంపై యుద్ధం" తప్ప ప్రతిపక్షాలకు ఎలాంటి పూచీ పేచీ లేదు (44-242). ఆది నుంచి పరిపాలనా క్రమంలో చక్రవర్తి సార్వభౌమత్వం సామంత విధేయత కలిసి నడుస్తూనే ఉన్నాయి. సామంతరాజులు కప్పం చెల్లించి, తమ పరిధిలో పరిపాలనను సజావుగా సాగించేవారు. అవసరం వచ్చినప్పుడు చక్రవర్తి సాయం కోరేవారు, అందించేవారు, భారత రాజ్యాంగం ఆ విధంగానే కేంద్ర, రాష్ట్ర పరిధుల్ని, వారి బరువు బాధ్యతల్ని నిర్దిష్టంగా రాజ్యాంగబద్ధం చేసింది. కేంద్రం బలహీనమైతే రాష్ట్రాలూ దెబ్బతింటాయి. నెహ్రూ సారథ్యంలో అలా జరిగింది. కశ్మీర్ విషయంలో పటేల్ కల్పించుకోకపోతే, పాకిస్తాన్‌లో చేరి ఉండేది. కేంద్రం "నీతి ఆయోగ్" ద్వారా వికేంద్రీకరణ చేపట్టింది. తమ "ఎజెండా" కోసం పశ్చిమబెంగాల్, కేరళ, తెలంగాణ, తమిళనాడు లాంటి రాష్ట్రాలు "కయ్యానికి కాలుదువ్వుతున్న" మాట నిజం. రాజకీయ ప్రయోజనం కోసం జాతిని, నీతిని తాకట్టుపెట్టడం ఆత్మహత్యా సదృశం - అన్న భాస్కరవాణి అక్షరసత్యం.

ఇలాంటి ఆణిముత్యాలు ఎన్నెన్నో ఈ గ్రంథంలో ఉన్నాయి. యువతరానికి చక్కని అవగాహన కల్పించి, ముందుకు నడిపించే ప్రయత్నంలో భాస్కరయోగి సాహసో పేతంగా అడుగుముందుకు వేశారు. ఆ అడుగుజాడల్లో నడిచి, నడిపించే బాధ్యత, బరువు, ప్రతి భారతీయుడిదీ! ★

నైజాం విముక్త స్వాతంత్ర్య అమృతోత్సవాలు

# నిజాం మీద పోరుకు అడుగులు నేర్పిన




**ఇప్పుడు హైదరాబాద్ అంటే ప్రపంచ విఖ్యాత నగరం. ఇది అందరికీ తెలుసు. కానీ ఇదే ఒకనాటి హైదరాబాద్ సంస్థానమనీ, అందులో మన పూర్వీకులు, అంటే హిందువులు దినదిన గండం–నూరేళ్ల ఆయుష్షు అన్నట్టుగా, కట్టు బానిసలు కంటే కడుహీనంగా నికృష్ట జీవనం గడిపారని చాలామందికి తెలియదు. ఆగస్టు 15, 1947న భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చినా హైదరాబాద్ సంస్థానానికి రాలేదనీ వారికి తెలియదు. స్వేచ్ఛకోసం ప్రజానీకం మరో స్వాతంత్ర్య పోరాటం చేస్తే, పదమూడు నెలల రెండు రోజులు ఆలస్యంగా సెప్టెంబరు 17, 1948న హైదరాబాద్‌కు స్వాతంత్ర్యం వచ్చిందనీ తెలియదు.**

సంస్థానంలో మెజారిటీ ప్రజలు హిందువులు. నిజాం రాజ్య పునాదులలో ఉన్నదంతా హిందువుల శ్రమ. ఆ సౌధం నిలిపినదీ వారే. వీరు ప్రధానంగా శాంతి కాముకులు. ఈ వాస్తవం మరచిన నిజాం హిందూ ప్రజానీకం ఆచార వ్యవహారాలని, సంప్రదాయాలని, విద్యా విధానాన్ని అస్తవ్యస్తం చేసి, తన అదుపులో పెట్టుకోవడానికి అనుసరించని దుర్మార్గం లేదు. చరిత్ర పుటలు తిరగేస్తే మనకు కన్పించే నిజాం నైజం ఇదే. మత మార్పిడులకై ప్రత్యేక నిధి ఏర్పాటు చేశారంటేనే పరిస్థితిని అంచనా వేయవచ్చు. మత వ్యవహారాలు చూసే శాఖ ఉమూరే ముజహబి. హిందూ ఖైదీలను ముఖ్యంగా ఆడ ఖైదీలను ముల్లాలు ప్రత్యేకంగా జైళ్లకు వెళ్లి, మతం మార్చేవారు.



**కాశింశెట్టి సత్యనారాయణ**
విశ్రాంత ఆచార్యుడు

46వ నంబర్ ఫర్మానా (1920) ప్రకారం హిందూ సార్వజనిక కార్యక్రమాలన్నీ నిషిద్ధం. జాతీయ నాయకులు లోకమాన్య బాలగంగాధర్ తిలక్, బిపిన్ చంద్రపాల్ వంటి వారి ఫోటోలపైన, వందేమాతరం నినాదంపైన నిషేధం విధించారు. గస్తీ నిషాన్ తిరుపవన్ తెచ్చిన 53వ నంబరు ఫర్మానా మరింత కఠినమైనది. 53 నంబర్ ఫర్మానా పాఠశాలల్లో తెలుగును బోధనా భాషగా నిషేధించింది. పత్రికలపైనా ఆంక్షలు విధించింది. ఉర్దూ మాధ్యమంగానే విద్యావ్యవస్థ సాగింది. ఇక చాకలి, మంగలి, కుమ్మరి, కమ్మరి, వడ్రంగి వంటి వృత్తిపనుల వారు వెట్టి చాకిరీతో బ్రతుకులీడ్చేవారు. అర్థాకలితో నకనకలాడుతూనే అధికారుల సవారీ ముందు జంతువుల్లా పరుగెత్తేవారు. ఒంటినిండా బట్ట, కడుపునిండా తిండి రెండూ లేవు.

ఇలాంటి సమాజంలో కొత్త ఉషోదయమే ఆర్య సమాజ్ రాక. గురుకులాల స్థాపన, జాతీయ భాషగా హిందీ, వేదా ధ్యయనం, స్త్రీవిద్య, సమాజంలో జవసత్వాల కోసం అఖాడాలు (వ్యాయామశాలలు) ప్రారంభించడం, సత్‌సంఘాలు, యజ్ఞ సంస్కారం, గోవధ నిషేధం, మతమార్పిడి నిరోధం, శుద్ధి, స్వధర్మ స్వజాతి, స్వదేశీ, రాష్ట్ర చింతన, సంఘటిత సమాజం అవసరాన్ని గుర్తించేటట్టు చేసింది. వీటి సాధనకు ఆర్య సైనికులు ఇక్కడ సత్యాగ్రహం చేశారు. 'ఇంతటి క్రమశిక్షణతో సుదీర్ఘకాలం సాగిన సత్యాగ్రహాన్ని నా జీవితంలో మొదటిసారి చూశాను. ఇది అద్భుతమైనది' అని మహాత్మాగాంధీ ఆర్యసమాజ్ సత్యాగ్రహాన్ని గూర్చి అన్నారు. తరువాత మనసు మార్చుకున్నారు. ఈ సత్యాగ్రహంలో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘం సభ్యులు కీర్తి ప్రతిష్టలను ఆశించకుండా వందలసంఖ్యలో పాల్గొన్నారు. దీని వివరాలు శ్రీ నానాపాల్కర్ 'హెడ్గేవార్' అనే గ్రంథంలో పేర్కొన్నారు. నాటి ప్రముఖ సంఘ నాయకులెందరో ఉద్యమానికి ఊతం ఇచ్చారు.

ఇలా నిజాం పాలన అంతం కోసం ఆర్య సమాజం, హిందూ మహాసభ, రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్, కాంగ్రెస్, కమ్యూనిస్టులూ ఇతరులు పోరాడారు. ప్రజల మనోబలాన్ని, పోరాటశక్తిని గ్రామగ్రామాలకు అన్ని వర్గాలలోకి తీసుకువెళ్లిన ఘనత ఆర్య సమాజానిది. కాని దురదృష్టవశాత్తూ ఆర్య సమాజం పాత్ర, ప్రాధాన్యాలను కుహనా లౌకికవాదులు తగ్గించివేశారు. కమ్యూనిస్టుల కంటే ముందు నైజాంను ఎదిరించి పోరాడి ప్రాణాలను తృణప్రాయంగా వదిలినవారు ఆర్యవీరులే. దాదాపు పన్నెండు వందల సంవత్సరాలు పరాయి పాలనలో అవసాన దశకు చేరిన హిందూ సమాజాన్ని వెన్నుతట్టి లేపి 'ఎన్నటికి విదేశీయుల రాజ్యం శిరోధార్యం కాజాలదు' అని ఘంటాపదంగా చెప్పిన ధీశాలి స్వామి దయానంద. ఆయన స్థాపించిన ఆర్యసమాజ్ దేశ స్వాతంత్ర్యం కోసం స్వరక్షణ కోసం అవిరళ కృషి చేసింది. హైదరాబాద్ సంస్థానంలో హిందువుల ధార్మిక స్వాతంత్ర్యానికి జాతి పరిరక్షణకు ఆర్య సమాజం సత్యాగ్రహం ద్వారా బాటలు వేసింది.

హైదరాబాద్ సంస్థానంలోని బీడు జిల్లా దారూర్‌లో గోకుల్ ప్రసాద్ కృషితో మొదటిగా 1891లో ఆర్యశాఖ ప్రారంభమైంది. గిరిజానంద సరస్వతి ఆధ్వర్యంలో 1892లో హైదరాబాద్‌లోని సుల్తాన్ బజారులో ఆర్య సమాజ స్థాపన జరిగింది. మొదటి అధ్యక్షులు కామత్ ప్రసాద్. మంత్రిగా (నిర్వాహకులు) ఆదిపూడి సోమనాథరావు, ప్రధాన్‌గా లక్ష్మణ్ దాస్, ధర్మోపదేశకులుగా పండిత హరిహరదేవ్ నియుక్తులయ్యారు. క్రమక్రమంగా రాష్ట్రమంతటా విస్తరించిన ఆర్య సమాజం విశ్వరూపం నిజాంకు వణుకు పుట్టించింది. అదే సమయానికి ఆదిపూడి సోమనాథరావు దయానంద సరస్వతి ప్రఖ్యాత గ్రంథం 'సత్యార్థ ప్రకాశ్'ను తెలుగులోనికి అనువదించారు.

ఈ సమాజ ఆవిర్భావానికి ముందు మతాంతరీకరణ చెందిన హిందువులను తిరిగి

# ఆర్యసమాజ్

స్వధర్మంలోనికి తెచ్చే ప్రక్రియ అంటూ ఏదీలేదు. ఇటువంటి మతమార్పిడి వలన ఈ దేశానికి, హిందూ సమాజానికి శాశ్వతంగా వాటిల్లే నష్టం గురించి అంతగా పట్టించుకునేవారు కాదు. హిందూ జనాభా తరగటం ఇతర మతాల జనాభా పెరిగేది. ఇది ఓ పథకం ప్రకారం చేసిన పనే. దూరదృష్టి గల దయా నంద హిందూజాతి, దేశ క్షేమాన్ని గుర్చి ఆలోచించి శుద్ధి (పునరాగమన) సంస్కారాన్ని హిందూ సమాజానికి అందించాడు. లక్షలాదిగా మతం మారిన హిందువులను స్వధర్మంలోకి తీసుకొచ్చారు.

ప్రజల్లో ఐకమత్యం పెంపొందిస్తూ రామచంద్ర దెహల్వి ప్రసంగ ధార హైదరాబాదు వాసుల్లో సామాజిక స్పృహను అమితంగా కలిగించింది. పండిత నరేంద్రజీ రచనలు, ఆర్య సమాజ్ పత్రిక 'వైదిక ఆదర్శ' ప్రజానీకానికి చక్కని సందేశాన్ని అందజేశాయి. ఆర్య సమాజ్ ప్రచారాన్ని అరికట్టి జనబాహుళ్యాన్ని లొంగదీసుకోవాలనే ఉద్దేశంతో "ఇత్తెహదుల్ ముసిల్మాన్" తబ్లిక్ అనే పోటీ సంస్థలను, దీన్‌దార్ ఉద్యమాన్ని నిజాం ప్రారంభించాడు. 1934లో 'వైదిక ఆదర్శ', సత్యార్థ ప్రకాశ్ గ్రంథాన్ని నిషేధించాడు నిజాం. అదే సంవత్సరం ఏప్రిల్ 12న హోమాలు, హవనాలు చేయడాన్కి సత్‌సంఘాలు నిర్వహించుకోరాదని హుకుం జారీ చేశాడు. నిజాం విధించిన నిర్బంధాల్ని ఎదిరించి నిలిచిందీ ఆర్య సమాజం. మజ్లిస్ అధ్యక్షులు బహదూర్ యార్జంగ్ హైదరాబాదుకు ఒక రహస్య సర్క్యులర్ పంపాడు. అందులో పేద హరిజనుల్ని (నేడు ఎస్సీలు) పెద్ద సంఖ్యలో ముస్లింలుగా మతం మార్చాలనీ, ఈ పని అత్యంత గోప్యంగా జరగాలనీ ఉంది. రాష్ట్రంలోని తమ శాఖలన్నింటిని అప్రమత్తం చేసింది. ఈ కార్యభారాన్ని శ్రీ డా॥ పండిత్ నరేంద్రజీకి శ్రీ బలదేవ్ పతంగికి అప్పగించారు. వారు మిర్యాలగూడ, సూర్యాపేట, పరకాల వరంగల్, బావుపేట, దేవర కద్ర, దేవరకొండ, ప్రాంతాల్ని సందర్శించి ఇస్లాం పుచ్చుకున్న దాదాపు పదివేలమంది హరిజనుల్ని తిరిగి హిందూమతంలోనికి తీసుకువచ్చారు. ఈ విషయంలో చంద్రపాల్ కృషి గొప్పది. వరంగల్ జిల్లాలో ఆయన ఎంతో చైతన్యం తీసుకువచ్చారు.

వరంగల్ జిల్లాలోని మానుకోట, నర్సంపేట, పర్కాల ములుగు, చల్వాయి, పెద్ద పెండ్యాల, చినపెండ్యాల, పల్లగుట్ట, ఘనపురం, ఉర్సు, కరీమాబాదు, రంగసాయిపేట, మడికొండ, ధర్మసాగరం, హసన్‌పర్తి, రాజారం, తాటికాయల, కాజీపేట, కడిపికొండ, ఆరెపల్లి, దామెర, నాగారం, జిమ్మికుంట, కమలాపురం మొదలైన గ్రామాల్లో ఆర్యశాఖలు ప్రారంభమైనాయి. అవే సమాజ సంరక్షణా కేంద్రాలుగా పరివర్తనం చెందాయి. ఇటువంటి నిర్మాణాత్మక కార్యక్రమాల్లో నిరంతరం పాటుపడ్డ వారిలో చెరకు కాంతయ్య, కాళోజీ నారాయణరావు, గార్లపాటి రాఘవరెడ్డి, పండిత వెంకటేశ్వరశాస్త్రి, కటంగూరు కేశవరెడ్డి, పాప వినాశార్య, పల్లా రామకోటార్య, బుర్రా కృష్ణస్వామి, నరసింహార్య, విలాసీరాం, పొత్కపల్లి కొండలరెడ్డి,



తిరుపతిరావు, ఇటికాల మధుసూదన్‌రావు, వి.జనార్దన్ గుప్త, మద్దాల అనంతయ్య, ముల్కల భూమయ్య, ఏటూరి వెంకటేశ్వర్రావు, మంత్రిప్రగడ వెంకటేశ్వర్రావు, బుర్రా శ్రీహరి, గుజ్జారి సత్యప్రకాశ్, గంగు సత్యనారాయణ మున్నగు వారెందరో నిరంతరం శ్రమించి ఆర్య సమాజ శాఖలను స్థాపించి, ప్రజల్లో చైతన్యం రగిలించారు. స్వాతంత్ర్య సమరం కోసం సమాయత్తం చేశారు. మత మార్పిడిలను సమర్థంగా ఎదుర్కొని శుద్ధి కార్యక్రమాన్ని ఉధృతంగా కొనసాగించారు ఆర్య సమాజ కార్యకర్తలు. దీనితో బహదూర్ యార్జంగ్, ఆర్య సమాజం పెరిగేకొద్దీ నిజాం ప్రతీ కార్యక్రమాన్ని నిషేధించడం ప్రారంభించాడు. నిజాం విధించిన ప్రతి నిషేధాజ్ఞను ధైర్యంగా ఎదిరించడం వలన ఆర్య సమాజానికి, నిజాంకు ప్రచ్ఛన్న యుద్ధం ప్రారంభమైంది.

నిజాం ప్రభుత్వం ఆర్య సమాజం మీద ఎంత కఠినంగా వ్యవహరించాడో చెప్పేందుకు అనేక రుజువులు ఉన్నాయి. అందులో కొన్నింటిని చూద్దాం: హైదరాబాదులో జరిగిన నవ యువక సమ్మేళనంలో పండిత నరేంద్రజీ 'హైదరాబాద్ స్టేట్ 82 వేల చ॥కిలో మీటర్ల సువిశాల చెరసాల' అన్నందుకు ఆరు నెలలు జైలు శిక్ష వేశాడు నిజాం. 'ఈ సంస్థానంలో ఏ కోర్టులో కూడా హిందువులకు న్యాయం జరగడం లేదు' అన్నందుకు గణపతిలాల్జీకి మూడు నెలలు జైలు శిక్ష వేశారు. కల్యాణి ప్రాంతంలో ఆర్య సమాజాన్ని ప్రచారం చేసున్నాడనే కారణంగా మోహన్ సింగ్‌ను, మురఖేడ్‌లో యజ్ఞగుండాన్ని పెట్టే ప్రయత్నం చేశాడని చౌదరి శ్రీరాంను జైలులో వేశారు. నాగర్‌కోయిల్‌లో రఘునాథ ప్రసాద్, ఘనశ్యాం ప్రసాద్ అనే ఇద్దరు అన్నదమ్ములు యజ్ఞాలు చేయిస్తున్నారని శిక్షించారు. బీదర్‌లో భీమశంకర్ అఖాడాకు అనుమతి లేదని తాలూకా తహశీల్దారు మూయించాడు. అక్టోబరు 29, 1932న హల్లీఖేడ్‌లో బన్సీలాల్ శ్రీరామచంద్ర రావు ఇంట్లో ఉపన్యసించడం నేరమని మండల అమీన్ నోటీసు పంపాడు.

జూన్ 26, 1933న హల్లీఖేడ్‌లో నడిపే పాఠశాలకు అనుమతి లేదని మూయించారు. జూన్ 18, 1937న యజ్ఞాలు చేయడం చట్టవిరుద్ధమని ప్రకటించారు. ఏప్రిల్ 5, 1938న హైదరాబాద్‌లో ఉపన్యసించడానికి వచ్చిన పండిత దేవేంద్రనాథ్ శాస్త్రిని నిజాం పోలీసులు ఆపడానికి ప్రయత్నించారు. నిజాం ప్రభుత్వం, పాసిస్టు, నాజిస్టు, కమ్యూనలిస్టు పరిపాలనపై ఆనాటి పరిస్థితులను విమర్శించిన శ్రీరామ్‌శర్మ, రాజారాం శాస్త్రి, హకీం గణపతిరావు, చంద్రపాల్, విష్ణు భగవంత్, స్వామి సత్యానంద్‌లను మే 2, 1939న అరెస్టు చేసి శిక్ష వేశారు. ఆర్య సమాజంపై ఇలాంటి కక్ష సాధింపులు అనేకం నిజాం చేశాడు.

భారతదేశాన్ని పరాయి పాలన నుంచి విముక్తం చేయడానికి ఎందరినో స్వాతంత్ర్య సమరయోధులుగా తయారుచేసిన ఘనత ఆర్య సమాజానిదే. శ్యాంజీ కృష్ణవర్మ, లాలా హరదయాళ్, భాయి పరమానంద, మదన్‌లాల్ ధీంగ్రా, రాంప్రసాద్ బిస్మిల్, అస్ఫాఖుల్లా, సర్దార్ భగత్‌సింగ్, చంద్రశేఖర్ ఆజాద్, స్వామి శ్రాద్ధా నంద, లాల లజపతిరాయ్, బాబూ రాజేంద్ర ప్రసాద్, భారత ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్‌పటేల్, లాల్ బహదూర్ శాస్త్రి, చౌదరి చరణ్‌సింగ్, నిజాంను హత మార్చడానికి ప్రయత్నించిన నారాయణరావు పవార్ వంటి వారంతా ఆర్య సమాజీయులు. లేదా దానితో ప్రభావితమైనవారే. ఆనాడు రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్, ఆర్య సమాజం నిజాం వ్యతిరేక ఉద్యమం నడవకపోయివుంటే ఈనాడు తెలంగాణాకు స్వాతంత్ర్యం వచ్చేది కాదు, వచ్చినా ముస్లిం ఆధిపత్య ప్రాంతంగానే ఉండేది. రెండవ కశ్మీర్‌గా మారి ఉండేది. ★


సోరోస్

నరేంద్ర మోదీ నాయకత్వంలోని భారత ప్రభుత్వాన్ని పడగొట్టడానికి ప్రజలను రెచ్చగొట్టేందుకు, ఆ దిశగా వారిని నడిపేందుకు ఒక బిలియన్ అమెరికన్ డాలర్లు కేటాయించినట్టు స్వయంగా చెప్పాడతడు. పాశ్చాత్య దేశాలలో, ఆఖరికి భారతదేశంలో హిందుత్వ పట్ల ద్వేషం పెంచేందుకు శక్తి వంచన లేకుండా పాటు పడుతున్నవాళ్లలో కచ్చితంగా వినిపించే పేరు అతడిది. ఇంత వికృత, వింత మనస్తత్త్వం ఇంకెక్కడా లభ్యం కాదు. ప్రజాస్వామ్య ప్రభుత్వాలను కూల్చడం ఇతడికో సరదా? ఆ స్థానంలో క్రైస్తవానికి అనుకూలమైన ప్రభుత్వాలను ప్రతిష్టిస్తూ ఉంటాడు. సేవ అంటాడు. ప్రజాస్వామ్య అనుకూల ఉద్యమాలు అంటాడు. సేవా కార్యక్రమాల పేరుతో ఇతడు పడేసే డబ్బులో విద్యకి దక్కేది ఐదు శాతం. ప్రజాస్వామ్య అనుకూల ఉద్యమాలకి 35 శాతం కేటాయిస్తాడు. ఇక్కడ ప్రజాస్వామిక పునరుద్ధరణ ఉద్యమాలు అంటే ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వాల మీద రైతుల పేరుతో, మైనారిటీల పేరుతో అరాచక శక్తులను ఉసిగొల్పడమే. ఇదంతా చేస్తున్నది జార్జ్ సోరోస్.

# అతడొక విలువల వి

**భా**రత్, ఇంగ్లండ్, అమెరికా వంటి దేశాలలో సోరోస్‌కు ఉన్న ప్రతిష్ట ఇలాంటిదే. అతడు దాతృత్వం పేరుతో ప్రపంచంలో దానవత్వం నింపుతున్నవాడు. భారత విదేశాంగమంత్రి ఎస్. జైశంకర్ కొద్దికాలం క్రితమే సోరోస్ గురించి ప్రపంచానికి తెలియచేశారు. తాజాగా టెస్లా మోటర్స్, ట్విటర్ వ్యవస్థల సీఈఓ ఎలాన్ మస్క్ సీఎన్‌బీసీ అనే ప్రపంచ ప్రఖ్యాత టీవీ చానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో సోరెస్ మీద ఇంకా ఘాటు వ్యాఖ్యలు చేశారు. డేవిడ్ ఫేబర్ చేసిన ఇంటర్వ్యూ అది. ఆ సంభాషణలోనే సోరోస్ ఎలాంటి వాడూ అంటే, మార్వెల్ కామిక్స్‌లో కనిపించే విలన్ మేగ్నిటో వంటివాడు అని కూడా మస్క్ విమర్శిం చాడు. ఈ మధ్య మీరు ఇస్తున్న ట్వీట్లలో అదే పనిగా సోరోస్‌ని ఎందుకు తిట్టి పోస్తున్నారని ఫేబర్ అడిగాడు. మీరంతా సోరోస్ చేసే పనులన్నీ మంచి పని అంటున్నారు. కానీ కాదు. అతడు నాగరికత అల్లికనే సమూలంగా ధ్వంసం చేయాలని కోరు కుంటున్నాడు అని ఫేబర్‌కి సమాధానం ఇచ్చాడు మస్క్. అలాంటి ట్వీట్లు పంపించడం వల్ల మీ ట్విటర్‌కు నష్టం వస్తుంది కదా! వ్యాపార ప్రకటనలు ఇచ్చేవారు వెనక్కి తగ్గుతారు కదా అని ఫేబర్ అడిగాడు. నాకు డబ్బు కంటే భావ ప్రకటనా స్వేచ్ఛ ప్రధానమని మస్క్ చెప్పాడు. నేను మనసులో ఏమనుకున్నానో అదే చెబుతాను. డబ్బు పోవడం సహా దాని పరిణామాలు ఎలా ఉన్నా నాకు నిమిత్తం లేదు అని కూడా మస్క్ చెప్పాడు. మస్క్ ఉద్దేశంలో సోరోస్ సంక్షోభాల నుంచి లాభపడాలని అను కుంటాడు. అది టెస్లా కంపెనీకి కూడా అనుభవమే. సోరోస్ కుటుంబానికి చెందిన ఫండ్ మేనేజ్‌మెంట్ సంస్థ 2022లో టెస్లాలో మొదట 42,000 షేర్లు కొనుగోలు చేసింది. దానినే 1,32,000 షేర్లు వరకు పెంచుకున్నారు. టెస్లా షేరు విలువ 68 శాతం పెరిగింది. ద్రవ్యోల్బణం, వడ్డీ రేట్ల పెంపులో కొంచెం వ్యత్యాసం రావడంతో ఈ పరిణామం జరిగింది. దీనితో సోరోస్ తన షేర్లను తీసేసి మరొక సంస్థలో పెట్టాడు. ఈ విషయం ప్రకటించడంతోనే మస్క్ ఆగ్రహించాడు. అందుకే సోరోస్‌ను అతడి విమర్శకులు సామాజిక, ఆర్థిక సంక్షోభాల నుంచి లబ్ధి పొందాలని ఎప్పుడూ చూస్తూ ఉంటాడని అంటారు. టెస్లాలో నుంచి తీసుకున్న డబ్బును ఇతడు నార్‌ఫోక్ సదరన్ కార్పొరేషన్‌లో పెట్టాడు. ఇది కూడా చిక్కుల్లో ఉంది. అమెరికా రాష్ట్రం ఒహియో, అమెరికా న్యాయ విభాగం కేసులు వేసింది. అవన్నీ ఫిబ్రవరి 3న జరిగిన ఒక రైలు ప్రమాదానికి సంబంధించినవి. ఇంగ్లండ్ బ్యాంక్‌ను బద్దలు కొట్టిన వాడిగా కూడా సోరోస్‌కు పేరుంది. పది బిలియన్ డాలర్ల విలువైన పౌండ్లను ఆ బ్యాంక్‌లో డిపాజిట్ చేసి గడువుకు ముందే ఉపసంహరించుకున్నాడు. దీనితో ఇతడికి ఒక బిలియన్ లాభం వచ్చినా, బ్యాంక్ నష్టపోయింది. బ్లాక్ వెనజ్‌డే పేరుతో 1992లో బ్రిటన్‌లో ఆర్థిక సంక్షోభం వచ్చినప్పుడు దాని నుంచి సోరోస్ ఈ విధంగా లబ్ధి పొందాడు. మస్క్ ఆగ్రహం తీరుతెన్నులు వేరే అయినా సోరోస్ వ్యక్తిత్వం ఎలాంటిదో అందులో కనిపిస్తుంది. సరిగ్గా ఇలాంటి అంచనాకే భారతదేశం కూడా ఏనాడో రావలసి వచ్చింది. అతడు నాగరికతను నిర్మూలించాలన్న ఒక రాక్షస తృష్ణ కలిగినవాడు. భారతదేశంలో జరిగిన చాలా విధ్వంసాల వెనుక సోరోస్ ప్రమేయం ఉంది. కాంగ్రెస్ వంటి పార్టీలు అతడి పలుకులనే వల్లిస్తూ ఉంటాయి.

తన విధ్వంసక సిద్ధాంతానికి ఊపు తీసుకు రావడానికి ప్రపంచ వ్యాప్తంగా వామపక్ష సంస్థలకి ఇతడు డబ్బులు ఇస్తాడు. సోరోస్ వెబ్‌సైట్ ఇచ్చిన సమాచారం ప్రకారం అతడి ఆధ్వర్యంలో నడిచే ఓపెన్ సొసైటీ ఫౌండేషన్ ఇలాంటి అవసరాల కోసం 32 బిలియన్ డాలర్లు విరాళంగా ఇచ్చింది. ప్రజా స్వామ్య పునరుద్ధరణ ఉద్యమాలు ఎక్కడ జరిగినా అతడి నెట్‌వర్క్ ఎన్నో నిధులు సమకూరుస్తూ ఉంటుంది. ఇది ప్రతి ఏడాది జరుగుతూ ఉంటుంది. ప్రజాస్వామ్య పునరుద్ధరణ అంటే ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వాలను అరాచకంతో కూల్చే ప్రయత్నం తప్ప మరొకటి కాదు.

ఇతడికి భారత్ అంటే అపారమైన ద్వేషం. అది బహిరంగమే కూడా. ఈ సంవత్సరం ఆరంభంలోనే ఇతడు ఒక ప్రకటన ఇచ్చాడు. అదాని-హిండెన్‌బర్గ్ సంక్షోభంతో ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వం గణనీయంగా బలహీనపడుతుందన్నదే ఆ ప్రకటన సారాంశం. ఆ విధంగా భారతదేశంలో రావలసిన సంస్కరణలకు ద్వారాలు తెరుచుకుంటాయని కూడా అన్నాడు. ఈ విషయాలలో నాకు అంతగా అనుభవం లేకపోవచ్చు. నన్ను మీరు తెలివితక్కువవానిగా చూడొచ్చు. అయినా భారతదేశంలో ప్రజాస్వామ్య పునరుద్ధరణ జరుగుతుందంటూ గడచిన ఫిబ్రవరిలో జోస్యం చెప్పాడు. ఈ మాటలు అనడానికి అతడు ఎంచుకున్న వేదిక- ప్రపంచ భద్రతాంశాల మీద

మ్యూనిచ్‌లో జరిగిన అంతర్జాతీయ సదస్సు. దీనిని మన విదేశాంగమంత్రి జైశంకర్, ఇతర ఉన్నతాధికారులు తీవ్రంగానే ఖండించారు. ఈ సమావేశాలలోనే అతడు అన్న మరికొన్ని మాటలు కూడా తెలుసుకోవాలి. భారతదేశం ప్రజాస్వామిక దేశమే. కానీ దేశనేత నరేంద్ర మోదీ మాత్రం ప్రజాస్వామ్యవాది కాదు. ముస్లింల మీద హింసను ప్రేరేపించే క్రమంలోనే మోదీ ఎదిగారు. ఆయన అటు స్వేచ్ఛా సమాజాలతోను, ఇతడు సంకుచిత సమాజాలతోను జమిలిగా వ్యవహారాలు నడుపుతారు. క్వాడ్‌లో సభ్యత్వం, ఆస్ట్రేలియా, జపాన్‌లతో సత్సంబంధాలు స్వేచ్ఛా సమాజాల కింద లెక్క. కానీ రష్యా నుంచి చమురు దిగుమతి చేసుకోవడం మాత్రం సంకుచితం. మ్యూనిచ్‌లో జరిగిన వేరొక సమావేశంలో మాట్లాడినప్పుడు సొరోస్ ప్రమాదకరమైన వ్యాఖ్యలు చేసిన సంగతిని కూడా జైశంకర్ గుర్తు చేశారు. భారతదేశంలో కొన్ని లక్షల మంది పౌరసత్వం ఊడగొట్టడానికి భారత ప్రభుత్వం కుట్రపన్నుతున్నదని ఆ సమావేశంలో సొరోస్ చెప్పాడు. కానీ అది జరిగిందా? అది కేవలం భారత్‌లోని మైనారిటీలలో భయాందోళనలు సృష్టించడానికి మాత్రమే ననడం సత్యదూరం కాదు. ఇతడికి ఇలా భయాందో

# ధ్వంసకుడు

ళనలు సృష్టించడంలో చాలా నేర్పు ఉందని కూడా విమర్శకులు చెబుతారు. మొత్తంగా చూస్తే ఇతడు భారతదేశ సామాజిక నిర్మాణాన్ని ధ్వంసం చేయాలని చూస్తున్నాడన్న సంగతి అర్థమవుతుంది.

మార్చి 16, 2023 నాటి సంచికలో ప్రఖ్యాత ఆంగ్ల దినపత్రిక టైమ్స్ ఆఫ్ ఇండియా ఇచ్చిన వార్త ప్రకారం సొరోస్ 2021 జనవరి నుంచి ఇప్పటి వరకు ప్రజాస్వామికవాదులైన అభ్యర్థుల మీద, అందుకు సంబంధించిన ఉద్యమాల మీద చేసిన ఖర్చు 128 మిలియన్ డాలర్లు. ఇక్కడ ప్రజాస్వామ్యమంటే సొరోన్ ప్రవచిత ప్రజాస్వామ్యమని గుర్తుంచుకోవాలి. అగ్రకులాలను తిట్టడం, కింద కులాలలో మత మార్పిడిని ప్రోత్సహించడం వంటివి చేసే చాలా మంది ప్రజాస్వామికవాదులు ఇతడి కనుసన్నలలో ఉంటారని చెబుతారు. చాలా పశ్చిమ దేశాల మాదిరిగానే ఇతడు కూడా భారత్‌లోని వాస్తవ పరిస్థితులు తెలియకుండా ప్రధాని నరేంద్ర మోదీ పైన, భారతీయ సమాజం మీద నేరుగా విమర్శలు కురిపిస్తాడు. న్యూయార్క్‌లో కూర్చున్న అత్యంత ప్రమాదకర వ్యక్తి సొరోస్, ఇతడు భారతదేశ వ్యవహారాలలో జోక్యం చేసుకుంటున్న పరాయివాడు అని ఎస్ జైశంకర్ విమర్శించారు. హంగేరికి చెందిన సొరోస్ న్యూయార్క్ కేంద్రంగా వ్యాపార సామ్రాజ్యం స్థాపించాడు. 92 సంవత్సరాలు వచ్చి కాటికి కాళ్లు చాపుకుని కూర్చున్న ఈ సొరోస్ ప్రస్తుత వ్యాపార సామ్రాజ్యం విలువ 670 కోట్ల అమెరికన్ డాలర్లు. సాధారణంగా యూదులు భారత్ పట్ల సానుకూల దృక్పథంతో ఉంటారు. ఇజ్రాయెల్‌కూ, భారత్‌కూ ఉన్న బంధం అందుకు కారణం. కానీ అదే వర్గానికి చెందినప్పటికీ సొరోన్ భారత్‌ను ప్రత్యేకంగా ద్వేషిస్తాడు. ఇతడి కుటుంబం హిట్లర్ నాజీల బారిన పడినప్పటికీ తప్పించుకున్నది. అయినా ఇతడు మానవత్వాన్ని ద్వేషించడం చూస్తే ఇతడి మానసిక స్థితిని శంకించవలసిందే. ఇతడు మానవద్వేషి అని ఎలాన్ మస్క్ విమర్శించాడు.

ప్రముఖ జర్నలిస్ట్, కేంద్ర సమాచార ప్రసార మంత్రిత్వ శాఖ సలహాదారు కంచన్ గుప్తా మాటలలో చెప్పాలంటే, నరేంద్ర మోదీని పదవి నుంచి తప్పించాలని నిరంతరం ప్రయత్నాలు చేసే వారితో సొరోస్ సత్సంబంధాలు నెరపుతూ ఉంటాడు. భారత ప్రజాస్వామిక వ్యవస్థను చులకన చేయడమే సొరోస్ మొదటి లక్ష్యమని కేంద్ర మంత్రి స్మృతీ ఇరానీ అంటారు. తన అభిప్రాయాలు భారతదేశంలో అమలు కావడానికి తన మద్దతు ఉంటుందని, అందుకే తాను మోదీని వ్యతిరేకిస్తానని చెప్పాడతడు. అలా తన కుట్రలకు మోదీ అడ్డంకిగా ఉన్నారని బాహాటంగానే ప్రకటించాడన్నమాట.

అసలు భారతదేశంలో జరుగుతున్న చాలా 'శాంతియుత' కల్లోలాల ముఖచిత్రం జార్జ్ సొరోస్‌ది మాత్రమే. నిజానికి అతడు తనదైన ప్రజాస్వామ్యాన్ని ప్రతిష్ఠించాలని కోరుకుంటున్న దేశాలలో ఒక్కొక్క చోట ఒక్కొక్క ముఖం తగిలించుకుంటాడు. చాలా దేశాలలో తిరుగుబాట్లకీ, పాలకుల కూల్చివేతకూ వెనుక ఉన్నది సొరోస్. ఓపెన్ సొసైటీ ఫౌండేషన్ ఎంచుకున్న లక్ష్యమే తనను అన్ని రకాల ముసుగులు ధరించేటట్టు చేస్తున్నదని 1995లో న్యూయార్క్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో అతడు చెప్పాడు. 2003లో జార్జియా అధ్యక్షుడు ఎడ్వర్డ్ షెవర్డ్నాజ్ పదవీచ్యుతుడైనాడు. అతడిని కూల్చడానికి జరిగిన ఉద్యమంలో తనకూ భాగస్వామ్యం ఉండడం గర్వంగా భావించానని తరువాత ఎప్పుడో లాస్ ఏంజెలిస్ టైమ్స్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో చెప్పాడు. ఒక పాపం చేసి అది తన నిర్వాకమేనని వీలైనప్పుడు వెల్లడించి, ప్రపంచాన్ని దిగ్భ్రాంతికి గురిచేయడం ఇతడి లక్షణం.

అసలు మోదీ నాయకత్వంలో భారత్ ఎదగడమే తనను బాగా బాధిస్తున్నదని సొరోస్ ఒక సందర్భంలో అన్నాడు. ఇవన్నీ దినపత్రికలలో ఇతర మాధ్యమాలలో నమోదై ఉన్నవేనన్న సంగతి గుర్తుంచుకోవాలి. అలాగే మోదీ వ్యతిరేక శిబిరంతో సొరోస్‌కు ఉన్న అనుబంధం కూడా లోకానికి తెలియనిదేమీ కాదు. పౌరసత్వ సవరణ చట్టం (సీఏఏ), మూడు వ్యవసాయ సంస్కరణలకు వ్యతిరేకంగా భారత్‌లో పెద్ద ఎత్తున అశాంతి రేపారు. దీని వెనుక సొరోస్ పేరు వినపడింది. భారత్‌లోనే మోదీ వ్యతిరేక శిబిరంతో ఓపెన్ సొసైటీ ఫౌండేషన్ ఎంతగా మమేకమై ఉన్నదో రాహుల్‌గాంధీ ఆ మధ్య నిర్వహించిన భారత్ జోడో యాత్రతో బయట పడింది. ఆ యాత్రలో రాహుల్ వెంట అనేక మంది నడిచారు. అందులో ఎక్కువ మంది బీజేపీని అడ్డం పెట్టుకుని భారతదేశాన్ని ద్వేషించేవాళ్లే. అలా రాహుల్ వెంట నడిచినవారిలో ఒకడు సలీల్ శెట్టి. ఇతడు ఓపెన్ సొసైటీ ఫౌండేషన్ ఇండియా ఉపాధ్యక్షుడే.



ఎస్. జైశంకర్



ఎలాన్ మస్క్

కేంద్రంలోని ప్రభుత్వం, అంటే నరేంద్ర మోదీ నాయకత్వంలోని బీజేపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా అన్నీ అబద్ధాలు రాయించడానికి సొరోస్‌కు భారతదేశ మీడియాలో కావలసినంత పలుకుబడి ఉంది. అలాగే ఇలాంటి పనుల కోసం ఓపెన్ సొసైటీ ఫౌండేషన్ కూడా చాలామంది ప్రజ లను, సంస్థలను మేపుతున్నది కూడా. ఇందుకు ఒక ఉదాహరణ. భారత్ పీర్. ఈ సంస్థ కశ్మీర్ గురించి పాకిస్తాన్‌కు అనుకూల ధోరణితో ప్రచారం చేస్తూ ఉంటుంది. ఎంత చిత్రమో! ఇలాంటి మానసిక వికృతులు ఉన్నవారు ప్రపంచాన్ని శాసిస్తున్నారు. ★

# రూ. 2000 నోట

# క్లీన్ నోట్ విధా

**మే 19వ తేదీన రెండు ప్రధాన పరిణామాలు చోటు చేసుకున్నాయి. ఈ రెండూ ఆర్థికవ్యవస్థకు సంబంధించినవి. అలా అని ఒకదానితో మరోదానికి సంబంధం ఏమీలేదు. దేశంలో ప్రతిపక్షాలు, మేధావులు, ఒక వర్గం మీడియా, వాస్తవికతకు ఎంత దూరంలో ఉన్నాయో ఒక అంచనాకు రావడానికి మాత్రం ఆ రెండు పరిణామాలు అద్భుత ఉపకరణాలనిపిస్తాయి. ఇంతకాలం చేసిన ఒక ప్రచారం అబద్ధమని తేలినా, కొత్త అబద్ధాన్ని ప్రచారం చేయడానికి క్షణమైనా ఆలస్యం చేయకుండా సిద్ధపడుతున్న అత్యుత్సాహం ఆ వ్యవస్థలలో కనపడుతున్నది. భారత రిజర్వు బ్యాంక్ రూ. 2,000 నోటును ఉపసంహరించుకుంటున్నట్టు ప్రకటించింది. ఇది రద్దు కాదు, ఉపసంహరణ అని చెబుతున్నా ప్రజలను గందరగోళ పరిచే కార్యక్రమాన్ని విపక్షాలు, ఆ వర్గం మీడియా ఆలస్యం లేకుండా ఆరంభించాయి. రెండోది-తమ షేర్లకు లేని విలువను ఆపాదించడం, పద్దుల విషయంలో భారత కార్పొరేట్ దిగ్గజం గౌతమ్ ఆదాని అక్రమాలకు పాల్పడ్డారని చెప్పడానికి ఆధారాలు లేవని సుప్రీం కోర్టు నియమించిన సంఘం ఆ రోజే నివేదిక ఇచ్చింది. అదాని వ్యవహారంలో జరిగిన దుష్ప్రచారం, పార్లమెంట్ స్తంభన, షేర్ మార్కెట్ ఒడుదుడుకులు, ప్రధాని మీద రాహుల్ విష ప్రచారం, అంతర్జాతీయంగా భారత్ ప్రతిష్టకు చేటు తెచ్చే పరిస్థితులు.. ఒక అబద్ధం మీద సాగాయని తేలిపోయింది. హిండెన్‌బర్గ్ అనే ఒక దొంగ సంస్థ ఇచ్చిన నివేదికతో కుక్కతోక పట్టుకుని గోదారి ఈదిన చందంగా ఇక్కడి రాజకీయ దొంగలు సృష్టించిన విధ్వంసమది. అదాని వ్యవహారం అబద్ధమని తేలినా, రూ. 2000 నోటు రద్దు గురించి కొత్త అబద్ధాలతో విపక్షాలు, ఆ మీడియా దేశం మీద పడుతున్నాయి.**

అదాని గ్రూప్ అధిపతి గౌతమ్ అదాని మీద వచ్చిన ఆరోపణలు నిజం కాదని సుప్రీంకోర్టు నియమించిన ప్రత్యేక దర్యాప్తు సంస్థ తేల్చింది. మార్కెట్‌లో తన షేర్లకు లేని విలువను ఆపాదించి కృత్రిమంగా ధరలు పెంచారన్న ఆరోపణలు, నిధుల మళ్లింపు, విదేశాల నుంచి ధనప్రవాహం వంటి ఆరోపణలపై సుప్రీం కోర్టు ప్రత్యేకంగా దర్యాప్తు

సెప్టెంబర్ 8, 2016న నరేంద్ర మోదీ ప్రభుత్వం పెద్ద నోట్లను రద్దు చేసింది. దేశంలో నల్లధనం వెలికి తీయడం ఆ చర్య వెనుక ఉన్న ఉద్దేశం. అప్పుడు రద్దు చేసిన రూ. 1000 నోటు స్థానంలో వచ్చినదే రూ. 2,000 నోటు. ఇదీ ఇటీవల కాలంలో దాదాపు అదృశ్యమైంది. అసలు రూ. 2000 నోటు ముద్రణను 2018-19 ఆర్థిక సంవత్సరంలోనే నిలిపివేశారు. అయినా కొన్ని వర్గాలలో ఆ నోట్లు ఉండడంలో ఆశ్చర్యం లేదు. అందుకే ఈ నోటును పూర్తిగా చెలామణి నుంచి తప్పించవలసిందిగా మూడు నెలల క్రితమే బ్యాంకులన్నింటికీ భారత రిజర్వు బ్యాంక్ ఆదేశాలు ఇచ్చింది. ఈ నోటును 2016లో చెలామణిలోకి తెచ్చారు. అప్పుడే ఇది కూడా రద్దు కాగలదన్న సూచనలు వచ్చాయి. ఎందుకంటే రూ. 1000 నోటు కంటే, బ్లాక్‌మనీ పోగుపడడానికి రూ. 2000 నోటుతో మరింత అవకాశం ఉందన్న అభిప్రాయాలు అప్పుడే వెల్లడైనాయి. ఇప్పుడు ఉపసంహరించినది ఆ రూ. 2000 నోటును మాత్రమే. కాబట్టి ఈ పరిణామం ఊహించనిది కాదు.

నోటు రద్దుకీ, ఉపసంహరణకీ తేడా ఉందని నిపుణులు, విశ్లేషకులు చెబుతున్నారు. రూ. 2000 నోటును రిజర్వు బ్యాంక్ ఉపసంహరించినట్టు ప్రకటించింది. 1934 నాటి ఆర్‌బీఐ చట్టం 24(1) సెక్షన్ కింద దీనిని ఉపసంహరించుకున్నారు. క్లీన్ నోట్ పాలసీ మేరకే ఈ ఉపసంహరణ నిర్ణయం తీసుకున్నట్టు రిజర్వు బ్యాంక్ వివరణ ఇచ్చింది కూడా. రూ. 2000 నోట్లను 2017కు ముందు ఎక్కువగా, అంటే 89 శాతం విడుదల చేశారు. వాటి కాలపరిమితి అప్పటికి నాలుగు లేదా ఐదేళ్లని నాడే రిజర్వు బ్యాంక్ అంచనా వేసింది. నిజానికి యూపీఏ ప్రభుత్వం ఉండగా కూడా 2005లో ఒకసారి అంతకు ముందు వరకు ముద్రించిన నోట్లను ఉపసంహరించాలని రిజర్వు బ్యాంక్ యోచించింది. ఆ నోట్లకి భద్రత తక్కువ అన్న అభిప్రాయానికి రావడం వల్లనే ఆ నిర్ణయం తీసుకున్నారు. అయినప్పటికి 2005కు ముందు ముద్రించిన నోట్లకు చెలామణికి అవకాశం ఇచ్చింది. అంటే పాత నోట్లను చెలామణి నుంచి మాత్రం తప్పించారు. ఇప్పుడు రూ. 2000 నోటు ఉప సంహరణ కూడా అలాంటిదే. ఇదే క్లీన్ నోట్ పాలసీ.



క్లీన్‌నోట్ పాలసీ అంటే, దేశంలో నాణ్యమైన నగదును చెలామణిలో ఉంచడమే. ఏ నోటు కాలపరిమితి అయినా నాలుగు లేదా ఐదేళ్లు. కాబట్టి తరువాత వాటిని మార్చాలి. కొత్త నోట్లను, నాణేలను మార్కెట్‌లోకి పంపించాలి. ఇప్పుడు రూ. 2000 నోట్లు ఉన్నవారు ఎవ్వరూ వాటిని ఏం చేసుకోవాలంటూ తలలు పట్టుకో నక్కర లేదు. అలాగే మే 19 నుంచి ఈ నోటు ఒక చిత్తు కాగితమే అని భావించ నక్కరలేదు. రిజర్వు బ్యాంక్ 19 ప్రాంతీయ కార్యాలయాలలో లేదా ఇతర బ్యాంకులలో కూడా వీటిని మార్చు కోవచ్చు. దీనికి కూడా నాలుగు మాసాల గడువు ఉంది. అంటే మే నెల 23 నుంచి సెప్టెంబర్ 30 వరకు ఇందుకు అవకాశం ఇచ్చారు. పెద్ద నోట్ల రద్దు సమయంలో 2016లో జరిగిన కొన్ని పొరపాట్లను రిజర్వు బ్యాంక్ దృష్టి పెట్టుకుని నోట్లు మార్చుకునే తీరుతెన్నుల గురించి వివరంగానే దేశ ప్రజల ముందు ఉంచింది. అయితే ఈ మార్పిడి చట్టబద్ధంగా జరుగుతుంది. అదే కొందరిని బాధించినట్టు కనిపిస్తుంది.

ఈ నోటు సాధారణంగా మధ్య తరగతి లేదా సాధారణ ప్రజానీకం దగ్గర కనిపించడం మరీ అరుదు. ఇవి రియల్ ఎస్టేట్ వ్యాపారుల దగ్గర, రాజకీయ

# అదాని గ్రూప్ మీద ఆరోపణలు అబద్ధం




జరిపించింది. అదాని గ్రూప్ కంపెనీల షేర్ల ర్యాలీ విషయంలో నియంత్రణకు సంబంధించిన వైఫల్యం ఏమీ లేదని ఆ కమిటీ తేల్చింది. అమెరికాకు చెందిన హిండెన్‌బర్గ్ పరిశోధక సంస్థ అదాని గ్రూప్ మీద ఈ సంవత్సరం ఫిబ్రవరిలో ఇలాంటి ఆరోపణలు చేయడంతో దేశం అట్టుడుకినట్టు ఉడికింది. మార్కెట్ నియంత్రణ సంస్థ 'సెబి' ఇచ్చిన వివరణ, డేటా ప్రకారం నియంత్రణ వైఫల్యాల వల్ల షేర్ల ధరలలో అవకతవకలు చోటు చేసుకున్నాయని చెప్పలేమని సుప్రీంకోర్టు నియమించిన నిపుణుల బృందం తేల్చి చెప్పింది. ఈ మేరకు 173 పేజీల నివేదికను మే 19న నిపుణుల బృందం భారత అత్యున్నత స్థానానికి సమర్పించింది. అలాగే అదాని కారణంగా సెబి మీద ఆరోపణలను కూడా ధ్రువీకరించలేమని నిపుణుల బృందం చెప్పింది. సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ ఏఎం సాప్రే నాయకత్వంలోని ఈ బృందంలో కేవీ కామత్, ఓపీ భట్, నందన్ నిలేకని వంటి ఉద్దండులే ఉన్నారు. సందేహాస్పద విదేశీ సంస్థల నుంచి అదాని సంస్థల లోకి నిధులు వెల్లువెత్తాయన్న ఆరోపణలపై సెబి నిర్వహిస్తున్న దర్యాప్తులో కూడా ఇంతవరకు ఏమీ తేలలేదని కూడా నిపుణులు తెలియచేశారు. ఈ ఆరోపణ మీద సెబీ 2020 నుంచి దర్యాప్తు చేస్తున్నది. నిపుణుల నివేదిక అందిన వెంటనే అదాని గ్రూప్ సంస్థ షేర్ల ధరలు పుంజుకున్నాయి.

అదాని మీద ఆరోపణలకు సంబంధించి భారత విపక్షాలు చేసిన రాద్ధాంతం అత్యంత అవమానకరమైనది. రాహుల్ గాంధీ ఈ వివాదంలో చేసిన రగడ ఒక విధ్వంసానికి తక్కువ కాదు. బాధ్యతా రాహిత్యానికి పరాకాష్ట. మోదీకీ, గుజరాత్ వ్యాపార దిగ్గజం అదానికీ మధ్య ఉన్న సంబంధం ఏమిటో తేల్చాలంటూ మూర్ఖంగా వాదించారాయన. ఎన్నోరోజులు పార్లమెంట్ కార్యకలాపాలను నిలిపివేశారు. ఈ వివాదం మీద సంయుక్త పార్లమెంటరీ కమిటీ వేయాలంటూ విపక్షాలు నిరంతరం రగడను సృష్టిస్తూనే ఉన్నాయి. పార్లమెంట్ సమావేశాలు ప్రారంభం కావడానికి నరేంద్ర మోదీ ప్రభుత్వాన్ని ఇరకాటంలో పెట్టడానికి ఒక సమస్యను విపక్షాలు తీసుకు వస్తున్న సంగతి తెలిసిందే. ఇందుకు హిండెన్‌బర్గ్ వంటి దొంగ కంపెనీలు చేయూత నిస్తున్నాయి. ఆ ఆరోపణలన్నిటిని అదాని గ్రూప్ ఖండించింది. ఈ వివాదం సాగినంతకాలం ఆ గ్రూప్ షేర్ల ధరలలో ఒడిదుడుకులు వచ్చాయి. చివరకు ఈ వివాదం మీద కేంద్ర ప్రభుత్వం నిపుణుల కమిటీని నియమించింది. అందుకు సీల్డ్ కవర్‌లో కొన్ని పేర్లు పంపితే, సుప్రీంకోర్టు వాటిని కాదని తాను స్వయంగా ఒక కమిటీని నియమించడం మరొక విశేషం. ఇప్పుడు ఆ కమిటీయే అదాని గ్రూప్ మీద హిండెన్‌బర్గ్ ఆరోపణలు అబద్ధాలని తేల్చింది. అంటే ఆ అబద్ధాల ఆధారంగా విపక్షాలు చేసిన విమర్శలు కట్టుకథలేనని తేలింది. ఈ కమిటీ నివేదిక గురించి ఇప్పుడు ఈ విపక్షాలు ఏమంటాయో చూడాలి!

అదాని సంగతి తేలిపోయింది. మళ్లీ తాజాగా రూ. 2000 నోటు మీద వివాదం ఆరంభించారు. నోటును రద్దు చేయడానికి, లేదా ఉపసంహరించుకోవడానికి ప్రభుత్వానికి హక్కు ఉంది. ఇది గతంలోను జరిగినదే. అవన్నీ మరచిపోయి మమత, కేజ్రీవాల్ వంటివారు దిగజారి విమర్శలకు దిగుతున్నారు. కేజ్రీవాల్ అయితే దేశానికి చదువుకున్న ప్రధాని కావాలని అవమానకరమైన వ్యాఖ్య చేశాడు. పార్లమెంట్‌లో జరిగిన దానికీ, విదేశాలలో జరిగిన దుష్ప్రచారానికీ, అదాని గ్రూప్‌నకు జరిగిన నష్టానికీ ఈ విపక్షాలు బాధ్యత వహిస్తాయా? ★

# ు ఉపసంహరణ
# నంలో భాగమే!

పార్టీల దగ్గర ఎక్కువ ఉంటాయని అంతా అంగీకరిస్తున్నారు. మరొక మాటలో చెప్పాలంటే నల్లధనం పోగుపడే చోట ఇవి ఎక్కువగా ఉంటాయి. 2018–2019లో నిలిపివేసే వరకు ముద్రించిన రూ. 2000 నోట్ల విలువ రూ.6.73 లక్షల కోట్లు. ఇంతకీ ఇప్పుడు చెలామణిలో ఉన్నది వీటిలో 10.8 శాతం (3.62 లక్షల కోట్ల విలువైన నోట్లు). అంటే బ్యాంకులకు రావలసినవి ఈ నోట్లే. కాబట్టి ఈ నోట్లు ఎక్కడో ఏదో ప్రయోజనం కోసం చీకటిలో ఉన్నాయనే అర్థం.

చిత్రంగా చిరకాలంగా అజ్ఞాతంగా ఉన్న రూ. 2000 నోటు హఠాత్తుగా మే 20వ తేదీ ఉదయం నుంచి ప్రత్యక్షం కావడం మొదలయింది. జమ్ము కశ్మీర్‌లో అయితే 2018 తరువాత ముద్రించిన నోట్లు కూడా ప్రత్యక్షమయ్యాయని వార్తలు వచ్చాయి. అంటే అర్థం ఏమిటి? అచ్చు అసలు నోటులాగే ఉండే ఇలాంటి నోట్లను ప్రభుత్వం తప్ప ముద్రించ లేదు. లేదా పంచడానికి వీలుగా ఉంటుంది కాబట్టి ఆనాడు వచ్చిన నోట్లను భద్రపరచి ఉండాలి. జమ్ము కశ్మీర్‌లో జీ 20 సమావేశాలకు అడ్డంకులు కల్పించడానికి, అందుకు కిరాయి మూకలను పురమాయించడానికి కొంతమంది నోట్లు వినియోగిస్తున్నారని అర్థమవుతుందని నిఘా విభాగం అనుమానిస్తున్నది కూడా.

రూ. 2000 నోట్ల మార్పిడి గురించి ఇప్పటికే దినపత్రికలలో, టీవీ చానెళ్లలో, సామాజిక మాధ్యమాలలో ఉపసంహరణ, మార్చుకునే విధానం వంటి అంశాల మీద సమాచారం విరివిగానే వెలువడింది. అయితే ఒక ప్రముఖ తెలుగు టీవీ విశాఖపట్నంలో ఒక వ్యక్తి చేసిన వ్యాఖ్యను మాత్రం ప్రసారం చేసింది. ఇది కశ్మీర్ వ్యవహారమని అనలేం. కానీ నోట్లు మాత్రం ఎక్కడో రహస్యంగా ఉన్నాయని చెప్పడానికి రుజువు. ఇప్పుడు ఈ నోటు ఏం చేసుకోవాలో తెలియడం లేదు అని అతడి వ్యాఖ్య. బయట వ్యాపారస్థులు, డ్రైవర్లు కూడా తీసుకోవడం లేదు అని కూడా నోటును ఊపుతూ చెప్పాడు. నోటు మార్చుకోవాలంటే బ్యాంకులకు వెళ్లండి అని అధికారులు చెబుతుంటే కిరాణా వ్యాపారులనీ, డ్రైవర్లనీ ఎందుకు నిందించడం? అంటే ప్రజలు గందరగోళంలో పడిపోయారని చెప్పడం ఆ చానెల్ ఉద్దేశం. ఇది అతడి అజ్ఞానమా? అసలు చానెల్ అజ్ఞానమా? పైగా సెప్టెంబర్ 30 వరకు కూడా ఇవి ఆర్థికవ్యవస్థలో చెలామణి అవుతాయి. కానీ నోట్లు మార్చుకునే పని ఉన్నవారు అదనంగా ఇతరుల నుంచి నోట్లు తీసుకోవడానికి ఎందుకు సిద్ధపడతారు? కాబట్టి బ్యాంకులను మాత్రమే ఆశ్రయించాలి. అక్కడ మాత్రం కొన్ని పరిమితులు ఉన్నమాట నిజం. వృద్ధులకీ, మహిళలకీ వేర్వేరు కౌంటర్లు తెరుస్తారు. రోజుకు పది నోట్ల వంతున మార్చుకోవచ్చు. అదికాకపోతే డిపాజిట్ రూపంలో బ్యాంకులలో జమ చేసుకోవచ్చు. దీనికి పరిమితి లేదు. సెప్టెంబర్ 30 తరువాత ఆ నోట్లు ఎవరి దగ్గరయినా ఉండిపోతే వాటి సంగతేమిటో మాత్రం ఆర్‌బీఐ వెల్లడించ లేదు. ఈ పరిణామంతో సాధారణ ప్రజలు భయ పడ వలసిన పనిలేదు. ఓట్లు కొనుక్కునే రాజకీయ పార్టీలు, కిరాయి మూకలను మేపే దేశద్రోహ సంఘాలు మాత్రమే ఈ ఉపసంహరణకు కలవరపడాలి. ★

# ఆచారం కాద

హిందువులందరూ ఆరాధించే 12 జ్యోతిర్లింగాలలో నాసిక్ ఒకటి. ఇలాంటి ఆలయంలో కొందరు ముస్లింలు ప్రవేశించడానికి ప్రయత్నించారన్న వార్త నిస్సందేహంగా కలవరం కలిగిస్తుంది. మే 13వ తేదీ రాత్రి 9 గంటల తరువాత ఆ ఘటన జరిగింది. సమీపంలో జరిగే ఉర్స్ కార్యక్రమానికి వెళుతున్న కొందరు ముస్లింలు తాము ఆలయంలోకి వెళతామని, శివుడికి అగరవత్తుల ధూపం చూపి వస్తామని కోరారని వార్తలు వచ్చాయి. అయితే ఇందుకు ఆలయ భద్రతా సిబ్బంది అభ్యంతరం తెలిపింది. అయినా వారు చొచ్చుకువెళ్లడానికి ప్రయత్నించారన్న వార్తలు మొదట వచ్చినా తరువాత సర్దుకున్నాయి. నిజానికి జ్యోతిర్లింగాల దర్శనం హిందువులకే పరిమితం. ఇవి ఉన్న ఆలయాల పరిసరాలకు కూడా ఇతర మతస్థులను అనుమతించరు. నిజానికి ఏ హిందూ ఆలయంలో అయినా ఇదే నిబంధన అమలులో ఉంటుంది. మే 13 ఘటన తరువాత మహారాష్ట్ర హోంమంత్రి, బీజేపీ నాయకుడు దేవేంద్ర ఫడణవీస్ ఈ ఘటన మీద దర్యాప్తు చేయడానికి ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని నియమించారు. ఈ బృందం తాజాగా జరిగిన ఘటన మీదే కాదు, గత ఏడాది కూడా జరిగినట్టు చెబుతున్న ఘటన గురించి కూడా దర్యాప్తు చేస్తుంది. కానీ ఇంతలోనే మహారాష్ట్ర నవ నిర్మాణ సంఘటన్ నాయకుడు రాజ్ థాక్రే, ఉద్ధవ్ థాక్రే వర్గీయుడు సంజయ్ రౌత్ అది ముస్లింల సంప్రదాయమని, దీని మీద దర్యాప్తులు అవీ సరికాదని, దానిని కొనసాగించుకునే వెసులుబాటు కూడా వారికి కల్పించాలని ప్రకటనలు ఇచ్చేశారు. నాసిక్ వచ్చిన రౌత్ విలేకరులతో కూడా ఇదే విషయం చెప్పారు. అయితే అగరబత్తీ ధూపం ద్వారబంధం దగ్గర మాత్రమే జరుగుతుందని అన్నారు.

ఇలాంటి ఘటనలు జరిగినప్పుడు వాస్తవాలు వెంటనే తెలియవలసి ఉంది. హిందువులు సహనశీలురు కాబట్టి వెంటనే రెచ్చిపోలేదు. శ్రీనగర్‌లోని హజ్రత్ బల్ మసీదులో ప్రవక్త వెంట్రుక పోయిందన్న వదంతితోనే రక్తపాతం సృష్టించిన మైనారిటీలు ఉన్న దేశం మనది. ఇప్పుడు నాసిక్ ఆలయంలో అగరుబత్తీ ధూపం వేయగోరుతున్నవారు కూడా ఆ మైనారిటీ వర్గీయులే కూడా. మే 17వ తేదీన హిందూ మహాసభ రంగప్రవేశం చేసి ముస్లింలు వచ్చినందుకు ఆలయ ప్రాంగణంలో గోమూత్రం చల్లి, సంప్రోక్షించింది. ఆలయంలో ప్రవేశించేందుకు ప్రయత్నించిన వారిని అరెస్టు చేయాలని మాత్రమే ఈ సంస్థ కోరింది. తమను ప్రవేశించనీయకుంటే చుట్టుపక్కల ఉన్న ఆలయాలను మూసివేస్తామని ముస్లింలు బెదిరించారని, అది సహించరానిదని హిందూ మహాసభ ఆరోపించింది. పోలీసు యంత్రాంగం అకీల్ యూసుఫ్ సయ్యద్, సల్మాన్ అకీల్ సయ్యద్, మాతిన్ రజా సయ్యద్, సలీం బక్షు సయ్యద్‌ల మీద ఎఫ్ఐఆర్ దాఖలు చేసింది.

ఈ వివాదానికి మరొక కోణం కూడా ఉంది.

ఆ దేవాలయం బ్రహ్మగిరి, నీలగిరి, కాలగిరి అనే మూడు కొండల నడుమ అద్భుత ప్రకృతి సౌందర్యం నడుమ కొలువై ఉంటుంది. గోదావరి నదీ మూలం కూడా కొద్దిదూరంలోనే. అందుకే గొప్ప పవిత్రక్షేత్రంగా కూడా ప్రసిద్ధి. ఇదే నాసికా త్ర్యంబకం. ఇక్కడి శివాలయం హిందువులందరికి పరమ పవిత్రమైనది. ఇక్కడి శివలింగంలో బ్రహ్మ, విష్ణు, మహేశ్వర రూపాలు దర్శనమిస్తుంటాయి.



# ం.. అపచారం

ఆలయానికి కొద్దిదూరంలో జరుగుతున్న ఉర్స్ ఉత్సవం కోసం వెళుతున్నవారు తాము ఆలయంలోకి వెళతామని, అగర్‌బత్తీ ధూపం వేసి, శివలింగం మీద చదర్ కప్పుతామని మొదట అధికారులను అడిగారు. అందుకు అధికారులు అంగీకరించలేదు. దీనితో వారు లోపలికి వెళ్లడానికి ప్రయత్నం చేసినా, సాగ లేదు. తరువాత బలవంతంగా బయటకు పంపేశారు. కాదు చదర్ కప్పడానికి చొచ్చుకుపోయారన్న వాదన కూడా ఉన్నా ఇది బలంగా లేదు.

శివాలయానికి కొద్దిదూరంలోనే ఉర్స్ కార్యక్రమం ఏటా జరుగుతుందని, అక్కడకు ఊరేగింపుగా వెళ్లే సమయంలో త్ర్యంబకేశ్వర ఆలయంలో ఉత్తర ద్వారం దగ్గర ఉన్న మెట్ల దగ్గర అగరుధూపం వేయడం చిరకాలంగా వస్తున్నదని ఉర్స్ నిర్వాహకుడు మాతిన్ సయ్యద్ చెప్పాడు. తమకు అల్లా మీద, శివుని మీద కూడా విశ్వాసం ఉందని అక్కడి వారు చెప్పుకుంటున్నారు. చాలాకాలంగా ఈ సంప్రదాయం అమలులోనే ఉన్నా తాము ఎప్పుడూ గర్భగుడిలోకి ప్రవేశించే ప్రయత్నం చేయలేదని అతడు చెప్పాడు. అయితే ఇంతకాలం లేని అభ్యంతరం ఇప్పుడు ఎందుకు వచ్చిందని అతడు ప్రశ్నించాడు. నాసిక్‌లో ముస్లిం జనాభా తక్కువ. అయినా ఈ ఘటన తరువాత రెండు వర్గాలు సమావేశమై సమస్యను శాంతియుతంగా పరిష్కరించుకున్నారని నాసిక్ ఎస్‌పీ శహాజీ ఉమప్ చెప్పారు. ముస్లింలు ఆలయంలోకి చొరబడ్డారంటూ సామాజిక మాధ్యమాలలో వచ్చిన వార్తలలో నిజం లేదని స్థానికులు కూడా చెబుతున్నారు. కానీ ఈ వార్త తెలిసిన వెంటనే నాసిక్‌లో ఉద్రికత్తలు చెలరేగాయి. కొద్దిపాటి ఘర్షణలు కూడా జరిగాయి. రెండువైపుల కొందరిని అరెస్ట్ చేశారు.

ఈ ఘటన త్ర్యంబకేశ్వర ఆలయం గతాన్ని తప్పక గుర్తు చేసేదే. 1690లో ఈ ఆలయాన్ని మొగల్ ఆఖరి చక్రవర్తి ఔరంగజేబ్ ధ్వంసం చేశాడు. అప్పటికే అది వందేళ్ల చరిత్ర కలిగిన ఆలయం. అంతేకాకుండా అక్కడే ఒక మసీదును నిర్మించి, నాసిక్ పేరును గుల్చనాబాద్ అని మార్చాడు. ప్రఖ్యాత చరిత్రకారుడు జదునాథ్ సర్కార్ ఇచ్చిన వివరాల ప్రకారం అదే సమయంలో ఎల్లారా, నర్సింగ్‌పూర్, పండరిపూర్, జెజురి, యవత్ (భూలేశ్వర్) ఆలయాలను ఔరంగజేబ్ కూల్చాడు. అయితే పీష్వా బాలాజీ బాజీరావ్ 1751లో గుల్చనాబాద్‌ను స్వాధీనం చేసుకుని ఔరంగజేబ్ నిర్మించిన మసీదును కూలగొట్టి ఆలయం నిర్మించుకున్నారు. తిరిగి నాసిక్ పేరును వాడుకలోకి తెచ్చారు.

ఉర్స్ జరిగిన సందర్భంలో త్ర్యంబకేశ్వరుడిని ఆరాధించడం తమ సంప్రదాయమని ముస్లింలు చెప్పవచ్చు. అది చిరకాలంగా సాగుతున్న సంప్రదాయమే అయితే దాని గురించి స్థానిక హిందువులు ఆలోచించవచ్చు. కానీ ఇటీవల కాలంలో కాశీలోని జ్ఞాన్‌వాపి మసీదులో శివలింగాన్ని తీసుకువెళ్లి చేతులు కడుక్కునే చోట ఉంచారంటేనే వారికి హిందూ విశ్వాసాల మీద ఎంత గౌరవం ఉన్నదో అర్థమవుతుంది. నిజానికి ఇస్లాం విగ్రహారాధనను ద్వేషిస్తుంది. కాగా హిందూ దేవాలయాల మీద హక్కునో, ఆధిపత్యాన్నో ప్రకటించుకునే కుట్రలు ముస్లిం మతోన్మాదుల వైపు నుంచి ఇటీవల ఎక్కువగా కనిపిస్తున్నాయి. కొద్ది మాసాల క్రితమే తమిళనాడులో 13వ శతాబ్దానికి చెందిన హిందూ దేవాలయాన్ని వక్ఫ్ ఆస్తులలో భాగంగా చూపించారు. కర్ణాటకలో ఏటా తాము ప్రార్థనలు చేసుకునే మైదానంలో హిందువులు పండుగ జరుపుకోవడానికి ముస్లింలు అంగీకరించలేదు. ఇవి తాజా ఉదాహరణలు మాత్రమే. ఒకప్పుడు హిందువులు, ముస్లింలు పరస్పరం తమ తమ పండుగలలో సహకరించుకున్నారు. ఇది చారిత్రక వాస్తవం. కానీ ఇటీవల కాలంలో, మారిన జాతీయ అంతర్జాతీయ పరిస్థితులలో ముస్లింలలో కొందరు ఒక రకమైన ఉన్మాదం వైపు అడుగులు వేస్తున్నారు. భారతదేశంలో కుహనా మేధావులు, దొంగ సెక్యులరిస్టులు హిందూ–ముస్లింల మధ్య దూరాన్ని మరింత పెంచే ప్రయత్నంలోనే ఉన్నారు. హిందువుల శోభాయాత్రలు మసీదుల ముందు నుంచి వెళితే దాడులకు దిగడం, హిందువులను కించపరిచే విధంగా ప్రసంగాలు చేయడం ఎక్కువైంది. దీనిని ఒక్క మేధావి, సెక్యులరిస్టు ఖండించే సాహసం చేయడం లేదు. ఈ కారణంగానే ముస్లింలలోని ఆధిపత్య భావన ఇంకా పెరుగుతున్నది. ఇలాంటి వాతావరణాన్ని హిందువులు మరచిపోలేరు. చాలా ఆలయాలలో ఉన్న దర్గాలను తొలగించడానికి కూడా వారు అంగీకరించడం లేదు. తమ కట్టడాల పట్ల వాటి ఉనికి పట్ల ముస్లింలు ప్రదర్శిస్తున్న వైఖరి హిందువులను బాధించేదిగా మాత్రమే ఉంది. మధుర ఆలయ విముక్తి, జ్ఞానవాపి వివాదంలో ముస్లింలు అనుసరిస్తున్న వైఖరి సామరస్యం దిశగా సాగుతుందని చెప్పడానికి ఉపకరించదు. నిజంగా శివుడినీ, అల్లానూ సమంగా కొలిచే సమ భావన ఉంటే ముస్లింలను హిందువులు స్వాగతించడానికి వెనుకాడరు. హిందూ జీవన విధానంలో తమకూ హక్కులు ఉన్నాయని చెబుతున్న వారు, వారి ఆక్రమణలలో ఉన్న వాటిని తిరిగి స్వాధీనం చేసుకునే హక్కు హిందువులకూ ఉండాలని భావించాలి. ఆ కోణం నుంచి నాసిక్ ఆలయ వివాదం కొత్త దారి చూపుతుందని ఆశిద్దాం. ★



కథ

విస్తృతమైన ఊహలు, విపరీతమైన ఆలోచనలు మనిషిని పట్టేసి పిండి పిప్పి చేస్తాయంటే ఇదేనేమో!

భాగ్యరాజు అదే పనిగా ఆలోచిస్తూ ఉన్నాడు. ఉదయం మునిరత్నం అన్న మాటలు గుర్తుకు వచ్చాయి. అవి గుర్రుగా అన్పిస్తున్నాయి. అంతలోనే లేని ఆవేశాన్ని రగిలిస్తున్నాయి. కానీ కొంత మౌనం వహించక తప్పడం లేదు.

'మరోసారి ఆలోచించుకోమంటున్నాను.' మునిరత్నం ఇప్పుడు కాదు, భాగ్యం కాలం చేసినప్పటి నుండి ఇలానే నసపెడుతూ ఉన్నాడు. కానీ తాను తద్భిన్నం!

భాగ్యం భాగ్యరాజు అర్ధాంగి. పరమ సాత్త్వికు రాలు. అర్ధాంగి అనే పదానికి సిసలైన అర్థంలా అగుపించేది. నిత్యం పూజలు, పునస్కారాలు, ఉపవాసాలు దేవాలయ సందర్శనాలు... భాగ్యరాజు కూడా అలానే ఆమెకు వెన్నంటి ఉండేవాడు. అది ఒక్కటీ తప్ప.

ఫుడ్ ప్రాసెసింగ్ కంపెనీలో తాను ఓ చిన్నపాటి పెద్ద ఉద్యోగస్తుడు.



'ఈ రోజు సాయంత్రం అయ్యప్పస్వామి భజన కార్యక్రమం ఏర్పాటు చేశాము. ఆఫీసులోని వారందరూ తప్పక రావాలని మా ఆహ్వానము.' తమ కంపెనీ మేనేజర్ స్టాఫ్ అందర్నీ ఆహ్వానించాడు. ఆ ఆహ్వానం పెద్ద ఆర్డరేసినట్లుంది.

'అయ్యప్పా! ఆయనెవరు.'

'నీ ముచ్చుధోరణులాపి బాస్ పిలిచినాడు. భోజనానికి వచ్చేయ్!' ప్రక్క సీటులోని ప్రకాశం సలహా సహేతుకంగానే ఉంది.

'.....'

'చెప్పాగా ఆయనెవరో ఒకరు! శబరిమలై కొండల్లో వెలిసిన దేముడు!! మన యజమానికి దేముడు!! యజమాని మనకు దేముడు. ఆటోమెటిగ్గా ఆయన కొలిచే అయ్యప్పస్వామి నీకు నాకు దేముడు అయి తీరుతాడు.'

'.....'

'అయితీరడమే కాదు. తీరాలి కూడాను. నామాట విను.' ప్రకాశం మాటలకు భాగ్యరాజు కడుపులో దేలినట్లయింది.

'ఈరోజు దేముడి భజనకు ప్రసాదానికి రమ్మంటాడు. రేపు భగవంతుని కొలువుకు శబరిమలై రైలెక్కమంటాడు.'

'శభాష్ రాజూ!'

'సినిమా టైటిలా.... అయినా ఎందుకో!!'

# జ్వాలాతోరణం

వడలి రాధాకృష్ణ

'ఓ పరమ నాస్తికవాది, వితండ ధోరణి కల్గిన మనిషి నోటివెంట శబరిమలైలు అక్కడి కొలువుల మాటలు ఇప్పుడు విన్పిస్తూ ఉండటం....' భాగ్యరాజు నవ్వబోయాడు. కానీ ఆ నవ్వులో జీర్ణ అగుపిస్తూ ఉంది.

'బాసైతే ఏమిటి! బాసు భగవంతుడయితే నాకేమిటి.' భాగ్యరాజ ధోరణి కొంత వికృతంగా ఉంది. అంతేగాదు కచ్చితంగాను అన్పిస్తోంది.

'నీ ఇష్టం... పోనీ బాస్ ఇంటికి పార్టీకి పిలిచినా డనుకో! వచ్చి తినేసి పోతే సరి!!

'పాచీల పేరుతో వచ్చి, అక్కడ భజనమందిరంలో కూర్చొని పాల్గొనడమంటే నన్ను నేను చంపేసుకోవ డమే అవుతుంది.'

'అది కాదురా! బాసు స్టాఫ్ అందర్నీ పేరు పేరునా చెప్పి వచ్చేలా చూడ మన్నాడు.'

'ఈ భాగ్యరాజు ఎక్కడికీ రాడు.'

'చూడు రాజూ! దురదృష్టవశాత్తూ నీ భార్య కాలం చేసింది. ఆ మహా ఇల్లాలు పేరు మీద నువ్వేమయినా మంచి కార్యక్రమం చేబడితే భాగ్యమ్మ పేరు ఈ భూమిమీద చిరస్థాయిగా మిగిలిపోతుంది.' ముని రత్నం మాటలు వేడికోలుగానే ఉన్నాయి. కానీ అవన్నీ భాగ్యరాజులో తెలియని వేడిమిని పుట్టిస్తు న్నాయి.

మునిరత్నం ఊరిలో తనకు చిరకాల మిత్రుడు. చెప్పాలంటే ప్రాణ స్నేహితుడు. అత్యంత ప్రీతిపాత్రుడు కూడాను. లేకపోతే ఇన్నిసార్లు తన వెంట పడుతున్నందుకు మరొకరయితే ఎప్పుడో త్రుంచి పారేసేవాడు.

'అవును రత్నం! నాకూ మనసులో ఉంది. నా భాగ్యం గతించి సంవత్సరం దాటిపోయినా ఆ షాక్ నుండి అంత త్వరగా బయటకు రాలేకపోతున్నాను. ఆమె నన్ను ఎంతగానో ప్రేమించింది. నన్నే లోకంగా భావించి ప్రాణం ఇచ్చింది. చివరకు ఏమయింది. ప్రాణంలా చూసుకున్న ఇంటి మనిషి ఆ మాయదారి రోగం బారిన పడిపోయింది. ఇక చెప్పేదేముంది...



నన్ను ఒంటరిని చేసి పోయింది.' భాగ్యరాజు మాటలు చాలా బరువుగా ఉన్నాయి. గుండెలోని ఆవేదన మొహంలోకి తర్జుమా కాబడేసరికి కళ్లు వర్షరుతువు నాటి నిండు మేఘాలవుతున్నాయి.

మునిరత్నంకు ఆశ్చర్యంగా ఉంది. భాగ్యరాజును ఈ స్థితిలో చూసింది ఎప్పుడూ లేదు. ఎల్లవేళలా స్థిరంగా ఉండే మనిషి తాను. ఎవరైనా ఏదయినా విషయాన్ని ప్రస్తావిస్తే వాదనకు దిగేవాడు. వాదిస్తూ ఉండేవాడు. ఎదుటి మనిషిని మారు మాట్లాడకుండా చేసేవాడు.

దానిలో దేముడయినా, దేవాలయమైనా... ఆస్తికత్వమయినా, అస్తిత్వమయినా దేనినీ విడిచి పెట్టేవాడు కాదు. మాటలతో తనదైన శైలితో ఏకిపారేసేవాడు. అందుకే సమాజం అతగాడిమీద "పరమ నాస్తిక ఘటం' అన్న ముద్రను వేసేసింది. దేవుడంటే అస్సలు గిట్టని మనిషి, దైవచింతన అంటే తూలనాడి అసహ్యించుకొనే మనిషి భాగ్యరాజు.

అందుకే గిట్టనివారికి, గిట్టినవారికీ అతనంటే ఒక బరువురాయి. అంతేనా 'పెద్దబండరాయి' కూడాను.

కానీ భాగ్యం భాగ్యరాజుకు తద్భినం! భర్త విధానాలను చూసి నొచ్చుకొనేది. వలదు వలదంటూ వేడుకొనేది. 'మన నమ్మకాలు, మన విశ్వాసాలు మనకు ఉండి తీరాలంతే!' నచ్చ జెప్పడానికి ప్రయ త్నించేది. దేనినీ పరిగణలోనికి తీసుకోని భాగ్యరాజు భార్య మాటల్ని త్రుంచి పారేస్తూ ఉండేవాడు.

భార్య కాలం చేసిన తర్వాత భాగ్యరాజుకు తన జీవితం మింగుడు పడకుండా ఉంది. తన ఆదర్శాలు తనవి! ఆమె నమ్మకాలు ఆవిడవి. అయినా రెండు వైరుధ్య పోకడల మధ్య తమ సహజీవనం సజావుగానే సాగిపోయింది.

పండగలప్పుడు, పబ్బాలప్పుడు భాగ్యం తనను అడిగి చూసేది. కొంచెం దిగిరావాలని వేడుకొనేది. అదే పనిగా ప్రాధేయపడుతూ ఉండేది. కానీ ఆ ఒక్క విషయం తప్ప మిగతా విషయాలన్నింటిలోను భార్యకు చేదోడువాదోడుగా ఉండేవాడు.

అదే ఆ ఒక్కటీను....!

ఎప్పుడు దేవాలయానికి తోడుగా రమ్మన్నా వచ్చేవాడు కాదు. పోనీ ఇంట్లో ఏ వినాయక చవితి పండగ అప్పుడో వచ్చి ప్రక్కన కూర్చోమనేది.

'ససేమిరా!' అనేవాడు. భార్య తాలూకు మనోభావాలను ఎప్పుడూ ఏ మాత్రము ఖాతరు చేయకుండా చాలా మొండిగా మాట్లాడేవాడు.

భాగ్యం ప్రతిసారీ ఖిన్నురాలయి పోయేది. కట్టు కున్నవాడు కలవరానికి గురిచేస్తుంటే భరింపలేక పోయేది. తనలో తాను కొట్టుమిట్టాడుకు పోయేది.

అటువంటి భాగ్యరాజు.... చాలాకాలం తరువాత ఆమె పూజామందిరంలోకి మాత్రము అడుగిడడాన్కి ఇష్టపడని మనిషి, మొదటిసారిగా అటువైపు తొంగి చూశాడు.

అక్కడ జీవితకాలం తనకు సేవలందించిన భాగ్యం ఉన్నట్లే ఉంది. ఒక్కసారిగా ఆవిడ తాలూకు జ్ఞాపకాలు గుప్పుమంటున్నాయి. కానీ అవేమీ పెద్దగా బుర్రకు పట్టడంలేదు. కొంత అసహనం ఆయన గారిని పూర్తిగా కమ్మేయడంతో, తెరిచిన తలుపుల్ని, మదిలోని తలపుల్ని చటుక్కున బిగించి పారేశాడు.

భాగ్యం చనిపోయింది. ఆమె శరీరం సహకరించకపోవడంతో రోగానపడి ఈ లోకాన్ని విడిచిపెట్టి వెళ్లిపోయింది అంతే! అది దైవ నిర్ణయం అనుకోడు. ఆమె ఆయుర్ధాయం తీరిపోయిందని భావించాడు.

ప్రపంచం అటు ఇటుగా ఎటు కదులు తున్నా అది భాగ్యరాజుకు అనవసరం. మనిషిగా తన ధోరణులు తనవి. అలాగని తన వాదనల ద్వారా సాటి మనుషుల్ని ప్రభావితం చేయడం, వారిని ఇబ్బందిపెట్టేలా ప్రవర్తించడం వంటి తత్వం కాదు తనది.

*      *      *

'చూడు రాజూ! ఇన్నిసార్లు అడుగుతున్నందుకు ఏమీ అనుకోకు. ఊరి శివాలయంలోని ధ్వజస్తంభం శిథిలావస్థకు వచ్చేసింది. పాడైపోయిన దానిని తీసేసి మరొకటి నిర్మించాలని దేవాలయ కమిటీ తీర్మానం చేసింది.

'.......................'

'ఈ మధ్యనే రిటైరైపోయినావు. సరిగ్గా ఆ రోజులలోనే మా చెల్లెమ్మ నిను విడిచి వెళ్లిపోయింది.'

'.......................'

'ఆ రామలింగేశ్వర స్వామి ఆమెకు ఇష్టదైవం. నువ్వు అవునన్నా కాదన్నా ఆమె ఎప్పుడూ ఆ గుడిని దర్శించుకుంటూనే ఉండేది. అందుకే ఆలోచించి ఆవిడ పేరు మీద నీకు తోచిన చందాను ప్రకటిస్తావని ....!'

'నా ఆలోచనలు వేరుగా ఉన్నాయి. భాగ్యం పేరు మీద ఇద్దరు పేద విద్యార్థులను దత్తత తీసుకొనే ఆలచనలో ఉన్నాను. వారికి కావాల్సిన అన్ని రకాలయిన సహాయ సహకారాలు అందించాలని నిర్ణయించుకున్నాను.'

'దానిని నేను కాదనడంలేదు. కానీ ఈవైపు కూడా ఆలోచించమంటున్నాను'. మునిరత్నం పోరుతూనే ఉన్నాడు. మనసు పెట్టి ఆలోచించమని సలహా ఇస్తూనే ఉన్నాడు.

'ఇది నాకు ఇష్టంలేని వ్యవహారం... సమ్మతం కాని పని!'

'నీకు ఇష్టంలేనిది... ఆమెకు ఇష్టమైనది!! నీకు సమ్మతంకానిది... ఆవిడకు సమ్మతమైనదీను!

'......................'

'నీది కరుడుగట్టిన నాస్తికవాదమన్నది ఎరుగంది కాదు! నీకు నమ్మకం కుదరనిదానిని భార్య కోసం కల్పించుకోమంటాను!!'

'......................'

'అదే ఇప్పుడు నువ్వు ఇచ్చే చందా మరొకరి బాగు కోసం ఖర్చు చేస్తున్నాననుకో....?'

భాగ్యరాజు ఆలోచిస్తున్నాడు. ఆమె బ్రతికి ఉండగా ఆవిడ మనోభావాలను త్రుంచి పారేసినప్పటి భాగ్యం తాలూకు మనోవేదన స్ఫురణకు వస్తూ ఉంది. మునిరత్నం మాటలను సానుకూలంగా ఆలోచిస్తుంటే భార్య తాలూకు జీవన సహేతుకత తనను తట్టి లేపుతూ ఉంది.

విచిత్రంగా ఇప్పుడు ఆమె తనకు విపరీతంగా తోచడంలేదు. తను ఎంచుకున్న మార్గం నుండి కొంచెం ప్రక్కకు జరిగి చూస్తే ప్రపంచం తాలూకు సార్వజనీనతో, అందులో మమేకమైన తన జీవన సహచరి....'

భాగ్యరాజు ఆలోచిస్తున్నాడు. ఆమె బ్రతికి ఉండగా ఆవిడ మనోభావాలను త్రుంచి పారేసినప్పటి భాగ్యం తాలూకు మనోవేదన స్ఫురణకు వస్తూ ఉంది. మునిరత్నం మాటలను సానుకూలంగా ఆలోచిస్తుంటే భార్య తాలూకు జీవన సహేతుకత తనను తట్టి లేపుతూ ఉంది. విచిత్రంగా ఇప్పుడు ఆమె తనకు విపరీతంగా తోచడంలేదు. తను ఎంచుకున్న మార్గం నుండి కొంచెం ప్రక్కకు జరిగి చూస్తే ప్రపంచం తాలూకు సార్వజనీనతో, అందులో మమేకమైన తన జీవన సహచరి....'



చెప్పాలంటే తనకు ఆర్థికంగా ఏ మాత్రము లోటులేదు. పెంచి పోషించడానికి సంతానమూ లేదు. పైగా తనతో జీవితాన్ని పంచుకున్న భాగ్యం కాలం చేసిన తర్వాత ఎవరూ లేని ఏకాకి బ్రతుకు తనది.

అందుకే మిత్రుడు మునిరత్నం మాటలు తనను వెంటాడుతున్నాయి. ఆయన కోణంలోంచి చూసి నపుడు చనిపోయిన భార్య తాలూకు మనోభావాలను మన్నించి తీరాలన్న తపన ఇప్పుడు భాగ్యరాజును పట్టిలేపుతోంది.

నూతన ధ్వజస్తంభ ప్రతిష్ట అత్యంత వైభవోపేతంగా, శాస్త్రోక్తంగా జరిగిపోతూ ఉంది. ఊరు ఊరంతా ముక్కున వ్రేలేసుకుంటోంది. అసలు ఊహించని అరుదైన సందర్భం ఇది. రామలింగేశ్వర స్వామి దేవాలయ ప్రాంగణంలోని ధ్వజస్తంభ నిర్మాణానికి భార్య పేరు మీద రెండు లక్షల రూపాయలు విరాళమిచ్చాడు భాగ్యరాజు.

చెప్పాలంటే ఈసారి ఊరిలోని అందరికంటే ఎక్కువ చందా ప్రకటించాడు. భార్య తాలూకు జీవన సహేతుకతను మననం చేసుకుంటూ తన నుండి తాను బయటకు వచ్చి ఒక ఆస్తిక సందర్భానికి తన వంతు సహాయ సహకారాలను ప్రకటిస్తూ ఉన్నాడు.

కరడుగట్టిన పరమ నాస్తికవాది భాగ్యరాజు ఏమిటి ఒక దేవాలయం తాలూకు పుణ్య కార్యక్రమానికి రెండు లక్ష రూపాయలు విరాళంగా ప్రకటించడమేమిటి అన్న విషయం ఊరిలో చర్చనీయాంశంగా మారుతూ ఉంది.

దేవాలయ ప్రాంగణమంతా నూతన కాంతులతో మెరుపులీనుతూ ఉంది. కార్తిక పౌర్ణమి రోజున వార్షికంగా జరిగే జ్వాలాతోరణ కార్యక్రమం....

భార్య మనసెరిగిన భాగ్యరాజు ఆమె అపురూపంగా భావించే తోరణంగా కట్టిన ఎండుగడ్డికి కాగడాతో నిప్పు అంటించాడు. తనలోని నాస్తిక ధోరణులన్నీ ఒక్కసారిగా ఈ కాలుతున్న జ్వాలా తోరణంలో మాడి మసి అయిపోయినట్లు న్నాయి.


దాని క్రింద రామలింగేశ్వర స్వామివారి పల్లకీ అటు ఇటు చక్కర్లు కొడుతూ ఉంది. మేళతాళాలు లయబద్ధంగా వాయిస్తుంటే పల్లకీని మోస్తున్న బోయీలు పారవశ్యంతో అటు ఇటూ మంటల క్రింద స్వామివారిని త్రిప్పుతున్నారు. భక్తులు పారవశ్యంతో ఆ సదృశాన్ని తిలకిస్తూ ఉన్నారు.

ఉన్నట్టుండి భాగ్యరాజు పల్లకీకి బోయీ తానవుతూ ఉన్నాడు.

భగభగమండుతూన్న జ్వాలాతోరణం క్రింద స్వామివారి పల్లకీని త్రిప్పు తున్నాడు. పోయిన భార్య తాలూకు అభిమతాలు తనను ప్రభావితం చేస్తున్నాయి. దానితో పాతకాలం నాటి ఆయనగారి ఉద్దేశాలు కాలి మటు మాయమవు తున్నాయి.

తెలియని పారవశ్యంతో భాగ్యరాజు ఇంటికి చేరాడు. చాలాకాలంగా ఇంట్లో మూసి ఉంచిన పూజామందిరం తలుపుల్ని తెరచి చూశాడు. ఎన్నడూ లేనిది ఆయనగారి చేతులు అదే పనిగా వణికిపోతూ ఉన్నాయి. ఎప్పుడూ ఆ పూజామందిరంలోకి తాను అడుగుపెట్టింది లేదు.

ఇప్పుడు తన నుండి తాను విడివడిపోతూ దేవుని మందిరంలో ఇన్నాళ్లూ భాగ్యం వెలిగించిన దీపపు కుందిని వెలిగించడానికి సమాయత్తమవుతున్నాడు. ★






ఐపీఎల్ తో భారత క్రికెట్‌కు ఎంతో మేలు జరుగుతోంది. ప్రతిభావంతులైన పలువురు యువ ఆటగాళ్లు ఐపీఎల్‌ను వేదికగా చేసుకొని వెలుగులోకి వస్తున్నారు. రేపటితరం సూపర్ స్టార్లు తామేనంటూ చెప్పకనే చెబుతున్నారు....

# భారత క్రికెట్‌కు వారసులొచ్చారు!

ప్రపంచంలోనే అత్యంత భాగ్యవంతమైన ఇండియన్ ప్రీమియర్ లీగ్‌తో భారత క్రికెట్ ముఖచిత్రమే మారిపోయింది. దేశ, విదేశాలకు చెందిన ప్రతిభావంతులైన ఎందరో యువక్రికెటర్లు తమ సత్తాను చాటుకోడానికి వేదికగా నిలుస్తోంది. ప్రస్తుత ఐపీఎల్-16వ సీజన్ లీగ్ ద్వారా పలువురు కత్తిలాంటి కుర్రోళ్లు తమ ప్రతిభను నిరూపించుకోడం ద్వారా భారతజట్టు తలుపులు తడుతున్నారు. వచ్చే వన్డే, టీ-20 ప్రపంచకప్ జట్లలో చోటు కోసం సీనియర్ స్టార్లకు గట్టి సవాలు విసురుతున్నారు.

**విరాట్, రోహిత్‌కు తగిన వారసులు...**

భారత క్రికెట్ అంటే విరాట్ కొహ్లీ, రోహిత్‌శర్మ లాంటి సూపర్ స్టార్ ఆటగాళ్లు మాత్రమే అనుకొనే రోజులకు కాలం చెల్లింది. వారు రిటైర్మెంట్‌కు ముందే తామున్నామంటూ అరడజనుకు పైగా యువక్రికెటర్లు ప్రస్తుత ఐపీఎల్ ద్వారా తెరమీదకు వచ్చారు.రాజస్థాన్ రాయల్స్ యువ ఓపెనర్ యశస్వి జైశ్వాల్ (21), గుజరాత్ టైటాన్స్ స్టార్ ఓపెనర్ శుభ్ మన్ గిల్ (23) ప్రస్తుత సీజన్ ఐపీఎల్ లీగ్ దశలో విశ్వరూపమే ప్రదర్శించారు.

**వండర్ యశస్వి- థండర్ శుభ్ మన్...**

ఐపీఎల్ మాజీ చాంపియన్ రాజస్థాన్ రాయల్స్‌కు ప్రపంచ మేటి ఓపెనర్ జోస్ బట్లర్‌తో సహఓపెనర్‌గా ఆడుతున్న జైశ్వాల్ లీగ్ దశ 14 మ్యాచ్‌ల్లో ఓ శతకం, 5 అర్ధశతకాలతో పాటు 625 పరుగులతో సరికొత్త రికార్డు నెలకొల్పాడు. ఐపీఎల్ 16 సీజన్ల చరిత్రలోనే 600కు పైగా పరుగులు సాధించిన తొలి అన్ క్యాప్డ్ ప్లేయర్‌గా చరిత్ర సృష్టించాడు. రోహిత్ శర్మకు తగిన వారసుడు యశస్వినే అంటూ క్రికెట్ పండితులు కితాబిస్తున్నారు. కొహ్లీకి తగిన వారసుడు తానేనంటూ శుభ్ మన్ గిల్ తన ఆటతీరుతో చాటుకొన్నాడు. చిరు ప్రాయంలోనే టెస్టు, వన్డే, టీ-20లతో పాటు ఐపీఎల్‌లో సైతం సెంచరీలు సాధించడం ద్వారా రేపటితరం సూపర్ స్టార్‌గా ప్రశంసలు అందు కొంటున్నాడు. ఐపీఎల్ చివరి రెండురౌండ్ల మ్యాచ్‌ల్లో శతకాలు బాదడం ద్వారా భారతజట్టులో తన స్థానం మరింత పటిష్టం చేసుకోగలిగాడు. మొత్తం 14 మ్యాచ్‌ల్లో 4 హాఫ్ సెంచరీలు, 2 సెంచరీలతో సహా 680 పరుగులతో 56. 66 సగటు నమోదు చేశాడు.

**మిడిలార్డర్ మొనగాళ్లు...**

టీ-20 లేదా వన్డే క్రికెట్లో నమ్మదగిన తమ ఆటతీరుతో మ్యాచ్ ను ముగించే సత్తా ఉన్న బ్యాటర్ల కోసం ఎదురుచూస్తున్న భారత క్రికెట్‌కు ప్రస్తుత ఐపీఎల్ ద్వారా ఆణిముత్యాల లాంటి ఇద్దరు యువక్రికెటర్లు దొరికారు. ముంబై ఇండియన్స్ తరపున పలు కీలక ఇన్నింగ్స్ ఆడిన తిలక్ వర్మ, కోల్ కతా నైట్ రైడర్స్‌కు వంటిచేత్తో కళ్లు చెదిరే విజయాలు అందించిన రింకూ సింగ్ తమ ఆట తీరుతో క్రికెట్ పండితుల మనసు దోచుకొన్నారు. హైదరాబాద్ నుంచి ఐపీఎల్‌లో ముంబైకి ఆడుతున్న తిలక్ వర్మ ఎనలేని పరిణతితో ఆడుతూ వారేవ్వా అనిపించుకొన్నాడు. పరిస్థితికి తగ్గట్టుగా ఆడుతూ ముంబై మిడిలార్డర్ కే కీలకంగా నిలిచాడు.

**కోల్ కతా డైనమైట్ రింకూ సింగ్....**

రాజస్థాన్ రాయల్స్‌తో ముగిసిన ఓ మ్యాచ్‌లో కేవలం 23 బంతుల్లోనే 6 బౌండ్రీలు, 2 సిక్సర్లతో 42 పరుగుల నాటౌట్ స్కోరుతో మ్యాచ్ విన్నర్‌గా నిలిచిన రింకూ సింగ్..ఆ తర్వాత మరి వెనుదిరిగి చూడలేదు. డిఫెండింగ్ చాంపియన్ గుజరాత్ టైటాన్స్‌పై రింకూ సింగ్ సునామీ బ్యాటింగ్ చేశాడు. పేసర్ యశ్ దయాల్ వేసిన ఆఖరి ఓవర్లో ఐదు బంతులకు ఐదు సిక్సులు బాదాడు. 24 బంతుల్లోనే 4 ఫోర్లు, 5 సిక్సులతో 63 పరుగులతో అజేయంగా నిలిచాడు. కేవలం రింకూ బ్యాటింగ్‌తోనే ఓటమి అంచుల నుంచి కోల్‌కతా బయటపడి వికెట్ తేడాతో అనూహ్యం విజయం సొంతం చేసుకోగలిగింది.

రింకూ సింగ్ ప్రస్తుత సీజన్లో ఆడిన ఏడుమ్యాచ్ ల్లో 4 హాఫ్ సెంచరీలతో 305 పరుగులతో 152. 50 సగటు నమోదు చేశాడు. 20 ఫోర్లు, 22 సిక్సర్లు బాదటం ద్వారా రింకూ తన బ్యాట్ పవర్ ఏంటో చాటి చెప్పాడు. లక్నో సూపర్ జెయింట్స్ లెగ్ స్పిన్నర్ రవి బిష్నోయ్, ముంబై యువఫాస్ట్ బౌలర్ ఆకాశ్ మధ్వాల్ సైతం భారత సీనియర్ జట్టులో చోటుకు తాము అర్హులమేనని తెలియచెప్పారు. హార్థిక్ పాండ్యా నాయకత్వంలో సంజు శాంసన్, ఇషాన్ కిషన్, శుభ్ మన్ గిల్, యశస్వి జైశ్వాల్, తిలక్ వర్మ, రింకూ సింగ్, అర్షదీప్ సింగ్ లాంటి పలువురు నవతరం ఆటగాళ్లతో టీ-20 ప్రపంచకప్ వేటకు దిగటం ఖాయమని ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు.

ప్రతిభావంతులైన యువక్రికెటర్లకు ఆర్థికంగా, కెరియర్ పరంగా ఎంతోమేలు చేస్తున్న ఐపీఎల్ ద్వారా భారత క్రికెట్ సైతం ఎందరో ప్రతిభా వంతులైన ఆట గాళ్లను అక్కున చేర్చుకోగలుగు తోంది. సీనియర్ స్టార్లు రోహిత్ శర్మ, విరాట్ కొహ్లీ, శిఖర్ ధావన్ ,రవీంద్ర జడేజా, రవిచంద్రన్ అశ్విన్, భువనేశ్వర్ కుమార్, మహ్మద్ షమీ తమ వారసులను చూస్తూ సంతృప్తిగా రిటైర్మెంట్ తీసుకొనే రోజు ఎంతో దూరంలో లేదు. ★



క్రీడా కృష్ణ, 84668 64969
సీనియర్ జర్నలిస్ట్

# బాలికలలో స్వశక్తిని నింపుదాం!






ప్రసంగిస్తున్నవారు సునీలా సోవనీ, మధ్యలో ఉన్నవారు ముఖ్యఅతిథి డా॥ కె.ఎమ్., పథసంచలన్ చేస్తున్న సేవికలు

**హైదరాబాద్:** రాష్ట్ర సేవికాసమితి ప్రవేశ శిక్షావర్గ బాలికలకు స్వసంరక్షణ క్షమతతో పాటు సమాజసేవ, జాగరణ కార్యక్రమాలలో పనిచేసే శిక్షణను ఇస్తుంది. ప్రతి యువతి ఉత్తమ పౌరురాలు కావలసిందే. స్వశక్త, ఆత్మ నిర్భరత్వం ఉండాలనేదే సమితి ఆకాంక్ష అని రాష్ట్ర సేవికా సమితి అఖిల భారతీయ ప్రచార ప్రసార ప్రముఖ్ సునీలాసోవనీ అన్నారు. మే 21న జరిగిన రాష్ట్ర సేవికా సమితి ప్రవేశ శిక్షవర్గ సమారోప్‌లో సునీలా సోవనీ ముఖ్యవక్తగా పాల్గొని ప్రసంగించారు.ప్రవేశ శిక్షావర్గ హైదరాబాద్‌లోని ఖైరతాబాద్ శిశుమందిర్‌లో మే 6 నుండి 21వ తేదీవరకు 15 రోజులు జరిగింది. తెలంగాణ ప్రాంతంలోని 26 జిల్లాల నుండి 116 మంది మహిళలు పాల్గొన్నారు. బాలికలకు శారీరక, మానసిక, బౌద్ధిక వికాసం జరగాలనే ఉద్దేశంతో ఈ శిక్షణను ఇవ్వడం జరిగింది. ఈ వర్గలో సమితి ప్రతిష్ఠిత వ్యక్తుల మార్గదర్శనం లభించింది. ప్రతి క్షేత్రంలో మహిళలకు అవకాశం ఉండాలని వారు వ్యవస్థితంగా నిర్వహణ చేయాలనేది సమితి ఆశయం. మహిళలను స్వశక్తులు చేయడం ద్వారానే దేశాన్ని తేజోవంతం చేయగలమనేది సమితి భావన. ఈ వర్గ సార్వజనికోత్సవంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న డా॥ కె.ఎమ్. సుమలత మాట్లాడుతూ నేడు సమాజంలో జరుగుతున్న అత్యంత భయానక పరిస్థితులను చూస్తే భయం కలిగేది. కాని ఈ వర్గలో సేవికలు ప్రదర్శించిన శారీరక, శస్త్ర విన్యాసాలను చూసినతరువాత ఎలాంటి విపత్కర పరిస్థితులనైనా ఎదుర్కొనే సామర్థ్యం పెంచుకోగలమనే ధైర్యం కలిగిందని, మారుతున్న కుటుంబ పరిస్థితులు, నిస్సార విద్యావ్యవస్థ మధ్య పెరుగుతున్న బాలికలను చక్కని బాటలో నడిపించే బాధ్యత మనదేనని పేర్కొన్నారు. ★

# ధర్మజాగరణ ఆధ్వర్యంలో హనుమాన్ చాలీసా పారాయణం





ప్రసంగిస్తున్నవారు పత్తికొండ రామిరెడ్డి, మధ్యలో ఉన్నవారు శ్రీ మలయాళ స్వామి, కార్యక్రమానికి హాజరైన పురప్రముఖులు.

**జడ్చర్ల** : ధర్మ జాగరణ ఆధ్వర్యంలో ఇటీవల హనుమాన్ జయంతి, సామూహిక హనుమాన్ చాలీసా పారాయణ కార్యక్రమం జరిగాయి. రామ్ మందిర్ రాజస్థాన్ ఫంక్షన్ హాల్లో జరిగిన ఈ కార్యక్రమంలో శ్రీ మలయాళ స్వామి లక్ష్మీనారాయణ ఆశ్రమ గంగాపురం స్వామీజీ ఆశీఃప్రసంగం చేశారు.హనుమంతుడు నవవిధ భక్తులలో ప్రముఖుడని అన్నారు. ఆయన కౌసలేంద్రుడు రాముని దాసుడని, చక్కటి వ్యాకరణ జ్ఞానాన్ని కలిగి ఉన్నాడని, నిష్కామ కర్మకూ, త్యాగానికి ప్రతీక అని శ్రీమలయాళస్వామి అన్నారు. సుందరకాండ ద్వారా తెలిసే విషయాలు ఏమిటంటే, హనుమ అష్టసిద్ధులు కలిగినవాడు. శ్రీరామ నామాన్ని జపించిన వారు సంసారం అనే సాగరాన్ని దాటగలరని హనుమంతుడు తెలపాడని స్వామి తెలిపారు. జడ్చర్ల సంస్కృత భారతి శాఖ అధ్యక్షులు కుంచకూరి బుచ్చలింగం సభకు అధ్యక్షత వహించారు. పూర్వకాలంలో హనుమంతుని ద్వారానే రామకార్యం సాధ్యమైందని, రామకార్యాన్ని సాధించడానికి హనుమంతుడు తన దేహాన్ని సింధూరంగా మార్చుకున్నాడని బుచ్చలింగం తెలిపారు. ప్రధానవక్తగా ఆర్ఎస్ఎస్ పాలమూరు విభాగ్ కార్యవాహ పత్తికొండ రాములు పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ హనుమంతుడు దేవతల శక్తిని గ్రహించి సమస్తమైన జ్ఞానాన్ని బలాన్ని సాధించి రామకార్య సాధనలో హనుమంతుడు మొదటి వాడయ్యాడని తెలిపారు. సీతమ్మకు ఆత్మవిశ్వాసం నింపి, లక్ష్యాన్ని ఛేదించడంలో హనుమంతునికి సాటి వచ్చేవారు లేరని తెలిపారు. హనుమాన్ చాలీసా ద్వారా ప్రజలలో భక్తి భావనను నింపాలని తెలిపారు. ప్రతి ఇంటిలోను విద్యార్థులకు రామాయణాన్ని, భగవద్గీతను బోధించాలని కోరారు. ప్రతి ఒక్కరు హైందవ ధర్మాన్ని పాటించాలని, ధర్మాన్ని గురించి తెలుసుకోవాలని సూచించారు. అన్ని దేవాలయాలు, మఠాలు,మందిరాల పారాయణ బృందాలు దాదాపు 23 పాల్గొన్నాయి.

ఈ కార్యక్రమంలో మహిళలు, వ్యాపారస్తులు, విద్యార్థులు1000 మందిగా పైగా పాల్గొన్నారు. ★

# నిన్నటి కోసం వెతికాను

నేను వేసే ప్రతీ
అడుగు క్రింద
నా పూర్వికుల
అడుగుజాడలున్నాయి.

నేను తినే ప్రతీ
మెతుకులో శ్రామికుల
కృషి ఫలితాలు
ఉన్నాయి.

నేను మాట్లాడే
ప్రతీ పదంలో
మహనీయుల
స్వరాలున్నాయి.

నా శరీరంలోని
ప్రతీ కణంలో
తరతరాల
ధాతువులున్నాయి.

నేనే అన్నీ
నాదే అంతా అంటే
నా నాశనానికి
నాంది అవుతుంది

నిన్నటి కోసం
ఈ వేళంతా
వెతికాను
రేపు కనిపించింది.

నీ నీడను
చెరిపేయాలని
అనుకుంటే
చీకట్లోకి వెళ్లిపో

దీపం వెలుగును
ద్వేషించకు
చీకటి బ్రతుకుని
ఆశించకు.

క్రాంతి
ఉద్భవించాలంటే
చీకటి రచనలు
చేయకూడదు.
ఆకాశం నిండా
కోర్కెల మేఘాలే
భూమండలమంతా
ఆశగాళ్ల సమాధులే

నడిచే మనిషికి
గమ్యం తెలియదు
ఎగిరే పక్షికి
లక్ష్యం తెలుసు.

విరిగిన మనసుకు
తెలియదు మర్మం
పెరిగిన కక్షకు
వర్తించదు ధర్మం

స్వార్థపరుడికి
త్యాగం అర్థం కాదు
దీపాలార్పే వారికి
కాంతి కన్పించదు.

పవిత్రమైనది
మాతృభూమి
దానికి విలువ కట్టే
శక్తి ఎవరికీ లేదు. ★

- సింగంపల్లి

# బాల జాగృతి

## తెలుసుకుందాం

## నటరాజస్వామి ఆలయం - చిదంబరం



నటరాజు అయిన శివుడుకి, గోవిందరాజు పెరుమాళ్లుకి అంకితమిచ్చిన ప్రాచీన, చారిత్రాత్మక ఆలయం. తమిళనాడులోని, కడలూర్ జిల్లా చిదంబరం నడిబొడ్డున ఈ ఆలయం నెలకొని ఉంది. శైవుల, వైష్ణవుల దేవతలు కొలువున్న అతికొద్ది దేవాలయాల్లో ఇదీ ఒకటి. ఈ ఆలయానికి తొమ్మిది ముఖద్వారాలున్నాయి.

## కథ | సింగినాదం జీలకర్ర అంటే?

పూర్వకాలంలో ఆంధ్ర దేశంలోని కొన్ని ఓడరేవులు ఇతర దేశాలతో మంచి వ్యాపార సంబంధాలు కలిగి ఉండేవి.

ఆ కాలంలో విదేశీయులు తమ దేశాలలో లభించే వస్తువులను తీసుకు వచ్చి ఇక్కడి నగరాలలో అమ్మేవారు.

వారిలో ముస్లిం వర్తకులు కూడా ఉండేవారు. వారు జీలకర్ర తెచ్చి ఇక్కడ అమ్ముతూ ఉండేవారు. అయితే వారు తమ రాకను తెలియజేయడానికి ఎనుబోతు కొమ్ములతో చేసిన బూరాలు ఊదేవారు.

శృంగము అంటే కొమ్ము. ఈ కొమ్ము బూరాల నుంచి వచ్చిన ధ్వనినే 'శృంగనాదం' అనేవారు.

జీలకర్ర వ్యాపారులు వచ్చారని తెలియడానికి ఈ శృంగనాదమే గుర్తు.

అయితే, దొంగలు దీనిని తమకు అనుకూలంగా మార్చుకున్నారు. ప్రజల్ని మోసం చేసేందుకు వాళ్లు కూడా ఆ



## పద్యం

**అప్పిచ్చువాడు వైద్యుఁడు**
**నెప్పుడు నెడతెగక బాఱు నేఱును, ద్విజుఁడున్**
**జొప్పడిన యూర నుండుము**
**చొప్పడకున్నట్టి యూర జొరకుము సుమతీ!**

**భావం :** ఋణమునిచ్చువాడును, వైద్యుడును, ఎల్లప్పుడును ఆగకుండా ప్రవహించు నదియును, బ్రాహ్మణుడు గల గ్రామమందు నివసింపుము. వారు లేని గ్రామమందు నివసింపకుము.

## సూక్తిరత్నం

**నాస్తి త్యాగం సమం**
**నాస్తి విద్యాసమం చక్షుః**
**నాస్తి సత్యసమం వ్రతం**
**నాస్తి రాగసమం దుఃఖం**
**నాస్తి త్యాగం సమం సుఖమ్!!**

**భావం :** విద్యతో సమానమైన నేత్రం, సత్యంతో సమానమైన వ్రతం లేదు. నాది అనే భావం (మమకారం)తో సమానమైన దుఃఖం లేదు. 'నాది కాదు' అనే త్యాగగుణంతో సమానమైన సుఖంలేదు.

## జతపరచండి

ఇక్కడున్న పదాలకు పక్కనున్న పదాల్లో ఏవి సరిపోతాయో కనుక్కోండి.

| | |
|---|---|
| జైలు | చెట్టు |
| క్రియ | ముడి |
| తల | బందీఖానా |
| బంధం | శిరస్సు |
| తరువు | పని |

సమాధానాలు : 1.జైలు–బందిఖానా 2.క్రియ–పని 3.తల–శిరస్సు 4.బంధం–ముడి 5.తరువు–చెట్టు

## భారత స్వాతంత్ర్య సమరయోధులు

### తారారాణి శ్రీవాస్తవ



ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధురాలు. బిహార్‌లోని పాట్నా నగరానికి సమీపంలో గల శరణ్ ఈమె స్వస్థలం. తన భర్త ఫూలెందుతో కలిసి క్విట్ ఇండియా ఉద్యమంలో చురుగ్గా పాల్గొన్నారు. వీరిద్దరూ సివాన్ పోలీస్ స్టేషన్‌పై దాడి చేయడంతో పోలీసులు జరిపిన ఎదురుకాల్పుల్లో తీవ్రంగా గాయపడి ఫూలెందు మరణించారు. ఉద్యమాల్లో భాగంగా శ్రీవాస్తవ అనేకసార్లు జైలుకెళ్లారు. మహిళల్ని చైతన్యపరచి స్వాతంత్ర్య సమరంలో పాల్గొనేలా చేశారు.



కొమ్ము బూరాలు ఊదేవారు.

ప్రజలు జీలకర్ర వర్తకులు వచ్చారని భావించి, కొనుక్కునేందుకు ఇళ్లనుండి బయటకి వెళ్లగానే ఈ దొంగలు ఒక పథకం ప్రకారం వారి ఇళ్లను దోచుకునేవారు. ఆ తరువాత ఈ మోసాన్ని ప్రజలు గుర్తించి జాగ్రత్త పడటం మొదలుపెట్టారు.

అయితే, ఈ 'శృంగనాదం-జీలకర్ర' అనే మాటలు క్రమంగా 'సింగినాదం-జీలకర్ర'గా మారాయి. లేనిపోని భయాలను కొట్టిపారేసే మాటగా ఈ సామెత స్థిరపడింది కూడా. ★

## జనరల్ నాలెడ్జ్

1. కర్ణాటక నూతన ముఖ్యమంత్రిగా ఇటీవల ఎవరు ప్రమాణస్వీకారం చేశారు?
2. కేంద్ర న్యాయశాఖ మంత్రిగా ఎవరు నియమితులయ్యారు?
3. మన జాతీయ ఫలం ఏది?

జవాబులు: 1. సిద్ధరామయ్య, 2. అర్జున్ రామ్ మేఘ్వాల్, 3. మామిడిపండు

## మెదడుకు మేత

చక్కని రాజుకు ఒళ్లంతా ముత్యాలు?

జవాబు : దానిమ్మ పండు


## మంచిమాట

రహస్యం నీ దగ్గరున్నంతసేపు అది నీ బానిస.. ఎవరికైనా చెప్పావంటే ఇక అది నీ యజమాని..



# వారఫలాలు

29 మే-04 జూన్ 2023



సింహంభట్ల సుబ్బారావు
6300674054

**మేషం : అశ్విని, భరణి, కృత్తిక 1వ పాదం**

అనుకున్న పనులు విజయవంతంగా సాగుతాయి. ఆప్తుల సలహాలు స్వీకరించి కొన్ని నిర్ణయాలు తీసుకుంటారు. విద్యార్థులకు అనుకూల పరిస్థితులు నెలకొంటాయి. విదేశీ విద్యావకాశాలు దక్కే సూచనలు. ఆర్థిక పరిస్థితి మరింత మెరుగ్గా ఉంటుంది. ఉద్యోగాలలో హోదాలు పెరుగుతాయి. కళారంగం వారు, రచయితలకు సత్కారాలు. 29,30 తేదీల్లో ధనవ్యయం. ఆరోగ్యసమస్యలు. దేవీ ఖడ్గమాల పఠించండి.

**వృషభం : కృత్తిక 2,3,4 పాదాలు, రోహిణి, మృగశిర 1,2 పాదాలు**

వ్యతిరేకులను కూడా మీవైపునకు ఆకర్షిస్తారు. ముఖ్యమైన పనులు సకాలంలో పూర్తి చేస్తారు. భూవివాదాలు పరిష్కరించుకుంటారు. శ్రమకు తగిన ఫలితంపొందుతారు. వ్యాపారాలు ఒడు దొడుకులు లేకుండా సాగుతాయి. ఉద్యోగాలలో చిక్కులు తొలగుతాయి. రాజకీయవేత్తలు , క్రీడాకారులకు ఊహించని పదవులు దక్కవచ్చు. 30,31 తేదీల్లో వ్యయప్రయాసలు. మిత్రులతో వివాదాలు. ఆదిత్య హృదయం పఠించండి.

**మిథునం : మృగశిర 3, 4 పాదాలు, ఆర్ద్ర, పునర్వసు 1, 2, 3 పాదాలు**

కొత్త వ్యూహాలతో ముందడుగు వేసి విజయాలు సాధిస్తారు. ఆరోగ్యం కొంత సహకరించక పోయినా అనుకున్న పనులు పూర్తి చేస్తారు. సంఘంలో పేరుప్రతిష్ఠలు పెరుగుతాయి. ఆశయాలు సాధనలో మిత్రులు చేయూతనిస్తారు. ఆర్థిక విషయాలలో చిక్కులు తొలగుతాయి. భూములు, వాహనాలు కొనుగోలు చేస్తారు. వ్యాపారాలలో లాభాలు తథ్యం. 31,1 తేదీల్లో ధనవ్యయం. బంధువిరోధాలు. శ్రీలక్ష్మీనృసింహస్తోత్రాలు పఠించండి.

**కర్కాటకం: పునర్వసు 4వ పాదం, పుష్యమి, ఆశ్లేష**

ఆర్థికంగా ఇబ్బందులు ఎదురైనా ఏదోవిధంగా అవసరాలు తీరతాయి. ఆప్తులతో అకారణంగా తగాదాలు. ఆరోగ్యపరమైన చికాకులు ఎదురవుతాయి. పుణ్యక్షేత్రాలు సందర్శిస్తారు. నిరుద్యోగులకు కొంత నిరాశ తప్పదు. వాహనాలు నడిపేవారు కొంత అప్రమత్తంగా మెలగాలి. కళాకారులు, క్రీడాకారులకు ప్రయత్నాలలో ఆటంకాలు. 30,31 తేదీలలో శుభవార్తలు. విందువినోదాలు. గణేశాష్టకం పఠించండి.

**సింహం : మఖ, పుబ్బ, ఉత్తర 1వ పాదం**

ఆర్థికంగా కొంత వెసులుబాటు కలుగుతుంది. అనుకున్న పనులు నెమ్మదిగా సాగుతాయి. ప్రతిభ వెలుగులోకి వస్తుంది. స్థిరాస్తి వివాదాల నుంచి కొంత వరకూ గట్టెక్కుతారు. పుణ్యక్షేత్రాలు సందర్శిస్తారు. వ్యాపారాలు సమ తూకంగా సాగుతాయి. ఉద్యోగాలలో అంచనాలు నిజమవుతాయి. వైద్యులకు ఆకస్మిక విదేశీ పర్యటనలు. 2,3 తేదీల్లో ధనం వృథా వ్యయం. అనారోగ్యం. లక్ష్మీస్తోత్రాలు పఠించండి.

**కన్య : ఉత్తర 2, 3, 4 పాదాలు, హస్త, చిత్త 1,2 పాదాలు**

ఆర్థిక వ్యవహారాలు కొంత ఇబ్బంది కలిగిస్తాయి. అయితే అవసరాలకు లోటు రాదు. ఆప్తులు, బంధువులతో ముఖ్య విషయాలు చర్చిస్తారు. అందరిలోనూ గౌరవం పొందుతారు. ముఖ్యమైన పనులు నిదానంగా పూర్తి చేస్తారు. వ్యాపారాలలో లాభాలు ఊరిస్తాయి. ఉద్యోగాలలో మార్పులు అనివార్యం. 29,30 తేదీల్లో అనుకోని ధనవ్యయం. బంధువిరోధాలు. విష్ణుధ్యానం చేయండి.

**తుల : చిత్త 3,4 పాదాలు, స్వాతి, విశాఖ 1,2,3 పాదాలు**

ఆర్థిక లావాదేవీలు ఆశాజనకంగా ఉంటాయి. ముఖ్యమైన పనులలో విజయం విద్యార్థులకు విదేశీ విద్యావకాశాలు. ఆలయాలు సందర్శిస్తారు. కొన్ని ముఖ్య నిర్ణయాలు తీసుకుంటారు. ఉద్యోగాలలో మార్పులు జరుగుతాయి. వ్యవసాయదారులు, సాంకేతిక వర్గాలకు విదేశీ పర్యటనలు ఉంటాయి. 3,4 తేదీల్లో మానసిక ఆందోళన. వివాదాలు. అనారోగ్యం.ఆంజనేయ దండకం పఠించండి.

**వృశ్చికం : విశాఖ 4వ పాదం, అనూరాధ, జ్యేష్ఠ**

ఉత్సాహంగా అనుకున్న పనులు పూర్తి చేస్తారు. ఆత్మీయుల నుంచి ఆహ్వానాలు అందుతాయి. బంధువులతో ఆనందాన్ని పంచుకుంటారు. కొన్ని సమస్యలు తీరి ఉపశమనం పొందుతారు. ఆరోగ్యం కొంత మెరుగుపడుతుంది. పారిశ్రామికవర్గాలు, రచయితలకు విదేశీ పర్యటనలు కలసివస్తాయి. 30,31 తేదీల్లో వృథా ఖర్చులు. కుటుంబసభ్యులతో తగాదాలు. హనుమాన్ చాలీసా పఠించండి.

**ధనుస్సు : మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1వ పాదం**

ఆర్థిక పరిస్థితి మరింత ఆశాజనకంగా ఉంటుంది. తీర్థయాత్రలు చేస్తారు. వివాహయత్నాలు కలిసివస్తాయి. వ్యాపారాలలో లాభాలు ఆర్జిస్తారు. ఉద్యోగాలలో కోరుకున్న పదోన్నతులు దక్కించుకుంటారు. రచయితలు, వైద్యులకు ఊహించని ఆహ్వానాలు అందుతాయి. 30,31 తేదీల్లో అనారోగ్యం. కుటుంబంలో సమస్యలు. విష్ణుసహస్రనామ పారాయణ చేయండి.

**మకరం : ఉత్తరాషాఢ 2,3,4 పాదాలు, శ్రవణం, ధనిష్ఠ 1, 2 పాదాలు**

ఆర్థిక వ్యవహారాలు సాఫీగా సాగుతాయి. ముఖ్యమైన పనులలో విజయం సాధిస్తారు. విలువైన సమాచారం అందుతుంది. బంధువులతో వివాదాలు పరిష్కారం. దైవదర్శనాలు చేసుకుంటారు. వ్యవసాయదారులు, వైద్యులకు కొన్ని యత్నాలు సఫలం. 1,2 తేదీల్లో ఆరోగ్యభంగం. శ్రమాధిక్యం. మిత్రులతో మాటపట్టింపులు. దత్తాత్రేయ స్తోత్రాలు పఠించండి.

**కుంభం : ధనిష్ఠ 3,4 పాదాలు, శతభిషం, పూర్వాభాద్ర 1,2,3 పాదాలు**

మొదట్లో కొన్ని ఇబ్బందులు ఎదురైనా అధిగమిస్తారు. ఆత్మీయుల నుంచి కీలక సమాచారం అందుతుంది. వ్యవహారాలలో విజయం సాధిస్తారు. కొత్త వ్యక్తులు పరిచయమవుతారు. వాహనాలు, భూములు కొనుగోలు చేస్తారు. తీర్థయాత్రలు చేస్తారు. వ్యాపారాలు క్రమేపీ లాభిస్తాయి. 31,1 తేదీల్లో శ్రమాధిక్యం. మిత్రులతో కలహాలు. ఆరోగ్యం మందగిస్తుంది. రాఘవేంద్రస్వామి స్తోత్రాలు పఠించండి.

**మీనం : పూర్వాభాద్ర 4వ పాదం, ఉత్తరాభాద్ర, రేవతి**

కొత్త పనులు చేపడతారు. ఆలోచనలు అమలు చేస్తారు. సంఘంలో విశేష గౌరవం. ఆస్తుల వ్యవహారాలు సాఫీగా సాగుతాయి. దూరపు బంధువుల కలుసుకుని ఉత్సాహంగా గడుపుతారు. వాహనాలు కొనుగోలుచేస్తారు. తీర్థయాత్రలు చేస్తారు. వ్యాపారాలు లాభిస్తాయి. ఉద్యోగాలలో ఆటంకాలు తొలగుతాయి. పారిశ్రామికవేత్తలు, వైద్యులకు సమస్యలు తీరతాయి. 1,2 తేదీల్లో కుటుంబంలో చికాకులు. అనారోగ్యం. నవగ్రహస్తోత్రాలు పఠించండి. ★

# పదరసం-417

## ఆధారాలు

**అడ్డం**

1. ఈశాన్య రాష్ట్రాలలో ఒకటి (3)
3. నెమలి (3)
5. ఇదే చేను మేస్తే....! (2)
6. మన్మథుడు (3)
7. పాట తారుమారు (2)
9. లక్ష్యం, ఉద్దేశం (2)
13. యాచన, బిచ్చం (3)
15. రాకకు వ్యతిరేకం (2)
16. ఇదొక పిట్ట (3)
17. మామిడే (2)
18. ఇది నిప్పులాంటిదిట (2)
19. హాలాహలం (2)
20. రుణం, బాకీ (2)
22. శరీరం (2)
23. జలమార్గ వాహనం (2)
24. పాలవాగు (4)
25. భూమి (3)
26. ధనుస్సు (2)
29. పన్నెండో రాశి (2)
30. ఆశకు వ్యతిరేకం (3)
31. హరితో పచ్చదనం (3)

**నిలువు**

1. రామాయణంలో ఈమె కల ప్రసిద్ధి (3)
2. లక్ష్మీదేవే (2)
3. వస్త్రం, నీటితో ఉన్న స్థలం (3)
4. కలప కోత సాధనం (2)
5. దీనికి లేని దురద కత్తికెందుకు? (2)
8. వందలో నాలుగో వంతు (3)
10. ఆనవాయితీ, అలవాటు (3)
11. భవిష్యత్తు (2)
12. సామాజిక సమస్యపై కాళ్లకూరి నాటకం (5)
14. కమలం, బురదలో పుట్టినది (3)
15. యుద్ధం, వెల్లరు (2)
18. ముట్టుకుంటే కాలుతుంది (2)
19. రవీంద్రుని బిరుదు (4)
20. తెలుగువారికే సొంతమైన సాహిత్యప్రక్రియ (4)
21. పాతకాలపు కొలమానం..తవ్వలో సగం(2)
22. ఇది కాని వాడు మోక్షగామి కాదట (2)
24. సంస్కృత వ్యాకరణ కర్త (3)
27. హల్లు కింద నుంచి (2)
28. పట్టుదల, శపథం (2)

మా చిరునామా : పదరసం, జాగృతి వారపత్రిక,
3-4-228/4/1, కాచిగూడ, హైదరాబాద్-27

| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | | 2 | ✠ | 3 | | 4 | ✠ | 5 | |
| | ✠ | | 6 | | ✠ | | ✠ | | ✠ |
| 7 | 8 | ✠ | ✠ | 9 | 10 | ✠ | 11 | ✠ | 12 |
| ✠ | 13 | | 14 | ✠ | | ✠ | | ✠ | |
| 15 | | ✠ | 16 | | | ✠ | ✠ | 17 | |
| | ✠ | 18 | | ✠ | ✠ | 19 | | ✠ | |
| ✠ | 20 | | ✠ | 21 | ✠ | | ✠ | 22 | |
| 23 | | ✠ | 24 | | | | ✠ | మి | ✠ |
| ✠ | 25 | | | ✠ | ✠ | 26 | 27 | ✠ | 28 |
| 29 | | ✠ | 30 | | | ✠ | 31 | | |

**పదరసం – 417**

పేరు : ..........................................................................................

చిరునామా:..........................................................................................

..........................................................................................

పిన్‌కోడ్ : .................. మొబైల్ : ..................................................

**సమాధానాలను** పైగడులలో పూరించి, కత్తిరించి కవర్‌పై పదరసం నెం. వేసి 2023 జూన్ 12 లోగా జాగృతికి పంపండి. సరైన సమాధానాలు రాసిన వారిని విజేతలుగా ప్రకటిస్తాం. ఒకరిని లాటరీ ద్వారా ఎంపికచేసి నగదు బహుమతి అందచేస్తాం. తుది నిర్ణయం జాగృతి యాజమాన్యందే.

## పదరసం - 413 సమాధానాలు

| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| ✠ | 1 అ | 2 హాం | త | 3 రం | ✠ | 4 క్రా | 5 ళి | దా | 6 సు |
| 7 శ్రీ | ✠ | తి | ✠ | గా | ✠ | ✠ | పా | ✠ | ల |
| 8 లా | వా | ✠ | 9 ధ్వ | జ | స్తం | 10 భం | ✠ | 11 స | భ |
| వ | ✠ | 12 కు | ✠ | మ్మ | ✠ | 13 డ | బ్బు | ✠ | ము |
| 14 తి | 15 మి | రం | ✠ | ✠ | ✠ | హో | ✠ | 16 శ్రీ | ✠ |
| ✠ | 17 తి | గ | త్ర | ✠ | 18 దా | సి | ✠ | 19 వం | 20 దే |
| 21 మా | ✠ | ము | ✠ | ✠ | ✠ | 22 ని | ప్పు | ✠ | వా |
| 23 తా | ళి | ✠ | 24 అ | తి | 25 వ | ✠ | ✠ | 26 మ | ల |
| మ | ✠ | 27 చే | ✠ | ✠ | ల | ✠ | 28 అ | ✠ | యం |
| 29 హి | త | వ | రి | ✠ | 30 పు | లి | హో | ర | ✠ |

**విజేతలు :** వారణాసి సరస్వతి, నెల్లాల ఉమామహేశ్వర శర్మ, ఎస్.ఎస్.శర్మ, ఎస్.పి.మంజరి, ఉడాల భాస్కరయ్య, ఎ.శారద, చింతపల్లి పార్వతి, కె.సత్యనారాయణ, కె.వి.ఎస్.ఎన్.గణేశ్‌కుమార్, ఆర్.వి.సి.హెచ్.నాగేశ్వర రావు, రుదభట్ల సుగుణరాజారాం, డా.గన్నోజు శ్రీనివాసచారి, కె.వి.ఎస్.ఎన్.మూర్తి, ఆర్.అంజనీదేవి, డా.బి.ధన్వంతరి, దావులూరి శివరామయ్య, తంగెళ్లపల్లి మమన్‌బాబు,జి.వేంకటేశ్వరమ్మ, జి.యశోదాప్రీతి, ఎ.గాయత్రి, నాగుల రాజేందర్‌గౌడ్, కె.కాంతామణి, వి.రాము, బుగ్గరాజశేఖర్, వి.అరుంధతి, వి.శ్రీకాంత్

**ఈ వారం విజేత : పులికంటి రాజేశ్వరరావు, హైదరాబాద్**

సినిమా

అరుణ




# అనుకోడానికి లేదు!!

ప్రముఖ నిర్మాత అశ్వనీదత్‌కు చెందిన వైజయంతి మూవీస్‌కు యాభై యేళ్ల చరిత్ర ఉంది. గత కొంత కాలంగా ఆయన కుమార్తెలు స్వప్న, ప్రియాంకదత్ 'స్వప్న సినిమా' బ్యానర్‌పై తండ్రి సహాయ సహకారాలతో సినిమాలు నిర్మిస్తున్నారు. 'మహానటి, సీతా రామం' వంటి చక్కని చిత్రాలతో పాటు వినోదాత్మక చిత్రం 'జాతిరత్నాలు' నిర్మించారు. తాజాగా బీవీ నందినీ రెడ్డి దర్శకత్వంలో వీరి నుండి వచ్చిన సినిమా 'అన్నీ మంచి శకునములే'. మండువేసవిలో చల్లని చిరుగాలిని తమ చిత్రం తలపిస్తుందని విడుదలకు ముందు దర్శకనిర్మాతలు హామీ ఇచ్చారు. ఆ స్థాయిలో ఈ సినిమా సేద తీర్చక పోయినా... కుటుంబ సమేతంగా చూసేలా ఉందని చెప్పొచ్చు.

ఆస్తి తగాదాలో ఎవరైనా కోర్టు గడప తొక్కారంటే అది రెండు మూడు తరాల పాటు సాగుతుందనేది అందరికీ తెలిసిన విషయమే. కుటుంబంలోని ఎవరో ఒకరు కోర్టు చుట్టూ తిరగడానికే జీవితాన్ని అంకితం చేయాల్సిన పరిస్థితి ఉంటుంది. బ్రిటీషర్స్ కాలం నాటి కాఫీ ఎస్టేట్‌కు సంబంధించిన కేసు చుట్టూ ఈ సినిమా కథ తిరుగుతుంటుంది. ఆంధ్ర-తమిళనాడు సరిహద్దు గ్రామమైన విక్టోరియాపురంలోని కాఫీ ఎస్టేట్ 'మాదంటే మాది' అని రెండు కుటుంబాలు కోర్టుకు వెళతాయి. ఆ కుటుంబాల వారసులు ప్రసాద్ (రాజేంద్ర ప్రసాద్), సుధాకర్ (రావు రమేశ్) ఆ కేసు నిమిత్తం కోర్టు చుట్టూ తిరుగుతుంటారు. బయట ఎన్ని గొడవలు ఉన్నా, వాళ్ల కుటుంబాల మధ్య రాకపోకలు బాగానే ఉంటాయి. ఆ కారణంగా ప్రసాద్ కొడుకు రిషి (సంతోష్ శోభన్), సుధాకర్ తమ్ముడు (నరేశ్) కూతురు ఆర్య (మాళవిక నాయర్)కు మధ్య చిన్నప్పటి నుండే స్నేహం ఏర్పడుతుంది. ఆ తర్వాత అది ప్రేమగా మారుతుంది. అయితే ఆర్య తనకంటే తెలివైందని భావించిన రిషి.. ఆత్మన్యూనత భావంతో ఆమెకు దూరమై పోతాడు. ఆస్తి తగాదాలతో ఎడమొఖం పెడమొఖంగా ఉండే ఈ రెండు కుటుంబాలు రిషి, ఆర్య కారణంగానైనా కలిశాయా? కోర్టు వెలుపలే వ్యవహారాన్ని సెటిల్ చేసుకోవాలని రిషి చేసిన ప్రయత్నం ఫలించిందా? ఈ రెండు కుటుంబాలకు సంబంధించిన మరో కీలకమైన రహస్యం బయటపడినప్పుడు వాళ్ల రియాక్షన్ ఏమిటీ? అనేదే ఈ సినిమా!

రెండు కుటుంబాలు, వారి వారసుల మధ్య ప్రేమ, కాస్తంత ఎడబాటు ఇదే కథ అయితే అప్పుడెప్పుడో వచ్చిన 'నువ్వే కావాలి'ని గుర్తు చేసుకుని పెదవి విరిచే వాళ్లు. అందుకే దర్శక రచయితలు దీనికి ఆస్తి తగాదాలు, కోర్టు కేసులు అనే అంశాలను జత చేశారు. దాంతో ఇదేదో కాస్తంత టిపికల్ టాపిక్కే అనిపిస్తుంది. ఈ రెండు అంశాలతోనే కథను నడిపితే చక్కగానే ఉండేది. ఇది చాలదన్నట్టు అప్పుడే పుట్టిన పిల్లలను తారుమారు చేయడంతో మళ్లీ అందరి మనసుల్లోనూ 'అల వైకుంఠపురములో' సినిమా వచ్చి కూర్చుకుంది. పోనీ ఈ మూడు అంశాలనైనా దర్శకురాలు కూల్‌గా డీల్ చేశారా అంటే అదీ లేదు. ఏ సీన్‌కు ఆ సీన్ కాస్తంత ఎమోషనల్‌గా, కాస్తంత ఎంటర్‌టైనింగ్‌గా తీసి చేతులు దులిపేసుకున్నారు. దాంతో సినిమా ప్రారంభం నుండి ముగింపు వరకూ ఎక్కడా ప్రేక్షకుడు ఇందులో ఏ పాత్రతోనూ, ఏ సన్నివేశంతోనూ కనెక్ట్ కాడు. విక్టోరియాపురం అనే ఊరిని, అందులో ఉన్న కాఫీ ఎస్టేట్‌ను కూడా ప్రేక్షకులకు కనెక్ట్ అయ్యేలా చూపించలేకపోయారు. ఇక లెక్కకు మిక్కిలి పాత్రలు తెర మీద కనిపిస్తుండటంతో లేనిపోని కన్ ఫ్యూజన్స్ ఒకటి! ఒకే కుటుంబంలోని కొన్ని పాత్రలకు మాత్రమే తమకు అనుకూలంగా దర్శకురాలు ప్రాధాన్యమిస్తూ వచ్చారు. ఉదాహరణకు హీరోకు ఇద్దరు అక్కలు ఉన్నా... చిన్నక్కకు ఇచ్చిన ప్రాధాన్యం పెద్ద అక్కకు ఇవ్వలేదు. అసలు అలాంటి ఒక పాత్ర ఉందనే విషయమే పెద్దంతగా రిజిస్టర్ కాదు. ఇక రావు రమేశ్, నరేశ్ కటుంబాలలోని పాత్రలు కూడా క్రికెట్ టీమ్‌ను తలపిస్తాయి. సీనియర్ నటీమణి షావుకారు జానకీ ఈ రెండు కుటుంబాలకు సంబంధించిన పెద్దావిడ. చాలా యేళ్ల తర్వాత కెమెరా ముందుకు వచ్చారు. ఆమె పాత్రనూ ఎక్కడా హృదయానికి హత్తుకునేలా చిత్రీకరించలేదు. పాతికేళ్ల తర్వాత రీ-ఎంట్రీ ఇచ్చిన 'తొలిప్రేమ' ఫేమ్ వాసుకీ పరిస్థితీ అంతే!

పెద్ద కాన్వాస్ తీసుకుని, దానిని నింపడం కోసం ఏవేవో బొమ్మలను రంగుల్లో ముంచి గీసినట్టుగా ఉంది తప్పితే, ఆ పాత్రల మధ్య అనుబంధాన్ని, ఆప్యాయతను బలంగా నందినీ రెడ్డి చూపించలేకపోయారు. లేదంటే... పకడ్బందీగా ఆమె తెరకెక్కించినా, నిడివి కారణంగా కీలకమైన సన్నివేశాలు ఎడిటింగ్‌లో ఎగిరిపోయి అయినా ఉండాలి! దాంతో టైటిల్‌లో ఉన్న ఫీల్... సినిమాలో లేకుండా పోయింది. కరోనాకు ముందు మొదలై, దాదాపు రెండేళ్ల పాటు ఈ సినిమా షూటింగ్, పోస్ట్ ప్రొడక్షన్ వర్క్ జరగడం వల్ల ప్రాజెక్ట్ మీద ఆసక్తి కూడా టీమ్‌లో సన్నగిల్లిపోయి ఉండొచ్చు.

ఆర్టిస్టుల విషయానికి వస్తే... ఆరేడేళ్లుగా మంచి సక్సెస్ కోసం సంతోష్ శోభన్ ఎంతో కష్టపడుతున్నాడు. కానీ అది అందని ద్రాక్షే అవుతోంది. ఈ సినిమా కూడా అదే జాబితాలోకి చేరిపోయింది. మాళవిక నాయర్ గతంలో నందినీరెడ్డి 'కళ్యాణ వైభోగమే'లో నటించింది. అలానే ఇదే బ్యానర్‌లో 'ఎవడే సుబ్రహ్మణ్యం' చేసింది. ఈ సినిమా మొత్తంలో కాస్తంత అర్థవంతమైన పాత్ర ఆమెదే. విశేషం ఏమంటే... ఈ సినిమాలో మాళవిక నాయర్ తల్లి కూడా నటించారు. రావు రమేశ్ పాత్ర బాగుంది. కానీ ఇంకా బాగా ఆ పాత్రను తీర్చిదిద్దొచ్చు. ఆస్తి తగాదాల కోసం పెళ్లిపెటాకులు మానేసి కోర్టుల చుట్టూ తిరిగే పాత్ర అంటే ఎంత సానుభూతి కలగాలి! కానీ ఆ ప్రయత్నం జరగలేదు. రాజేంద్ర ప్రసాద్ పాత్రలో ఎందుకంత కఠినత్వం పెట్టారో అర్థం కాదు. ప్రతి పాత్రకు కాస్తంత గుర్తింపు ఉన్నవాళ్లనే తీసుకున్నారు కానీ వాళ్లను సరిగా ఉపయోగించుకోలేదు. టైటిల్ సాంగ్‌తో పాటు మిక్కీ జే మేయర్ నేపథ్య సంగీతం బాగుంది. ముఖ్యంగా క్లయిమాక్స్‌లో తక్కువ సంభాషణలతో కథను సమర్థవంతంగా నడపడానికి అతని బ్యాక్ గ్రౌండ్ స్కోరే కారణం. ఈ చిత్రానికి మూలకథను శ్రీహరి నాను ఇవ్వగా, సంభాషణలు లక్ష్మీ భూపాల రాశారు. నందిని రెడ్డి తీసిన 'అలా మొదలైంది, ఓ బేబీ' చిత్రాలను గుర్తు చేసుకుంటూ ఈ సినిమా చూసినా, ఇదే బ్యానర్ నుండి వచ్చిన 'మహానటి, సీతా రామం'ను తలుచుకున్నా... 'అన్నీ మంచి శకునములే' నిరాశకు గురిచేస్తుంది.

వ్యాసకర్త : సీనియర్ జర్నలిస్ట్

# 'వైదేహి' సేవలు శ్లాఘనీయం



జీవితంలో ఎన్ని సవాళ్లు ఎదురైనా పోరాడి శక్తిమంతులుగా నిలబడాలని తెలంగాణ గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ అన్నారు. మే 21న హైదరాబాద్ సరస్వతీనగర్ (సైదాబాద్)లోని వైదేహి సేవా సమితి ఆశ్రమ 30వ వార్షికోత్సవంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. జ్యోతి ప్రజ్వలన గావించి, ఉపన్యసించారు. నిరాశ్రయులైన బాలికలను చేరదీసి మూడు దశాబ్దాలుగా వారి భవిష్యత్‌కు బాటలు వేస్తున్న వేదైహి సేవాసమితి ఆశ్రమ నిర్వాహకుల సేవలు అభినందనీయమని గవర్నర్ అన్నారు. ఇప్పటివరకు 17మంది ఆశ్రమ యువతులకు వివాహాలు జరిపించినందుకు, ప్రస్తుతం 66మంది బాలికలకు విద్యాబుద్ధులు నేర్పిస్తున్నందుకు గవర్నర్ అభినందించారు. ఇటీవల పలు విశ్వవిద్యాలయాలకు సంబంధించిన పరీక్షల్లో ఎక్కువమంది యువతులు ఉత్తీర్ణతలోనూ, ఉపాధి అవకాశాలు సాధించడంలోను ముందంజలో ఉన్న సంగతిని గమనించానని అంటూ అందుకు ఆనందం వ్యక్తం చేశారు. ఆశ్రమంలో బాలికలు ఉన్నత చదువులు చదువుకొని వృద్ధిలోకి రావాలని ఆకాంక్షించారు. చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.


ఈ కార్యక్రమంలో తెలంగాణ సేవాభారతి అధ్యక్షులు డి.దుర్గారెడ్డి, వైదేహి ఆశ్రమ అధ్యక్షురాలు సీతాకుమారి, ఆర్ఎస్ఎస్ తెలంగాణ ప్రాంత సంఘచాలక్ బూర్ల దక్షిణమూర్తి, సహసంఘచాలక్ బి.సుందర్‌రెడ్డి, లక్ష్మీ ఆచార్య తదితరులు పాల్గొన్నారు.




From: **JAGRITI Telugu Weekly**
Jagriti Bhavan, H.No.3-4-228/4/1, Lingampally,
Kachiguda, Hyderabad-500027; email: jagritiweekly@gmail.com

Publishing on Every Thursday; Posting on Every Friday & Saturday
Postal Regn. No. HSE/1052/2021-2023; RNI Regd. No. 3270/57.
Volume : 75 Issue : 32



# జాతీయ భావాలను మేల్కొల్పే ఉత్తమ సాహిత్యం
# మీరు తప్పక చదివి, పదిమందిచే చదివించదగిన పుస్తకాలు




వెల : ₹.220/-





వెల : ₹.200/-





వెల : ₹.390/-




వెల : ₹.300/-





వెల : ₹.200/-





వెల : ₹.200/-





వెల : ₹.200/-





వెల : ₹.200/-





వెల : ₹.250/-





వెల : ₹.250/-





వెల : ₹.599/-





వెల : ₹.695/-




వెల :₹.799/-




వెల : ₹.799/-




వెల : ₹.549/-

**పై పుస్తకములకు మరియు క్రొత్త, పాత నవయుగ భారతి ప్రచురణలకై సంప్రదించండి**

ఫోన్ ద్వారా మీకు కావలసిన పుస్తకాలు తెలియజేయండి! రిజిష్టరు పోస్టులో అందుకోండి!!

సాహిత్య నికేతన్ : 3-4-852, కేశవనిలయం, బర్కత్‌పురా, హైదరాబాద్ -27.

040-27563236, 9290127329

సాహిత్య నికేతన్ : ఏలూరు రోడ్, గవర్నరు పేట, విజయవాడ - 2, దూరవాణి : 63035 41244